8817

భారతి

పాహిత్య మాసపత్రిక




సంపాదకుడు

శివలెంక శంభుప్రసాద్

డిసెంబరు 1958

సంపుటము ౩౫ : : సంచిక 12

విడిప్రతి వెల ఒక రూపాయి


WILSON
విల్సన్ 'అమర్'
పెన్ను యొక్క పాళీకి
మీరు గర్వపడతారు!
● అసలైన ఓస్మి-ఇరిడియమ్-టిప్పుడు గోల్డ్ ప్లేటెడ్ పాళీ అన్ని రకముల కాగితముల మీద మెత్తగ, బాగుగా వ్రాస్తుంది
● ఈ పాళీతో 5 సంవత్సరముల గ్యారంటీ కలదు
● సొగసైన ఆకారము, అందమైన రంగులు గల యీ పెన్నులు అందరికీ నచ్చుతాయి
● పెన్నులో ఎక్కువ సిరా పోయవచ్చును
● సరసమైన ధర — రు 7 75 మాత్రమే
ఇతర మోడలు పెన్నులు రు 3 75 నుండి రు 20 00 వరకు ధరలలో లభిస్తున్నాయి
బంగారు పాళీగం పెన్నులు మరియు కానుకగా యిచ్చుటకు దివ్యముగా ఉండే పెన్ను మరియు పెన్సిలు సెట్టులు కలవు
పాడవుటకు వీలులేని పాళీతో
అన్ని చోట్ల లభిస్తున్నాయి
కిరణ్ అండ్ కంపెనీ
బొంబాయి . మద్రాసు . కలకత్తా . ఢిల్లీ
విల్సన్ పెన్నును కొనండి-సంతృప్తి పొందండి
KC 58-3A TEL
EVEREST

విషయానుక్రమణిక

డిసెంబరు 1958

అమృతపాతము

శ్రీ దాశరథి

మరల మాయింటి మల్లియ మాటునుండి
చందమామ కన్పించె, మిళింద బృంద
మావహించిన చెంగల్వ అంబుజాక
రాంబువులనుండి తలయెత్తినట్లు — నేడు

అతడు తొంగిచూచినపుడెల్ల అమృతపా
తమ్ము జరుగు, యౌవనమ్ము పెరుగు
కలతలెల్ల తరుగు, కవితా సరస్వతీ
మృదు పదాలు నాల్కమీద తిరుగు

అతడు నా చిన్ననాడు దయాపయోధి,
నేడు కఠినునివోలె కన్పించినాడు,
నాడు నావెంట ఆడుకొన్నాడు వాడు,
నేడు మిన్నెక్కి కూర్చుండినాడు — రాడు.

భీతిలేనివాడు, ఖ్యాతికోరనివాడు
ఆకసమ్మునుండి దూకె మున్ను
తనువుతనువదెల్ల వ్రణములైపోయెను,
మానలేదు నేటికైనగాని

బాధలోనకూడ, పలుకడు, ఉలుకడు
మరల దూకుమాట మరచి పోడు,
వాని తెగువజూడ భయమౌను, ప్రియమౌను
ప్రాణభీతిలేని ప్రాణివాడు

వాడు నన్ను విడచి పరువెత్తు ననుమాట
కలలలోన గూడ తలపలేదు
దూర తీరమందు తారా సతీమణి
పిలచినంత పరుగువెట్టినాడు

నన్ను విడచిపోయె మన్ను విడచిపోయె
మన్నులోని అసలు తన్ను విడచె
తారచూపువలని తనువెల్ల కాంతింప
మన్నులోన లేని మహిమనందె

ఒడలినిండ వ్రణము లుండియు తారకా
బాహు బంధనమ్ము వలన వాడు
కాంతిమంతు డయ్యె కాంచన కేతకీ
భ్రాంతి గొలుపు మేని పసిమితోడ.

వాని వలని రాత్రి వయసు వచ్చినదయ్యె,
ఇరుల ముసుగులను హరించె నతడు,
వాని బుజముజారి ప్రాకె వెన్నెల వల్వ
నగ్నమైన నభము నడుము చుట్టు

ఒక్కనాడు కూడ నొరుల బాధింపని
కరుణగలుగు నేస్తకాడు వాడు
నేను పెచ్చుపెరిగి పదులోకమ్ముల
కౌముదీ మహాగ్ని గాల్చినాడు

వాడు నన్నుగూడ వదలడు, పసినాటి
బాంధవమ్ము దూర పరచినాడు,
గుండె పగిలిపోయి కూర్చున్న నామీద
రేయి మొండ క్రుమ్మరించినాడు

నేను వానిమీద బాణమేయగబోవ
తార కౌగ్వలోన దాను దాగు,
ఆమె కౌగ్వ కేమి యాపద గలుగునో
యనుచు దించినాడ నంబకమ్ము

ఆమె కావ్యలోన అతడు చేమంతినై
అందగించుటే ప్రియమ్మునాకు
అత డామెగలసి యసితాంబుదమ్ముల
నవలద్రోయుటే జయమ్మునాకు

తనువుగాల్చునట్టి ఇనునకు విరతుము,
మనసుగాల్చు చందమామ ప్రియము,
మనసు కాలినపుడె జనియించు నవకళా
దివ్యలోకమందు దీప్తిరేఖ

గాయపడిన గుండె కనిపించు చంద్రుడై
దేహమనెడు గగనదేశమందు,
గుండెలోన నుండి కురియు జ్యోత్స్నవృష్టి
నవ్యకావ్య దివ్య నదమునందు

ఇట్లు తలపోయుచున్న నన్నట్లు చూచె
నేమొ చంద్రుడు— భువికి లంఘింపవచ్చె
గాయపడునేమొ యనుభీతి కందువాను
రెండు చేతులవిచ్చి నిల్చుండి నాను

భిక్షుకుని కరాల ప్రియురాలు విసరిన
హృదయ కబళమునకు ఉదహరింప
చందమామ తాను చనుదెంచి నాకోశ
వ్రాలినాడు— వట్టి జాలివాడు.

ఒడలెల్ల వెన్నెలలతో
తడియగ ననుకౌగిలించి, తా తెచ్చిన పూ
తోడవులిడి నాకు, ప్రేముడి
కడలి వలెన్ పొంగ, గుండె కదలగ పలికెన్

" చిరకాల మిట్లు నిను విడి,
ధరణిని విడనాడి గగన తలమున నిలువన్
దురితము వాటిల్లె మహా
ద్వర! మన్నించెదవో లేక దండించెదవో

నీలోనే నివసించెద
నీలో నీ వ్యాప్తికా పునీతస్థలిలో

చేతః ప్రీతిగ నాడెద,
గీతములను వ్రాయుటందు కేలుగలిపెదన్

మనుజుడు పంపెడి కృత్రిమ
వనజారులతోడ గగన భాగము నిండెన్,
నను గాంచు వారలెవ్వరు
కనరారిక — నాకు దివిని కాపురమేలా!

నాపైదాడి యొనర్చ జూచెదరు
బాణవ్రాతముల్ చిమ్మ -- జ్యో
త్స్నా పల్యంక శయానుపై అనలమున్
సారింతురే? చంద్రికా
దీపజ్వాలిక నార్పజూచెదరు
గాదే వీరు — తారావళీ
శ్రీ పాణిగ్రహణమ్ము చేయుటకు
చేరెన్ కృత్రిమేందుచ్ఛటల్

నాపని యైపోయిన దిక
ఆపై సూర్యునికి గూడ ఆపద వచ్చున్,
రేపో మాపో దివిపై
కాపురముండెదరు మనుజగణములు మిత్రా!

భువినుండి పైకి వెడలితి
భువికే అరుదెంచినాడ -- పోనిక తారా
నవిధమున - కనెను చంద్రుడు
చివుక్కుమనె నామనస్సు, చింతించితి నే--

చంద్రునికోసమై పితలుపైచె,
తపోనిధి యైన వృద్ధ మహా
నీంద్రుని వీడ, నిందల నవెన్నొ
భరించె, నభో వినీల కై
లేంద్రమునన్ గృహమ్ము రచియించి
హృదయజ్వర బాధితాబ్జు ని
స్తంద్రత గొల్చు చుండునది
తారక! ఆయమ కర్మమేమగున్

అమృతపాతము

ఆయమ ఏది వచ్చిన మహా
దురితాత్ముని చంద్రుడు కొట్టగా
బోయితిగాని శాంతిగొని,
పొంగెడి దుఃఖముతోడ మల్లికా
చ్ఛాయల కూరుచుండి సరసమ్ముగ
—వానిని తార చెంతకుం
బోయెడి వట్లుచేయుటకు
బూనితి — నిట్లని విన్నవించితిన్

"ఒకడు వచ్చివాలె, ఒక్కడు మరికూలె
ఒకడులేచి లేచుచుండి వ్రేలె,
ఒకడు తిరుగుచుండె నికరేపొ యెల్లుండొ
కూలనుండె — బ్రతుక జాలకుండె

కాంతిలేని లోహ కంజారులను జూచి
చింతచెంది భూమిజేరదగునె,
వానినెల్ల తార వలచునే యెందైన—
గుండెలేనివాని గోరునట్లు ?

హృదయ మెల్ల అమృతనదిగా స్రవించెడి
నిన్నుబోలగలవె ఇన్ని శశులు
తారకా భుజాగ్ర తపనీయ చేలమ్ము
నందుకొనునె కృత్తిమెందు గణము

ఈయజాండాకృతికి సూర్యుడిందు డనెడి
రెండు కన్నులు వెల్గొందుచుండు నెపుడు,
ఒకటి భువినెల్ల నిప్పుల నుప్పళింప,
నొకటికప్పురమున దేల్చు నుప్పరంబు

నీవు వ్రాలెదేని దేవుని కొక కన్ను
కానబడును—దానకలదు మంట
దయను గూర్చునట్టి ప్రియనేత్రమే లేక
అతడు ప్రాణికోటి నార్తపరచు.

చల్లనయ్యవు నీవుంట నెల్లజనులు
మండువేసంగి భరియించుచుండి నారు

పగటిమెండను రేయెండ వలనిగెలిచి
ప్రేయసీప్రియు లెట్లొ జీవించువారు

హృదయమ నీవు మాకు, మధురించెడి
కోర్కెలకొండమీద నీ
వుదయము కాగనే బ్రదుకు లూయెల
లూగును—కాంతి చంద్రికా
స్పదమగునీ నవాననము
ప్రాణులకుం బ్రణయప్రకోపన
ప్రదము, నభోవిటంకమును
ప్రాకి మముం సుఖయింపజేయవే ?

ఒక్కపక్షము మాపక్షముండినీవు
మా వెతలుజూచి కృశియించి పోవగలవు,
ఒక్కపక్షమెమ్మగుల పక్షముండి వారి
పోడిమిని గాంచి ఉప్పొంగి పోవగలవు.

నలుపె అందముగా వరించిన
అనంతవ్యోమకాంతామణీ
విలసద్దివ్య ముఖమ్మునందు సొగసుల్
బింబించు గోరోచనా
తిలకంబీవు—తమః ప్రపంచమునకుం
దీపంబ వీ వస్మదా
దులకుం దగ్గరివాడ వెందుల కిటుల్
దుఃఖించుటల్ చంద్రమా !

ఉచ్చపదవినొంది యున్న నిరాదరిసించి
క్రిందినుండి మెచ్చుకొందు నేను,
అద్దమందు వెలుగు ముద్దుల ముఖబింబ
మనలు ముఖముజూచి యలరినట్లు"

అతడు నాదు వినతి నంగీకరించెను,
ప్రాణికోటి సౌఖ్యవార్థి దేలె.
కృత్తిమెందువులకు రేఖాకరమ్మయి
తరుణ చంద్రమూర్తి తారజేరె!

శబ్దవిన్యాసవైచిత్రి

శ్రీ చిరుమామిళ్ల శివరామ కృష్ణప్రసాద్

వ్యాకరణ శిక్షితమైన మాట, శబ్దము, అని పెద్దలు నిర్వచించియున్నారు. విన్యాస మనగా రచన కాబట్టి, నేను మిగిలిన కవులు తమ కావ్యనిర్మాణంలో శబ్దసంపదను ఏవిధంగా వినియోగించి, 'తేటతేనియ యూట తెనుగుమాట' అనే ప్రతిష్ఠను ఎన భాషకు తీసుకొనివచ్చినారో, స్థాలీపులాక న్యాయంగా మాత్రమే మన మిప్పుడు పరామర్శింపవలసియున్నది.

శబ్దము కావ్యానికి పునాదిరాయి వంటిది. ఈ మెలుకువ తెలిసి చేసినప్పటికి, కనువిందు గూర్చు నిపుణంగా నిర్మాణంలో ఎంత పనితనము చూపించినను, పునాది సరిగా లేకున్న, ఎంతటి రమ్యహర్మ్యమైనను కాలపురుషుని దండాభిఘాతములకు, నిలువబడి యుండగలదు? కథలో ఎంతటి అందచందము లున్నప్పటికి శబ్దసంపద కొఱవడియున్నచో, ఆ రచన రాణింపదు. విశ్వకృతి వారాశిలో, ఆ గ్రంథము, తిరగా చేకలిసి పోగలదు. కావున శబ్దవిన్యాసము కవిత్వమునకు జీవగఱ్ఱ. ఒక కవియొక్క ప్రతిభావ్యుత్పత్తులను తెలిసికొనుటకు కావ్యమును సంపూర్ణముగ పఠించనవసరము లేదు. కొన్ని పద్యములను ముఖ్యముగ, కథావస్తువు నందలి ఎలుబగల సన్నివేశములయందు పరిశీలించుచో కవియొక్క ప్రతిభ మనకు సులభముగ తెలియవచ్చును. కావున లక్షించుచు ఒక్కొక్క పద్యమునందు, ఒక్కొక్క సమయమున పరిక్రమించు శబ్దప్రయోగము, మనకు ఆశ్చర్యము గల్పించును. ఒక శబ్దము వలన లేదా శబ్దద్వయమువలన, కవిభావము విశదమగును. ఎన్నియో పంక్తులలో వ్రాయవలసియుండు భావమును కొలది శబ్దములతో పూర్తిగా నిర్వహించుటయు, ఎన్నియో పదములతో ఒక అర్థము సాధించుటకు, ఒక శబ్దము ఎంత ఎక్కువ సన్నివేశములందు సమకూర్చును ఆ శబ్దము ప్రాముఖ్యము, పన్నిరూపకమునకు వాడిన పదికట్టు ... కల్పించును, కాని కొంచెం పొడి కతో కలసిన చో, ఒక విషయమును సాధించుట కు ఒక వాదము నుద్బోధింపజేయుటకు, పద్యగమున మునం దొక కలుకుందనము జాపాదించుటకు, ఆ శబ్దము నా స్థలమునందు, కవి సమకూర్చెనని మనకు తెలిసికొని యాశ్చర్యమును పొందగలము. పద్యములందలి శబ్దప్రయోగములను బట్టియే మనము కవియొక్క 'సత్తా'ను గ్రహింపగలుగుచున్నాము. ఒక విషయమును, పద్యముతో వత్తిరాన్య లోకమునకు తెలియజెప్పునంత మాత్రమున వాడు కవి కాలేడు. విషయమేమో, తెలియవలయునని, వచనము లేదా పద్యమేల కావలయును? భావమునందలి సౌందర్యమును విశదపరచుచు, భావమున కనువగు విధమున శబ్దములను కళాకాంతులతో చికిలి చేయగా, అది కావ్యము. పద్యరచనమునందు గున్నది. వచన రచనమున లేని అందులకే పద్యరచనమునందు శబ్దవిన్యాసమున కింతటి ప్రాముఖ్యము కుదిరినది. "ఎవ్వనిచే జనించు జగమెవ్వనిలోపలనుండు లీనమై" అను పద్యము తెలుగని యాంధ్రాలు రాన్యులుండరు. కాని ఆ పద్యమునందలి భావము నే వచనమున పోతన రచియించియుండెనో, ఆ వచన రచన కింతటి ప్రాశస్త్యము తెలుగు నేలయందు కలిగి యుండెడిది కాదు!

ఒక కావ్యమునందు కవి ప్రతిభయుండుటను సూచించునది, శబ్దసందోహము, అనగా పద్యరచనా విధానమును బట్టించి, ఒక కావ్యము ఫలితకళకు చెందినదా? లేక, లలితకళకు చెందినదా? అని నిర్ణయింప వచ్చును. ఒకరిని అలరించుటకు, ఒక విషయమును, లేదా, ఒక బహుమానమును సాధించుటకు వ్రాయబడు కావ్యము ఫలితకళకు చెందినది. కవి, ఒక ఫలము నపేక్షించి కలము పడుచున్నాడు, అందుచే నాతడు కావ్యమున ప్రతిభయుండదు, కథ యుండవచ్చును. అలంకారము లుండవచ్చును, కాని కవియొక్క హృదయ 'స్పందము' మనకా కావ్యమున వినిపించదు. తన హృదయమున కానందమును గల్గించి, తనయందు దాగియున్న భావములను వెలువరించుట కుత్సాహమును గూర్చునట్టి సందర్భమున వలన లేదా, నితీ కృతమై

శబ్దవిన్యాసవైచిత్రి

విషయ సందోహము వలన కలిగిన భావోద్వేగమును తిన్నగా వెలరించుకొనుటకు, తనతోపాటు ఇతర సహృదయ లోకము వెలరించుటకు వ్రాయబడిన కావ్యము లలితకళ కొప్పదమైయుండును ఇందు కవి ప్రతిభ యుండును. కవియొక్క వ్యక్తిత్వము, సునిశితంగు యథార్థముగ ప్రస్ఫుటమగును శబ్ద విన్యాసమును ఇట్టి కావ్యములయందు పరిశీలించి, ఆ కావ్య మేకవిచే వ్రాయబడినది యను పేరు చూపకయే చెప్పవచ్చును పద్యమును చదివి, ఆపద్య మేకవిచే రచియింపబడినది, చెప్పుటయందు గొప్పదనమును మాపాతించుకొనవలసిన పనిలేదు! ఆ ప్రతిష్ఠ కవికి చెందవలయును ఎందుచేతనో తన ప్రతిభచే, ఒక విశిష్టమైన శబ్ద విన్యాసము నాతడు తన కలిమొనరించుకొని, తన కవిత్వమున తన వ్యక్తిత్వముద్రను, ఆపాదించవేసికొనగలుటచేత సమకాలికులకు, శ్రీనాథుని, పోతనల కవిత్వముల యందీ వ్యక్తిత్వముద్ర ఎంత విస్పష్టముగ కానవచ్చుచున్నదో వివరింపవలసిన పనిలేదు ఈ విశిష్ట కవిత్వమున, వెలయించుకొనుటకు కవి, సంపూర్ణముగ శబ్ద సంపదను, సన్నివేశము ననుసరించి శబ్ద ప్రయోగమును చేయుజాలు ప్రతిభను, కలిగియుండవలయును పద్యరచనను ప్రారంభించి ఎంతో, భావమున కన్న, మిన్నగ శబ్ద సందోహము కవియొక్క యూహాప్రపంచమున ప్రదర్శితము కావలయును తన యాలోచనమునకు వచ్చిన భావమును, అక్షర రూపమున వెలువరించుటకు వలయు శబ్దములను, కవి తన యంగుళ్ళకళాప్రతిభల సహాయమున నిర్ణయించుకొని, పద్యమును రచియించినప్పుడే, అంగుళాను ప్రతిభయుండి పఠనము చేసినభావమును పాఠకున కందించి ప్రశంసల నందగలడు.

శబ్ద సంపదను కవి మొనరించుకొనుట యనగా ఎప్పుడును గండ్లు గుండ్లుగల బాటను బండునడచినట్లుండు శబ్దముల నే, ప్రయోగించుట లేదా, పేలవములు, శిథిలము లౌకమునకై ప్రయోగించిన వ్యర్థపదములతో పద్యములను పూరించుట మొదలగు వలవట్టు కాకుండు సమయమున కమనీయముగ భావబంధురము, భాషాసౌందర్యవిలసితము నైన శబ్దవిన్యాసమే అదరిపాత్రమై యుండును అతి క్లిష్టముగ నిప్పుడు ప్రాచీనాంధ్రకవులయందు ఆధునికాంధ్రకవులయందు ఈ శబ్దవిన్యాసము రచనాశిల్పమున కెంతవరకు తోడు మొనరించినదో పరిశీలింతము ప్రాచీనకవులయందు వలె నేటి కవులయందును, వ్యక్తిత్వమును తమరచనావిధానమునందు ప్రదర్శించి ఒక ప్రత్యేకతను పద్యరచనమునందు గొనివచ్చినవారు లేకపోలేదు

ఒక విషయమును వర్ణించునపుడు ఆవిషయమునందున్న మృదుత్వమును సౌందర్యమును, ఇతర బాహ్యరేక స్వరూపమును, శబ్దకారమునుబట్టియే గాక ప్రయోగింపబడు శబ్దములనుబట్టి, అనగా నిర్ణయింపబడి ఒకదాని వెంట నొకటి కూర్చబడిన మాటల గమనమునుబట్టి స్ఫురింపజేయుట ఒక రచనా వైదగ్ధ్యమునకు చిహ్నము

"లలితకలాపి కోమల కలాప
కలాప కలాపలాప పే
కల మృదు కేళి మంజులము,
సన్నపుగొల్లు జిక్కువాపి చెం
గలువల జాజులుం గలచు
గమ్మని పువ్వులసేసకొప్పు దా
పలి కొరుగంగ లెట్టె నొక భామిని
సైమథభూమి ధర్త్రభున్ ”

పెండ్లికొమరుని గనించి అలంకరించు సందర్భమున నలువ మృగుశశిమంజరులను కవి పార్శ్వభాము దుపయానపూర్వకముగ వర్ణించుటకు నిర్ణయించిన తోలి పాదమునందలి శబ్దసందోహము శిరోజములకు గల శ మృదుత్వమునువహించి, పదకముందు నొక్కులు నొక్కులుగనుండి ఒక వింతభావవైచిత్రిమును పాఠకునియందు స్ఫురింపజేయుచున్నది ఇక శబ్దకార్థము పైన పొసగిన స్ఫురణము బలపరచుచు భావమునకు జీవమును పోగొప్పుచున్నది ఇచట శబ్దములు ఒక యరిము చేకొదు పాఠకుని కొక యనుభూతినిచ్చి పంతరించిపెంచుచున్నవి శబ్దములయొక్క యంగౌరవమును, విలుకుందనమును గుర్తించిన కవియే ఇట్టి రచన చేయగలడు

ఒక కథను వర్ణించునపుడు కొన్ని శబ్దములను, కవి, కొన్ని స్థలములయందు సమకూర్చి ఒక యప్రస్తుత విషయమును ప్రస్తావనమునకు గొనివచ్చినటుల గన్పట్టును పరిశీలనా పాటవము లేని పాఠకుడు, ఆ శబ్దములకు వలయు విలువ నొసంగక, కథాగమనమునందే దృష్టిని నిలిపి, తొలగిపోవును. సహృదయుడగు కవి, యప్రస్తుత విషయ ప్రసక్తి చెన్నటికిని చేయడు కొన్ని శబ్దము

లను రాసున్న విషయముయొక్క ఛాయలను స్ఫురింప చేయుటకు సంకల్పించి ప్రయోగించును.

“ మందారవనాంతరామృత సరః ప్రాంతేందుకాంతోపలోత్పల పర్యంకరమావినోది యగు నాపన్న ప్రసన్నుండు ” అని, వైకుంఠపురములో, నగరిలో, పూలపాన్పుపై, రమాదేవితో వినోదము లాడుచుండిన శ్రీ మహావిష్ణువును “ఆపన్న ప్రసన్నుండు” అని ఆ సమయమున వర్ణించుట, అప్రస్తుతమని తోచుట కవకాశమున్నది. కాని వెంటనే, “ విన్నాలకు నాగేంద్రము పాహిపాహి యనకుయ్యాలించి, సంరంభియై ” అను శబ్దసందోహము, లోచనగోచరము కాగానే, ‘సంరంభియై’ అను శబ్దము నకు, ఆ తరువాత వచ్చు “శిరికిం జెప్పడు శంఖచక్రయుగమున్ చేదోయి సంధింపడు ” అను పద్యమును, “ఆపన్న ప్రసన్నుండు” అను శబ్దవ్యాయామెంతటి అర్థపుష్టిని, ఔచిత్యమును, గొనితెచ్చినవో గుర్తింప వలసియున్నది.

కథాసందర్భమును కావలసియున్న రసము ననుసరించి నిర్ణయించుకొను శబ్దములే, కవియొక్క ప్రతిభకు నిదర్శనములు. ఒకింత, చులకనతనమును, ప్రచ్ఛన్నమగు పసిగుదనమును, ప్రదర్శింపవలసిన సంభాషణమును, వరకొసుగునను, ఊర్వశికిని, మన్మథుమీద నడిపిన వాచన పోతన్న ప్రతిభ కొలది యనరానిది. ఇట్టి సన్నివేశమునందే కవియొక్క శబ్దసంపద బహుళ్యమునది ఇచ్చుట శ్లేష ధ్వని ప్రధానములైన శబ్దములను, సాధారణ సంభాషణమునందే ఉపయోగింతురు లఘు మూర్ఖకవి, మూర్ఖుడును, మహోన్మత్తుడగు నరకుని, చిత్రింపవలసి యున్నది ఈ సంభాషణమును విపులముగ ఖరపర్చుట కిది యాదిముగాదు అందుకే, ఇందు పోతన్న చూపిన శబ్దవిన్యాసమును క్లుప్తముగ వర్ణించుచున్నాను. “ప్రోలు దొలంగి లేమిటికి పొత్తుల దానవు నీవు తొయ్యలి!” అని నరకు డూర్వశిని ప్రశ్నించినాడు; ఆమె, “చతురవచోవిలాసగుణసాగర!” అని నరకుని ప్రశంసించి, తనయుపన్యాసమును ప్రారంభించుచున్నది ఇందలి యౌచిత్యమును రసజ్ఞులు గ్రహించు టతిసులభము ఈ పట్టునందు, పోతన్న ప్రయోగించిన, ‘నాదికొరి తినము’, ‘మిండతీకంబు చేత,’ ‘కొలుపు మానిని’, ‘సంతి కొన్నడో జవ్వని గుఱ్ఱకొన్న గడితాని,’ ‘భావజ సౌభాగ్యభాగ్య పదరాజా’, మొదలగు శబ్దములు అయా సన్నివేశముల యందు, లలితములు, వ్యభావ నిష్ఠురములు, పాత్రల మనస్తత్వ ద్యోతకములు, అగు భావములను వెలార్చి, ప్రతిభా సమన్వితుడగు కవిప్రవరుల, శబ్దము లెట్లు లొంగి పోవునో తెలిసికొనుట కవకాశమును సంతరించి పెట్టు చున్నవి సాధారణభావములను వెలువరించుట యందును, ఎట్టి సౌందర్యమును ప్రజ్ఞావంతుడగు కవి ప్రదర్శించును. స్రు గన్నసమునంగా, కాలో దరిగా ఒక యొందిక తెనుగూర్పి ప్రాయము టాచారము, ఆదే భావమున కొక ఫలుపుందివను జాపాదింపజేసి, ‘అస్తి నాస్తి విచికిత్సాహతుండు కాలోదరిన్’ అని, శ్రీనాథు డొక సౌందర్యమును భావమునం దిమిడ్చి తనశబ్దవిన్యాస చాతుర్యమును ప్రకటించియున్నాడు. సాధారణ భావములే, సాధారణశబ్దములే, కాని వాని కూడికను, సన్నివేశమున కనుగుణముగ, రసోదంచిత మొనరించుటయందే యున్నది, కవియొక్క ప్రతిభా విశేషము!

పద్యగతి వేగమునంగు శబ్దములతో గారడి చేయు కవులున్నారు అది వారి శబ్దవిన్యాస చమత్కారము కాఠిన్యము కొజాలను అట, శబ్దముల విరుపులవలన నొక క్రొత్త యార్థ మాపాదింపబడవచ్చును గాని, ఆ యార్థము గాని, ఆ శబ్దముగాని భావసౌందర్యమునకు దోహదము చేయజాలదు కవియొక్క శబ్దసంయోగశక్తి యాత్ర మది కాఠిన్యము కొగలదు అర్థ సౌష్ఠవములేని శబ్ద సంయోగ మెందుకు? సౌరభము లేని పూలు, అర్థసౌష్ఠవములేని శబ్దసందోహము, నిరుపయోగములు అవిము లేని శబ్దముండునా? ఉండ నేరదు, కాని, అయా సన్నివేశమునుబట్టి ఆ సమయమున, ఆ స్థలమునందు శబ్దమర్ద రహితమై, నిస్సారమై, వ్యర్థమై గన్పట్టు నవ కాశము లనల్పముగ నున్నవి!

“అరచంద మాను కేలిక
దొంగా తెన్నగురు తెన్నదురు నిత్తిరికిన్,
బరువంపు మెల్లి మెంగ్గల
దొరగా బల్కెదురు బల్కెదురు జవ్వనికిన్”

అను, కందమునందు, తెన్నదురు, తెన్నదురు, అను స్థలమునందును, పల్కెదురు బల్కెదురు, అను స్థలమునందును, కొంచెము విరుపుతో, కొంచి యొయార్థమును శబ్దవిన్యాసమునందు జూపినాను,

శబ్దవిన్యాస వైచిత్రి

వేమూరు వెంకన్న ; కాని యుద్దేశింపబడిన కావ్యము నంతరయు నడుపకోయి:

"నహుకొరాళి పదమ్ముల్గాజే ×
నయమ్మా కాళి పాటిల్లెడున్
నహుకొరాళి పదమ్ముల్గాడగ
నయమ్మా కాళి యాకేకదా !"

అను పద్యమునందు, చివరపాదమునకు వలయు వర్ణపుష్టిని కూర్పజేరక పోయినాడు అద్భుట కొన్ని శబ్దము లర్థశూన్యములు కావలసివచ్చినవి. ఇందు, శబ్దమాత్రము సాధించినది, వీనులకు విందుకూర్పు శబ్ద సంయోగము మాత్రమే, అర్థగౌరవమునకు ప్రాముఖ్యము నొసంగియుండలేదు

పద్యపాదము నందలి యర్థముతో బాటు, ఆ పద్యమునందు పసుకూర్పబడుశబ్దమూలంగును, ఒకవిన్యాసమైనశక్తిని, గల్పుట్టవలయును. ఆ శబ్దముల యుచ్చారణమున పసుయానుకూలముగ ముర్చెన్నకూడా, యుద్రేకకూడా పాఠకుని హృదయమున బొమేనూపకలయును అర్థసంపదను ముగునక, శబ్దానుగుణమున నిర్ణయించుకొను శబ్దములు, తన శబ్దాలకు వాతావరణమును శ్రోతల హృదయమునం గుర్తిన్నముచేయ సమర్థము లైనవానిగా, సమర్థుడౌ కవి, దాముకొనుకు రాయాలు స్వరస్థుడైన తిగువాత, సముయము దొరికినదను సంతోషమున, అల కల్లోలముగా నున్న దేశము పైబడి కొల్లగొట్టదలచి, సకల సైన్యసమేతుడై వచ్చిన ప్రార్థపకుడను, గజపతిని భయపెట్టి, భంగపరచి వసుగిరిగిపోవునట్లు చేసిన దొక్క సీస పద్యము! చరిత్రకారు లేలినముగ అనుకోనిన, మన విద్యాలు పరీక్షింపబలసినది, ఆ పద్యమునందలి శబ్ద విన్యాసము. ముఖ్యముగలో పలుకులంగు కొనరావు, ఆ వాద్యములకు శబ్దములతంగు శాఖలేగు జాతియొక్క విండుగర్వమును వెలువరించు శబ్దములకూర్పు పగవాని హృదయమునందు మార్పుగొనిపెచ్చు నమటలో ఆశ్చర్యము లేదు

"రాయరాహుత్తుగండ రాదయేమునువచ్చి
అరట్లకోట గోరాడువాడు,
పచ్చిమ్లిట వరపాలపార్వథాముని కంచుకిలములల
కదాల ధీకొంటువాడు"

అను పద్యము, కేవలము శబ్దసంయోగశక్తిగల దేశదరిత్రయొక్క గమనమునే మార్చినదనుటలో వింత లేదు. శబ్దమునకుగల సత్తువ యట్టిది! దానిని, ఏ సమయమునం దేరీతి ప్రదర్శింపవలయునో సమర్థుడగు కవియే యెఱుంగును

ఒక భావమును స్మరించుకొని, ఆ భావమును, వెంకన్నగారి శబ్దములకూలమున పాఠకుల హృదయముల తెల్పింప కవి తన శబ్దసంపదను విరివిగ నుపయోగించుచు ప్రయత్నమునుండిరే, తన హృదయమున దా, విక్షిప్తమొనరించు కొనియున్న భావమును భావించుటకు శబ్దములను సంతరించుకొనును. కావ్యప్రాణమైనచిన పద్య సందోహమునకు శీర్షికను నిర్ణయించుటయందే ఒక భావవిన్యాసమును దునుమునిం దుండుకొనును కొచిత్య మెఱిగిన పాఠకుడు శీర్షికను బట్టియే, తమున్న భావపరంపరను గ్రహించును. రావణుడు గాఢసరాజు తానొనరించిన కార్యముల వలన, నేటివరకు భారతీయుల భావమునందు, మున్నుల నంద చేరని దుష్కృతులముఖ్యుడై యున్నాడు కాని దుష్టునియందును కొన్ని సద్గుణములుండు శక్తాధారసంపత్తి కొనవచ్చును అంగులకే, రావణుని, రాముని ప్రతిద్వంద్వినిగా, రామున్ని విరుద్ధముల నెడింగి ప్రవర్తించిన వానిగ, కోరిన జన్మనిగా, ఒక వర్ణాంగ్రహని చిత్రించి, కృతి కృతుల్వ శతు ప్రశంసార్హము జేసి, ప్రయత్నమునుండిరే, శబ్దవిన్యాసమునందు అవితరకుల్యమగు ప్రతిభను ప్రకటించియున్నారు శీర్షికను నిర్ణయించుటలోనే, కవి హృదయము కరతలామలకమువలె గన్పట్టుచున్నది రావణుడు, పులస్త్య బ్రహ్మ కుమారుడు అంగులకే అపక్ష్యర శద్ధితమునెంబ పౌలస్త్యుడైనాడు "రావణుని హృదయము" అని శీర్షిక నిర్ణయించిచో, తెనుగు వారికి రుచింపదు, ఎందుచేత? రావణశబ్దమున విని నంతనే, హృదయమున నుత్పన్నమగు వికృతభావ జాలమువలన!, అందులకే "పౌలస్త్య హృదయము" అను శీర్షిక నిర్ణయింపబడినది ఈ శీర్షికయాలమున వికృతభావము లరికట్టబడుటయే గాక రావణుని వంశ మర్యాదలు విదితమై హృదయమునంగు కొంత, యుపశమనము బొందుట కవకాశము కలుగుచున్నది ఉపశమనము కలిగిన హృదయముతో పాఠకుడిక, కావ్యమునైపు కన్ను ద్రిప్పుచున్నాడు, చూడుడు, ప్రతిభావంతుడగు కవి, ఒక్క శీర్షికయాలమునచే తన కావ్యవస్తువున కెంతటి సామర్థ్యాన్ని పాఠకుని నుండి పొందుచున్నాడో! ఇది శబ్దవిన్యాసము నందలి మెళకువ, కవి శేఖరుడు సాధింపగల కార్యము:

"శివకోదండము ద్రుంచె, సీత వరియించెన్
రాముడన్నప్పై, మా
ధవు కౌర్యంబు నుకొంటి " అని, రావణుడు, రామాయణ రత్నత్రయము సెజెంగిరో, "కాకా త్కుంఠిత గోపిల్, భయముదన్ గంగుండు, వీరశ్రీగా పామ్రగిస్ శిశుపాలదంతివృపతుల్ " శ్రీహరిని జేటకు చెప్పబడిన విరిసములకు విసములయందు, శిశుపాలాది నృపతులు వచించిన పాటవెంట తొనుసు వచిచి, కుటిని నిరర్గళపథము పొందగోరిన టెండు చిత్రింపబడుట, నవ్యముగను, భవ్యముగను ఉన్నది

"రావణుడన్న గాశ్యబసు
రాయుడయు, అప్పడయు గాదు, జాలిమె
గాదగ వాతికోతియును
గాకియు గ్రద్దయు గాదు, లోకవి
ద్రావణు డుగ్రవీరచరిత
ప్రథితుం డతడని యొదశ
గ్రీవుడు, పోరిలో బొడిచి
గెల్చును జచ్చును గాక, వేయునేల " అని,

లోపాలేశమునకు లల్లూ రావణుని మాటలయందు అహంకార్యకాప విషాదనమునంది, జటాయువు శత్రువకు గల శ్రీరామచరిత్ర ప్రస్తరింపబడుటయే గాక, నిర్ణయించి, విరుపమానమగు మాధ్వ శైర్యతో సమకూర్పబడిన పదజాలముయొక్క సౌందర్య సౌలభ్యమును గుర్తింపవలయునని మనవి "పోరిలో బొడిచి గెల్చును జచ్చును గాక" అని శపథము పూనిన ఉగ్రవీరచరితుండగు రావణుడు!

"చూడుము జాన్వాశీ! విధుని
జాచితి వేకద! చెప్పుమిప్పుడు
న్నాడో, రఘూద్వహుండు, లలనా
విరహాశ్రుగాగి చిక్కియు
న్నాడో ? దశాస్యశతవక్ష
ప్రవహాగ్రహ వృత్తి వల్లదు
న్నాడో? అధిజ్యగవ్యాడు దగా
దశ్లింశరంశరశక్ర కొండడై"

అని ప్రశ్నించుచున్నాడు మొదటి పద్యము వలనను, తరువాతి ఈ పద్యములవలనను, రావణునకు స్వభదశవ్యాఘాతదావ మూపాదింపబడకప్పుడు. కాని సమర్థుడగు కవి రచనమునందు, మనము పరిశీలింపవలసినది, శబ్ద విన్యాసము

"ఉట్టిగట్టి యురట మాకెగనుంటివా
యేమి? లోకభీతి యేలవాకు?
దక్కవిడ్చి మంచితనమెల్ల విధువకే,
అతను నన్నెయుంకు ఒదిగాదా"

అను పద్యమును జాగ్రత్తగా పరిశీలించినచో రావణుని హృదయము తేటతెల్లమగును. ఈ కావ్యము నందలి, శబ్దరసనిష్పత్తివిధానము వివరించుటకే కత్త యత్నము చాలదని మనవి

కథాగమనమునందు, కొన్ని స్థలముల యందు స్తబ్ధత ఏర్పడు నవకాశము లున్నవి కథాగమనమును బట్టియు పాత్ర నిర్మాణమును బట్టియు, ఒకప్పుడు కొంత యలసత కవియందు కలుగుట సహజము. అట్టి సమయములందు వింత శబ్దముల పొందికతో పాఠకుని హృదయమునందు ఉత్కంఠను రేపి, కథాగమనమునకు, జవమును జీవమును, గలించుచు కవి ప్రయత్నించును

"రెండు వందల గజముల కొండగొండ
విపుల సామ్రాజ్య చక్రము విరిగిపడును "

అని కవి యొక్క యూహింపనట్లు సన్నివేశమును వర్ణించుచున్నాడు కొండగొండకు, విపుల సామ్రాజ్యచక్రమునకు, ఇచ్చట సంబంధము సమకూర్పబడినది ఆ కొండగొండయొక్క ప్రాముఖ్యమును పాఠకుడు తెలిసికొన సతమతమాడుచున్నాడు!

'ఒకటి రెండుమారులు రవి సోలకు వ్రాల
కొపలా జవాను కరమునకత్తి,
మురటి విసరు దెబ్బ మురిచి నిద్దురపోరా,
ఘంటు మనుచు సొంటెగంటె గొట్టె"

ఈ పద్యమునందు, సాధారణ సన్నివేశము నొకదానిని వర్ణించుచున్నాడు అసమానమగు శబ్దజాలమును వర్ణించుటకు, జగతిని వర్ణించుటకు, ఆరలి సెంకు వ్రాలినకత్తి, మురిచి నిద్దురపోయినచేటి, 'ఘంటు'న ప్రోగిన ఒంటిగంట సవ్వడిని, ఇనుగుడింపచేయుటకు, తోడ్పడుచున్నవి మనస్సునందు దృశ్యచిత్రమును నిర్మింపజేయుట కొలది పదసామగ్రిని సంతరించిన కవి ప్రశంసార్హుడు కాడా?

వేదాంతసంబంధములగు విషయములను, ప్రకృతిసంబంధములగు వర్ణనలను, గ్రంథసమీకరింప దొరకొనినపుడు, పాఠకుని హృదయమునకు విసుగు జనింపకుండ, కేవలము శబ్దసంపద సహాయమున, క్రొత్త

శబ్దవిన్యాస వైచిత్రి

తప్పులారించు భావములతో కృతకృత్యులైన కవులన్నా గా సూర్యోదయ వర్ణనమును, సులభములగు శబ్దములతో ఆలోచించినచో లది, క్రొంగ్రొత్త భావముల నుత్పన్న మొనరింపగల శబ్దజాలముతో ఒక ఆధునిక కవి గావించిన తీరు తిలకింపుడు

‘పింజుపుటంక మూల బలుదు
కొన్నది తూరుపుకొండ నెత్తురుల్
పంకజబాంధవుం డుగాల పాదములన్
నిగిడించె మింట నే
జాంబుడు చిన్నబోయి, దర మూదల
పాపటిమ్ము లెక్క పై
జంకయు దాను గడ్డగర చెన్,
తెమదీటు లార్చె గాపరై ”

ఈ పద్యమునందలి కొన్ని శబ్దములు వెలార్చుచున్న విలక్షణార్థమును, శబ్దజాలము యొక్క నిర్ణయమునందు కవి చూపించిన ప్రజ్ఞను గూర్చి విమర్శించిన కాలవిలంబన మగునని వదలివేయుచున్నాను. తెమచీకటు లార్చె గాపరై అను చివర పాదమునందలి, చివరభాగమును రసజ్ఞులు పరామర్శించి శబ్ద విన్యాసమునందలి సౌందర్యమును గుర్తింతురని యాశించుచున్నాను

పరమేశ్వరుని యనుగ్రహమును బడయుటకు, సంఖ్య ననుసరించి, కాలమాన పరిస్థితుల ననుసరించి, చేయబడు జపతపములన్న అన్ని వేళలందును భగవంతుని ధ్యానించుచు నుండుకొని సత్కార్యము నవలంబించుచు పరమేశ్వరానుగ్రహసంపాదిత హృదయానందమున, పటాటోపరహితమైన జీవితమును గడపువాడే నిమ్మళుడు, భక్తుడు, యోగలడను నీలమువంటి నీతిని సాధారణలోకవృత్తియు సాధారణముగానోని అనువైనపదసముద్రితో ఎట్లు ఒక కవి నిరూపించుచున్నాడో పరికింపుడు

గంగయొడ్డున ప్రతిదినము భగవంతుని నామ పారాయణమునందు నిమగ్నుడైయున్న ఒక సన్యాసి కొన్ని దినములకు తాను స్మరించిన భగవన్నామముల సంఖ్యను లెక్కవేసి, సంఖ్యాగణనాతిగర్వమున గ్రాలుచున్నాడట. ఇంక కొలది దినములలో కొన్ని లక్షల నామములు, సంఖ్యయందు సంప్రాప్తమై తనకు ముక్తి చేకూరునని యాతడాశించుచుండెను ఇంతలో ఒక వాడు “గంగాగతమైన నీరమునగ్గి కొని, గంగకు నాడు మాటగా నాగమృతమ్మునిచ్చి దనువారి నబోధలకు దయపురకు సన్యాసి చూచినాడు. అందొక యువతి వేరొక తీరు:

“చెలియలు! నీవాగ్ని మూగులు కలసితివే యింత వరకు కాంతుని తోడన్? కలయావు చెప్పు” మని అడిగినది అందులొకొ రెంపెక యువతి

“భూతా పాత మెుగంపు గట్టి ఇది
లొక్కల్ ద్రాయు జే హారమా!
చేతో నాథుని సేవ నా మనకులో
చేకొన్న యులంత నే,
నా తల్లీ విను, నన్ను సేసె మరతున్
నా శబ్దు సిద్ధించు నా
భాగ్య ప్రాయగ నందు నా యూరిద
సంక్షోభాంత త్వము ఎల్కానన్ ”

ఈ పలుకులన్నియు విన్న దానసన్యాసి. వెంటనే “జపయాలన్ దివి సన్యాసి, ఆ అంగనాగర్భమునందు దైచుచును, ఇంకన్ నేను సన్యాసినా! శృంగారాంగులు నాకు ఒజ్జలనుచున్ జేమాడెన్వస్యాసిన్” నిన యా కొంత వేదాంత సంబంధమునకు చెందినదైనను, దానిని నిర్వహించిన విధ్వయుంచుకొనిన కవి, సులభశబ్ద సంధానము కవియొక్క నిర్మలచాతుర్యమునకు, నిదర్శనములై యొప్పుచున్నవి

కథను చెప్పుచుండుకొనుట ఒకయొక్తి, చెప్పయుండుకొనిన కథను, వేగ్యమాద నడుపుట వేరొక యొక్తి, కథయందలి హెచ్చుతగ్గులను, రసమును, పాత్ర నిర్వహణమును, శబ్దసంపదచే రాణింపునటు తీసుకొని రాగలిగిన శాస్త్రత కవిదైయున్నది పుక్కలకు శబ్ద సంపదగల కవి కవితా సౌభాగ్యములు వేరవు ఒక వాక్యశ్రయము, రమ్యముగా నున్నదనిన, దాని, నిర్మాణమున నుపయోగింపబడిన ప్రతి చిన్నశబ్దవ్యవహారము, రమ్యత స్ఫురింపగలయును. సుమనోహరమునకు కలుగు సువాసన, చక్కదనము, అందు కూర్చబడిన ప్రతి కుసుమమున కుండు పరిమళము, చక్కదనముపై నాధారపడి యుండును ఇట్లే, ఒక కావ్యము, జనరంజక మగుటకందలి కథావస్తువుపైన కాక, ప్రయోగింపబడిన ప్రతిశబ్దముపైన కావ్యమునందలి కళాకాంతు లాధారపడియుండును. ఈ చిన్న వ్యాసము శబ్దవిన్యాసమునందలి చక్కదనమును అతి స్వల్పముగ మాత్రమే నిరూపించుటకై యున్నదని మనవిచేయుచున్నాను.

రాత్రించరులు

'భాను'

1

నీలాకాంతబంధుర నిబిడకుంతలాలధారా కోదండీకృత రాంతరంలో వ్యాపించి హాటకజంగమ ప్రకృతిని క్రమ్ముకొని తెరగా మారిపోయింది

నలని ఆకాశంలో పలుచరి మబ్బులు పిచ్చివాడి ఆలోచనలా అల్లిబిల్లిగా క్రమ్ముకొన్నాయి. మబ్బుల పరదాలలో మునుకుపడిన నక్షత్రాలకాంతి లుక్కు చుక్కలకాంతిలా ఉంది. ఆకులను చలింపజేయలేని బలహీన వాయువులు వీస్తున్నాయి ప్రకృతి స్తంభించింది.

కాటుకలాంటి చీకటి; పాపంలాంటి చీకటి, కటిక చీకటి మానవజీవితపు చదరంగపు వలె భయానకంగా వర్తిస్తున్నది హృదయంలో భయాన్ని పెంచే ప్రశాంత వాతావరణం

కొస్తాగా నిలబడ్డ గుబురు చెట్ల నలినా కొమ్మలలో భయంకరంగా కల్లుగడ్డుమబ్బులు. వికృతంగా ఊళలు వేస్తున్న నక్కల పరాగాలు ఎక్కడో కొండల్లో తిరుగుతున్న తోడేళ్ళ గుంపులు భూమి మీద చుక్కలాగా పరిభ్రమిస్తున్న మిణుగురుపురుగుల మందలు—ఇవన్నీ ఒకవైపున ఉన్నాయి

మార్గమధ్యంలో శిఖరాలాగా కదిలే ప్రక్క ఏటిలోని నీటి ప్రతిబింబం ప్రశాంతమైన పెంగి అను పసిడి గట్టుమీద జామచెట్లకొమ్మ చేసున్న మంజుల ధ్వని గలగల చందడి. ఆ నీటిజాలీల గలగలశబ్దంతో కలిసి ప్రతిధ్వనిసి, లయానుగుణంగా తాళం వేస్తున్న కీచురాళ్ళు కల్లుగడ్డిమబ్బులపై స్వైర విహారం చేస్తున్న మిడతల రెక్కల చప్పుడు నిద్ర పోతున్న నిద్రగన్నెచెట్లమీద నిద్దురపోతున్న పక్షుల కలకలరవాలు—ఇవన్నీ ఇంకొకవైపున ఉన్నాయి.

ఉధృతంగా జ్వలిస్తున్న కాష్ఠాలలో చిటపటలు. టక్కున పగిలిపోయే కపాలాల శబ్దాలు మనోకద నము కలిగించే మాంసపు గబ్బుకంపు చెంప్రటుకలు కమ్ముకుపోయిన వాసన. నక్కలు కొరుకుతున్న శవాల ఎముకలశబ్దం నటి కొత్త శవదహన కాలు తుండు పగిలిన కుండపెంకులు. ఎండుటాకుల మర్గ్రాస్వతులకు కల్లోలంధ్రాల్లోనుండి మెరుస్తూ తొంగిచూస్తున్న పడగలువిప్పిన విషనాగులాగా తొంగిచూస్తున్న ఆకులతో రావిచెట్టు. దానితొర్ర లోనుండి దిగ్గునలేచే ప్రేతాలతో తీక్ష్ణదృక్కులవిరాం ధాలు—ఇవన్నీ మరొకవైపు

స్త్రీ రివల్లు నవ్వులాగా నవ్వుతున్న కొరన్నగుడ్లగూబలయికలింతలు, ఊడలుదిగిన మర్రిచెట్టుపైన మూలకట్టలా అంటుకున్న తీతువు పిట్టలు. దుమ్ము చెట్టుపైనుండి కర్ణాలను భూజ్జింపజేస్తున్న రాత్రిగాలిరవ సంగీతం మంగ భూమిని మసుగుకొలు పుకూర్తుంది.

మరొకప్రక్కగా—

జాలువారిపోయిన కౌతుకపు ఉయ్యాల లూగుతూ, ఫక్కున నవ్వుతూ, కొప్పు ఊపుతున్న నగ్న స్త్రీలు. తమాషాగా చలిస్తున్న ఆశ మూవాల పొంగు. హృతము విచారకంగా రోదిస్తున్న ఊరి కొందరు స్త్రీల నాట్యవాదాలు. గుంపులు గుంపులుగా కేకలు వేస్తున్న భూతమూక రాగాలు తోలలు పాడు తున్న కంఠస్వరాలు ప్రేతగీతాలు ఆలాపిస్తున్న కొన్ని గొంతుకలు. పల్లకిమోస్తున్న బోయిల కేకలు, ఒట్టిలు ఊగుతున్న చాకలికల వైభవాలు—కదలాడుతున్న అవ్యక్త రూపములు

మర్రిచెట్టు చిటారికొమ్మమీద కెలనిలోక కట్టు కొన్న పందిళ్ళలాంటి యొకరి దిక్కులు చూస్తూ భూపరాగం తీస్తున్నది కొద్దిదూరంలో తుమ్మచెట్టు వంకలో ఓ యువకుడు మార్పోరి తాలటాల పాడు కొంటున్నాడు.

ఘల్లుమని గజ్జలతో కొందరు నృత్యంచేస్తు న్నారు అక్కడక్కడ మండిపోతున్న కట్టు మళ్ళీ మాతాలు చెలువుకున్నాయి. తలాతలం మండుతూ ఆరిపోతున్న అగ్నిజ్వాలలు అక్కడక్కడ కనబడు తున్నాయి.

కాని, ఎవరిముఖాలూ స్పష్టంగా కన్పించడం లేదు

భీకరమైన కోలాహలం పాటతోంది అంతా విరామయం

రోదనలు, కేరింతలు, కకవికలు, వకిపిల్లక యేడుపులు, బండబూతులు.

మంచి మనసులో పాడు ఆలోచనలా ఉంది ఆ ప్రాంతం.

విశ్వ్రాంతమైన వరసలో నుడికుంపెల ఉంది ఆ ప్రదేశం.

రాత్రించరులు

అదో ప్రత్యేక ప్రపంచం. ఒక ప్రత్యేక వాతావరణం

అంతలో ఎక్కడో అలజడి వచ్చింది. గాలి దుమారం. పిచ్చిపిచ్చిగా పాటలు వినిపించాయి. అకస్మాత్ కాలంలో వెలువడ్డ భీకరమైన శబ్దాలు

ఆ ప్రదేశపు కోలాహలం పెరిగిపోయింది నక్కలు కొలుసుల్లో దాక్కున్నాయి తోడేళ్ళు గట్టుమీద కసిగా చూస్తున్నాయి గుడ్లగూబలు భయం కరంగా అరిచాయి అగాధులకు, ఏమున్నారు గొంతులు విరుచుకుపోయాయి. ఆకారాలు అదృశ్యమైనాయి

గడియలు గడిచాయి. క్షణాలు గడిచాయి. ఆకులు రాలుతున్న చప్పుడు రెండు మూడు గబ్బిలాల రెక్కల విసురు మళ్లీ చెట్టుపైపుగా వెళ్ళింది.

దారిద్ర్యంలాంటి చీకటి, కాటుకలాంటి చీకటి; మరణంలాంటి చీకటి దట్టంగా అల్లుకపోయింది.

ఏదో ఆకారం అస్పష్టంగా, వికారంగా, భీకరమైన పశువులాగా పడుతూ పాకులకు, పురుగులకు కంపలకు పరుగు కదిలింది.

ఎక్కడో బల్లి అరిచింది. సర్పపు కోరల్లో కప్ప బాధతో మూలిగింది.

ఆ ఆకారం నెమ్మదిగా, అడుగు వేస్తున్నది

సంసార గూఢమైన శిల దుబ్బులాగా వుంది గడం కాగాపోగం మూడాన్ని మాత్రమే సంరక్షించే పరమనుష్య కట్టడాలు. అసహజమైన గుండ్రని తదేకదృష్టితో చూస్తున్న మిణుగురుపురుగుల్లాంటి కళ్ళు కాంతి మాటిమాటికి తిరుగుతున్న కొరకం ముఖ్యంలో ఏదో వెతుకుతున్న గోడలు

మట్టిదిబ్బ దగ్గరగా వచ్చాడు చేతులు ఆడిస్తూ నడుస్తున్నాడు. ఏదో ఎగిరి కింద. ఒక ఎత్తైనగట్టు లాంటి ప్రదేశంమీద కూర్చొని ఒక ప్రతిధ్వనిస్తున్న గుంటనక్క అతని అంగలోనుంచి పరిగెత్తింది

అతను వచ్చాడు. మనుష్యుల్లా నడవలేదు అదో రకంగా నడిచాడు పిచ్చిగా నడిచాడు అతని నవ్వు విని నక్కలు పారిపోయి అరిచాయి అతను విపులమైన మాటలతో, ఒక చేతి ఎముకను పట్టుకొని అటూ, ఇటూ పరుగెత్తాడు. కాని ఏమీ కనబడలేదు.

ఆకులు మరింతగా రాలిపోతున్నాయి. పైగా ఆకుల మీద జారిపడుతున్న మంచు బిందువులు. ఎదుట చేతులున్న ఆకారం కొద్దిగా చలిగాలి

శ్మశానంలో చాటున జ్వలిస్తున్న మంటలు అతను ఆ మంటల దగ్గరగా వచ్చాడు అక్కడి మంటలు లేవు. ఇంకొంచెం దూరంలో మండుతున్నాయి.

మంటలు గాలికి ఊగుతూ మండి ఎగసి పడుతూ అతనికేదో చూపుతున్నాయి. అతడదంతా మంటలు పరీక్షించాడు. మంటలు కాబట్టే కారాలుగా చూస్తుండగా. అతని కొరకు విప్పుకొంటే పుర్రెలాగ అస్తిపంజరాలు కాలుతున్నాయి వాటి ముఖాలు మండితే పడి ధగధగ్ధగాన్ని తలిగిస్తున్నాయి. అవి పైకి వస్తున్నాయి. ఆ పిచ్చివాడు చలించలేదు.

"ఓసీ ఓసీ!" అంటూ ప్రక్కనవున్న మండుతున్న కొయ్యని పట్టుకొని గాలికి విలవిలలాడుతూ పరుగెత్తాయి

"ఆహా హా హా" కొరివి దెయ్యాలు. నవ్వు చేస్తాయి. పాపం విశ్వంగా నవ్వుకొని తృప్తి పడ్డాడు

నెమ్మదిగా నడిచి పక్కనే మిణుగురు దగ్గరవున్న రాతి అరుగు మీద కూర్చుని నిప్పు అప్పుడప్పుడు చూస్తున్నాడు. అతని కళ్లను చీకటి తొగలు ముసురు కొన్నాయి. అతని మనస్సు పరిసరాలలో కలిసి పోయింది అతన్ని గూర్చి అతనికి ప్రస్తుతంలో ఏమీ తెలియదు. మానవ సహజమైన ఆలోచనా జ్ఞానం లోపించింది.

నిళ్ళల నిండు కన్న దృక్కులతో నిరామయంగా చూస్తున్నాడు

అంతా చీకటి అతని తలలో చీకటి బయట చీకటి.

మరలా గట్టుమీద ఆకారాలు మనుషులుగా లేచి ఆకారాల్ని మింగుతున్నాయి. అతనికి ఎదురుగా జ్వలిస్తున్న కొరివులు మండుతున్న మంటలు. అతను ఎదుటి ప్రదేశాన్ని మాత్రమే చూస్తున్నాడు.

2

అతని ఎదురుగా ఒక ఆకారం కదిలింది. నెమ్మదిగా తీరి చూడాలని ప్రయత్నం చేసేలోగా—క్షణంలో ఆకారంపూర్తిగా అతనిపై పడింది శరీరం బిగపెట్టుకు పోయింది సర్వాంగాలు మొద్దుబారిపోయాయి. నిప్పు రవ్వలు అలా కురుస్తున్నాయి ముళ్ళలాంటి అక్షరాలు, మృత్యువు లాంటి నీడ అణగించింది. హృదయంపై బరువుంచి భారంవేసి నలిపించింది ఏ అంతరంగం చలిద్దామన్నా అతనికి తెలియకుండా

ఒక్క నిముషం గడిచింది.

చలిగాలిలో వణికిపోతూ అరిచాడు. కొన్ని చేతులు కొట్టుకొన్నాడు చేయి పైన దృష్టి సారించాడు చితాభూమి కొయ్యమీద తలలేని మనిషి; బొమ్మలాంటి ఆకారం కనబడింది. అతనికి భయంకరమైన మృత్యువులాగా కనబడింది. ప్రక్కన ఉదయాన్ని

లాడుతున్న నన్ను చూస్తూ ఆకారాలు. సుందరంగా, సుకుమారంగా, మెల్లిగా ప్రాణాలతో తేలుతున్నట్టుగా చలిస్తున్నాయి వారి ఉన్మత్త నర్తనాలు. అతను చేతులు చలించుకొన్నాడు. గాలిలోని ప్రమిద చలించి వన్నె హృదయంలో ఒక భాగం ధ్వనిపంచింది. అద్భుతం చూడ్డానికి దగ్గరగా వెళ్లాడు మరీదగ్గరగా వెళ్లాడు పట్టుకోబోయాడు ఊగుతున్న కొమ్మలు రాలుతున్న ఆకులు అంతే! ఇంకేమి కనపడలేదు మళ్ళా అంతా అలిసిపోయింది. శరీరం స్పృశించని కోర్కెలు కమ్ముకొస్తున్నాయి ఏదృశ్యం గాని వస్తువు గాని చెట్టు చేమ గాని కన్పించడం లేదు. తెల దిక్కుతోచింది. అతని ముందు ఆకారాల ఛాయలు, వెనక కొన్ని ఆకారాల నీడలు అతను నడుస్తున్నాడు కలయికారంగా తిరుగుతున్నాడు. చిత్ర విచిత్ర మాట ధ్వనిస్తున్నది గాలింది అతను గబ్బుగబ్బుగా కట్టలు దాటి నడుస్తున్నాడు నడుస్తూ, నడుస్తూ ఒక్కచోట ఠక్కున ఆగిపోయాడు

శరీరం తేలికయ్యింది కళ్లు మూసిగల్గుతున్నాయి ఎదురుగా తుమ్మచెట్టు తుమ్మపూలవాసన అతనుబంధ మాకులు తిట్టడు కొమ్మల్లో మురిపెంగా కలుక్కుమంది వంగి తీసుకోబోయాడు వెనుక నవ్వుతున్న కిలకిల ధ్వనులు. వెనుతిరిగాడు ఆ కంటో చీకటి కరువులో మురిగిపోయిన నిశ్చలప్రకృతి ఇంకేం కనపడలేదు.

ముంగు తుమ్మచెట్టు పంగిలో ఈలపాట. అతను ముంగుకు తిరిగాడు తుమ్మచెట్టుపంగలో మానవాకారం ప్రశాంతంగా స్థాయి హెచ్చవుతున్న ఈలపాట. నిజా మాధురిమైన ప్రకృతికి కోలపాట పాడుతున్న కిమురాళ్ళ కంఠాలు ఈలపాటలలో ప్రతిఫలిస్తాయి. తీరువుపిట్ట నిత్యగానం లయగా సాగుతోంది. ఏవో పక్షుల రెక్కల విసురులు గాలికి శబ్దం చేస్తున్న మంటలు.

శిల్పదానికి విలువలేని ప్రకృతి, ప్రాణందానికి విలువలేని ప్రకృతి, నిరాకారం లాంటి ప్రకృతి, అజ్ఞానం లాంటి ప్రకృతి

అతను ఈలపాట వింటున్నాడు. మానవు విన్నటువిపించింది పాలోడనగా వింటున్నాడు. హృదయంలో మొహంపు మెరిసింది. పిచ్చిగా నవ్వాడు. కవిగా నవ్వాడు. అదోరకంగా నవ్వాడు.

"వాడికే యీపాట ! హా హాఁ వాడికి అవును . అక్క పాడుకొందు కొడ్వావళ్ళా. ఏమాత పాపోఁ.. అవునుకే అటుకంటోళ్ళు ఎక్కడ కొనాలు మరీ ఇప్పుడిక్కడి కెంగు కొడ్వాడు చూడక నాయాలు.. నడికేం అధికార ముందికి. ఇనంతా ముంది" హీ హీ హీ అంటు నవ్వాడు.

ఈలపాట ఆగలేదు పై పెద్ద హెచ్చు పాయి లోకి వెళ్ళింది రకరకాల ప్రాణులు కంఠస్వరాలు నమ్ము ప్రతిమైనాయి ఈలపాట పాడుతూనే వుంది అతనిలో కోపం కెల్లుబికింది కోపాన్ని అణుకోలేక పోయాడు.

"ఎవ్రడా నువ్వు ? అపు ఎవరపాట" అరిచేంగా అన్నాడు.

"నన్నాపమనడానికి నీకేం అధికారముంది?" స్పష్టమైన ప్రతి అదనంగా గ్గింది.

" రేయ్! నాకే ఎదురు చెప్తావట్రా దంచేస్తా! తెలుసా !హా హా హా" అంటు నవ్వాడు.

"ఏ శక్తికి రెండు పాళ్ల మరణం లేదు తెలుసా?" మున్నితమైన నవ్వు నిష్కల్మషమైన నవ్వు, హాయి అయిన నవ్వు విన్పించింది

అతను చేతిలోని కోపాన్ని కాలంగా ఆకారం పైపు విసిరాడు. అది ఆకారం దగరకు వెళ్ళి తగిలింది 'నన్ను' మనిషిబం అతనంలో ఆకారం అక్కడలేదు అతను ఆశ్చర్యపడి, దగ్గరకు వెళ్ళాడు వెనక మళ్ళి అదే యీలపాట అదేపాయి. అతను వెనక్కు తిరి గాడు కాటివొంది ప్రక్కన కొన్ని పొదిపూలున్నవి దా ఆకారం. అతను చెంగుమని అక్కడకు దూకాడు. నటికాల. మాకొక్కదిప్పలు కొట్టుకపోయాయి మళ్ళా వెనుక పూర్వస్థలంలో అదేపాట, అదేఆకారం చేతిలో మాట బలంగా విసిరాడు ఆఆకారం కదిలేదు మెమ్మదిగా దగ్గరకు వెళ్ళాడు. ఆకారం రెండు మూడు అడుగులదూరంలో వుంది. తూగ్గాని మెరపు మెర సింది. ఆ ఆకారం ముఖం స్పష్టంగా కనపడింది అతను నిమకంజ వేశాడు. చిన్నపిల్లవాడిలా భయ పడ్డాడు.

'అ . ను దర్పణం ' తలగోక్కుంటు పిచ్చిగా జ్ఞాపకం తెచ్చుకొన్నట్లు అన్నాడు.

'జ్ఞాపకానికి వచ్చానా? మారి ' దీనంగా ధ్వనించాయి మాటలు.

మారి మాట్లాడలేదు. పిచ్చిగా నవ్వుతున్నాడు. రెప్పలు మాటిమాటికి ఆలలార్చాడు. దగరపడి మాట తీసుకుముంచున్నాడు. పాచిపటిన నగరాలాంటి మన సులో మటి శిల్పలాంటి విషయం చొచ్చి కొద్దిగా స్వర్పతిను కమురుకున్నింది మారి ఛటాలున నిమతిరిగి నడి ప్రారంభించాడు. ఎదురుగా మునిర్భకం ఆకారం.

'ఫీ అడ్డంతో ఫీత క్రూరంగా అన్నాడు

'ఇంకెక్కడికి వెళ్ళగలవు?' నవ్వుతూ మునిర్భకం ఆకారం అంది.

'ఏంకి...' పెదవులు కొరుక్కుంటూఅన్నాడు.

'అహో .. ఏమీ ... లేదు. ఇక్కడను వదిలి పోక్కు ఇక్కడను విస్మరిలే; అందుకని' చెలిమి సమాధానం

'నీవంటి దౌర్భాగ్యుడు .. మిత్రద్రోహి .. సరిగా చెప్పావని తెలుసుకోనులే' అన్నాడు సూరి. అతని మనసులో గతిస్మృతులు మెదిలాయి.

'అప్రుడు; ఇద్దరం అంటే నీ దృష్టిలో నేను, లోకదృష్టిలో నువ్వు' కలకలమని నవ్వుతూ అన్నాడు.

సూరి పగలబడి నవ్వాడు ఆ నవ్వుడు విశ్వాసం ప్రతిధ్వనించింది. ఆ కోపం తరిమింది.

'అవును, ఇద్దరం అంటే నాకూ ఇల్లాగే అన్నారు. ఇల్లాగే అన్నారు' అని మామంగా పూరకొన్నాడు

'సూరి! మాట.' ప్రాధేయపూర్వకమైన కంఠం

'ఏరా! యీ ప్రపంచకంలో మనం ఎవ్వరి మాటయినా నమ్మలా విన్నా నమ్మేం కోట్లా కోట్లు ఇక ఎగిరిమాట వినం' పగిలిన మిషాల ముగ్గ చెయ్యి కేసుకొన్నాడు సూరి నెమ్మదిగా వచ్చ వదానికి ప్రయత్నిస్తున్నాడు సుదర్శనం ఆకారం ప్రక్కగా నడుస్తున్నది.

'సూరి! నన్నెందుకు అపార్థం చేసుకొన్నావు నా జీవితాన్ని ధ్వంసం చేశావు అమానుషంగా చేశావు. నాతో. ఒక్కమాట ఒక్కమాట అనకుండా నన్ను యీ గతికి దుర్భరమైన యీ స్థితికి. ఈ నిర్బంధపు బందిఖానాలోకి ఈ చీకటికొట్టు గదిలోకి ప్రవేశపెట్టావు ఎందుకు! ఎందుకు చేశావీ ఘాతుకృత్యం! ఎందుకు చేశావీ దారుణకృత్యం' సుదర్శనం ఆకారం వాపోయింది.

శిథిలమై, శవమై, శక్తిహీనమైన సూరి పిచ్చి మేధా మనసుకోదాని ప్రయత్నిస్తున్నట్లుగా వుంది. హృదయంలో మంటలు దావానలం రేగింది మెదడులో ఏదో బాధ ఉప్పెనమవుతున్నట్లుంది ఏదో సరిక్రొత్త భావాలు.

'నీకు ముందుగా ఏదో ఆశ్చర్యం నుండి చేశావు గదూ సూరీ! ఇలాగ చెయ్యడం అటు మానవుడే కాకుండా —ఇటు జంతువు కాకుండా నికృష్టమైన, దుష్టమైన .. యీ జీవితంలో గడుపుతున్నాను ప్రకాశించే దీపాన్ని ఆర్పినట్లు, వికసించని పువ్వును తుంచినట్లు, పాడుతున్న కంఠాన్ని నులిమినట్లు, కన్నబిడ్డను చంపినట్లు నా జీవితాన్ని నమ్మ్రచేశావు. ఈ స్థితి ఎటువంటిదో తెలుసా! పడక దానికి కన్నీళ్లు రావు. అనుభూతికి ఆలోచించలేం రావు. అనంతం లోపానికి అంచులు మధురమైన స్వప్నాలు రావు. మాట్లాడానికి నోరురాదు. హృదయంలో మాటాడాలి చివరి నిమిషంలో సంఘటనలే ఈ స్థితిలో జ్ఞాపకం వుంటాయి' సుదర్శనం ఆకారం ప్రదిం చేటాను మాట్లాడింది

గాఢనిద్రలో మేల్కొని నిద్రించే స్థితిగా, వ్రేళ్లకి తెలుస్తోంటున్న పవిత్రమైన మనసులాగా, ప్రకృతి నశించాలని దృష్టిని పొందిన అపూర్వమైన సౌందర్యాన్ని విడిచిపెట్టనట్లున్న స్థితిగా సూరి మనస్సు భ్రమిస్తున్నది.

చాళ్ళదగ్గర తిరుగుతున్న కటలాంటి ప్రదేశంలో. నక్కలు పగిలిగటుతున్న చప్పుడు. మిడతలు లేకున్న వినుస్తూ కీచురాళ్ళ యీలలు రుద్రస్థాయిలో వున్నాయి కెరటలు కెరటలుగా శబ్దం వినబడూవుంది

'సూరీ! మనం పన్నెండేళ్లం స్నేహితులం కంటిరెప్పల్లాగా జీవించాం కల్లోకూడ మనకు అభిప్రాయభేదాలు రాలేదు మంచి చెడు కలసికొని జీవితాన్ని గురించి దగ్గరయ్యాము. మనం జీవితంలో పరస్పరం విడిపోకూడదని తీర్మానించుకొన్నాం. కాని అంతా తల్లక్రిందులయింది ఎందుకు అమానుషంగా ఘోరంగా అలా చేశావ్ ! ఎందుకు చేశావ్ సూరీ! నా ప్రాణంలాంటి స్నేహితునిచేతిలో అలా అవమానం స్వర్గంకన్న అధికమైందే! కాని ఒకటి. నాకు జరిగిన కార్యం ఏ కారణంతో సంప్రాప్తమైందో నాకు తెలియకుండా జరిగింది అదే నాకు యిప్పటి వరకు అంతుతెలియని ప్రవచనాంటి అరుప అంటుకే యీలా అయ్యొన్నను ఎందుకు చేశావ్ సూరీ! కోగం చెప్పు! నాతిపమైన హృదయానికి కొంచెం తృప్తి కలిగించవూ!' సుదర్శనం ఆకారం బొంగురుకంఠం దీనంగా ప్రార్థించింది.

సూరి మనసులో సుడి తిరుగుతున్న ఆలోచనల్లో ఒక ఆలోచనాతరంగం బుద్ధికి గట్టిమైంది. ఒక అనర్థమైన, వికారమైన నవ్వు నవ్వాడు

'అవును! అమలను నాకు కాకుండా చెయ్యాలను కొన్నావు అందుకే నిన్ను క్రూరంగా చంపాను. అందుకే. చంపాను అందుకే చంపాను' మహా యాసంగా అన్నాడు

'ఎవరన్నారు. ఆమాట?' గాలి వేగంతో ప్రశ్న.

మళ్ళీ అగలవ్వు. 'లోకం కం. లోకంఅంది కాగా, చూసినోళ్ళు అన్నారు నేను లేవప్పుడు నువ్వు అమలదగ్గర ఎలా ప్రవర్తించింది! ఏం మాట్లాడింది! అంతా నాకు తెలుసు. వీలి పాలు కాగుకూ ఎవ్వరూ చూడడం లేదు అనుకొన్నట్లు అనుకొన్నావు.'

“కళ్యాణ్! అద్భుతం పూర్తిగా అద్భుతం నీ ఆలోచనా బా మరణానికి ఎలా కారణమైందో యిప్పుడు తెలుసుకో గల్గుతున్నాను మారీ! నేను సత్యం చెప్తున్నాను. నిజంగా నాకేమీ తెలియదు నేనిప్పుడు లోకపు గతిలో లేను. మానవుల లోకంలో అద్భుతానికి తావు లేదు సామరస్యంగుంది అందుకే కీర్తిం అంటే అతి శీఘ్రం కొరగానిది కాని యిప్పుడు యిక్కడ అవతరించి పూర్తి స్వతంత్రం జరిగినప్పటికీ అవశ్య తైనా, ఆధారాలైనా అవసరంలేదు విధిగా చెప్పాలి కాబట్టి నేను నీకన్నా దాచుకున్నాని ప్రియసఖి పక్కరలేదు అసలు విషయం చెప్తున్నాను నాకు ఆమెకు.. సోదరవాత్సల్యం తప్పితే మరేలాంటి సంబంధాలేదు మనం మెంటమెంట అమలను దూరం మారిదగా శరణ్యాలను చూసుకొన్నాం. ఆమె నీతో జీవితంలో భాగస్వామిగా వచ్చింది అప్పటినుండి లోకంలో నేనున్నంతవరకు నేను మాత్రం ఏకాంగివాదిలాగా చూసుకొన్నాను. కాని యీవిషయం లోకం మరో అర్ధంలో తీసుకొంది. అభాగ్య నీలో మానసికమైన మార్పు వచ్చింది అపలోకం చెవులకు, కళ్ళకు మనం అనుకొన్న విషయాల అను కొన్నట్లుగా కనబడ్డ అంగుళం మన్ను లోకరీత్య మనసు లోతుల్లోకి చూడలేకపోయావు మానవ సహజ మైన మానసిక బలహీనతలో పశ్చాత్తాపాలు గను వీందలేకపోయావు నేను యిప్పుడు అనుకొంటూ వుంటాను, మన సుదీర్ఘమైన పరిచయఫలం ఏమైందా! అని.

“చేసుకొన్నావు; మన్ను తొందరగా ఇక్కడకు వొస్తావని, ఆనాడేనా నాకేమీ ఏ పరిస్థితి జరిగిందో తెలుసుకోవాలని అనుకొన్నా అసలు సంగతి తెలిసింది నా నిర్దోషత్వం నిరూపించుకొనాను. ఏమిటో నిజంగా ఆశ్చర్యం .. ఏదో తగి నటించి. ఆక్కడ తిల బాగుగావుంది మారీ! ఇక వుండలేను. అటులనుకుంటూ ప్రక్క పరూధి వాడి. వస్తా ‘మారీ మవ్వు పాల్గొనంత తొంద రగా కలుస్తా అనుకొంటాను. ధీరమైన, ప్రచండ మైన, భయానకమైన గాలివీచింది సుదర్శనం ఆకారం రెప్పపాటులో మాయమైంది.

మారి మనస్సు వ్యాకులపడుతుండే వెలుగులోకి తొంగిచూసింది. ఏదో ఒక ఆలోచనం గాలిలోని గుడ్డ లాగా చలించింది.

దిక్కుల మాటాను ధనంలాంటి చీకటి, భారం లాంటి చీకటి; నికారంలాంటి చీకటి, మూగ చీకటి క్రమ్ముకొంది.

‘మా.. ద. గ్ర . తం’ గాఢ శోక. విశ్వమంత కమానుపులో ప్రతిధ్వనించింది. రాత్రిపరిస్తున్న తలపులన్ని ఒక్కసారిగా కంపాలు విచ్చాయి

ఆ కేకపులు అంగుళాన్ని ప్రక్క పేటలోని చెవ తోశకు ఏటవిరివిది కలంచేసింది కప్పలు ఒకే సారిగా బెక బెక మన్నాయి దవిగొమ్మల సందుల్లో నుంచి చూస్తున్న చుక్క నవ్వింది ముసిముసిగా.

మొక్కల మాటున సుకోమల్గాలు నెమ్మది కొన్నాయి — పన్నీరు కుంపుల వంటి తెంచనివాసని ఆహ్లాదాన్ని కలిగిస్తూ వుంది. అదొక భూర్వం మనాపన ఏటిపరిసుండే మెల మెల్లగా వీస్తున్నది.

3

మారి తోటలమధ్య చెట్లుకు పడగలు ముందు నుందున్నాను చెట్టు నుదురుతో పందడిగావుంది అతను చేయిందగగల తరి మెట్లతో రాతిమీద కూర్చు న్నాడు. అతని తలలో ఏదో ఆలోచనలు భ్రమిస్తు న్నాయి

యధావిధిగా సాగుతోంది ఆ ప్రదేశపు వాతా వరణం.

మారి లోలోపల గొణుక్కుంటూ ఆలోచిస్తు న్నాడు. కొన్ని క్షణాలు గడిచాయి

మబ్బులమీద ఆకాశం మీద విద్యుత్తులాంటి కాంతి మెరిసింది. మబ్బుల తెల్ల నీడలు ఆ వెలు తురుకు భూమిమీద ప్రతిబింబించాయి మారి కళ్ళ తైన్య ప్రమాదం మ్యారియం ఒక్కక్షణం సంభ్రమ చెంది. చెట్టుపై మాదాకు తెలని ఆకారం కన్పిం చింది. ఏదో మధురమైన తీవి రాగాన్ని అలా పిస్తూవుంది ఆ గానాలాపన మ్యారిసా విచారకంగా గొంతుపై దు:ఖాన్ని భరించగా గొంతునిండా వినబడు వుంది. మారి ప్రయాస్పదీ పోయాడు. విద్యారిని కళ్ళ లతో రెప్పవేయకుండా చూశాడు. కుండె వేగంగా స్పందించడం మొదలుపెట్టింది. ఏదో కలలాంటి భావ. కలలాంటి అనుభూతి అనుభూతిలాంటి ఆలో చన మనసులో కదిలింది అతను అలాగే చూస్తు న్నాడు. చెట్టుకొమ్మమీద వొండిపోయిన్న అంతర్ధాన మైంది మారి గాభరాపడాడు కంగారుపడాడు, బెంబేలుపడాడు; దిక్కులు పరికించాడు ఇసుక లాంటి చీకటి, తారాదంలాంటి చీకటిలో దృష్టి అతు కోలేదు

మళ్ళీ రూప కళగా ఫూర్వపు మానరాగం. చిరుగాలికి అతి కొరడ పుట్టయొక్క నీటిరంగంలా చలిస్తూ వుంది. ఆ ఆకారం చెట్టు చుట్టు తిరిగి మారికి సమీపాన

వికటంగా ఆగిపోయింది. మూర్తి లేచి నుంచున్నాడు. ఆ కారం కదల్లేదు, మెదల్లేదు.

"ఎవరు నువ్వు?" గాద్గదికంగా ప్రశ్నించాడు.

'ఎందుకూ?' జవాబుగా మూర్తికి అటువంటి మాటే ఎప్పుడో విన్నట్లు జ్ఞాపకానికి వచ్చింది.

'అసలు ఎవరో చెప్పు' గట్టిగా అడిగాడు.

'చెప్పకపోతే...' చిరునవ్వుతో అడిగాడు.

'చంపుతా' అంటూ దగ్గరగా వెళ్ళాడు.

"అలాగే" ఆ ఆకారం అదృశ్యమైంది. మూర్తికి మతిపోయినట్లయింది. అయితే ఎక్కడో విన్నట్లనిపించింది అతని పేరు! ఆ కారం నిలిగింది.

అప్పటినుండి యిప్పటివరకు చంపడమే గాని నీవని మూర్తికి అనిపించని సాధించే సంవాదం స్ఫురించింది.

'అను... లా' పిచ్చిగా, గోముగా అన్నాడు.

'జ్ఞాపకం వున్నానా?' జాలిగా అంది.

మెదడులో ఏదో షాక్ లాంటి ప్రవాహం, పిడుగు ఏదో తగిలినట్లనిపించింది.

'నీకోసం నీకోసం యిలా అయిపోయాను అనులా!' నిజంగా 'నిదానంగా పల్కాడు.

'కాదు ప్రతీకారంగా చేసినందుకు ఇలా అయ్యావని చెప్పు బాగుంటుంది' అంది వికృతంగా నవ్వుతూ.

'అంతేనంటావా?' అమాయకమైన ప్రశ్న వేశాడు.

'కాకపోయినా ప్రస్తుతం ప్రమాదం లేదులే' వ్యంగ్యంగా అంది కసిగా.

'ఎందుకు అలా నామీద ఇంత విద్వేషం నీ కోసం నీ జడ మీద చీరకు తెచ్చానుయిదిగో!' అంటూ చింకిమూట విప్పబోయాడు.

'నీ వస్తువులు; నువ్వు తెచ్చావని' ముక్కుతో నవ్వింది.

'నీ కెలా తెలుసు' ఆశ్చర్యంగా అన్నాడు.

'ఛీ... నీ సంగతి నాకు తెలీదూ!' మంచి నవ్వులు ఒలికించింది ఆకారం.

ఆ నవ్వును చూసి తెప్పరిల్లకుండా అలాగే వుండిపోయాడు. ఒక అలౌకిక స్థితిలోని అనుభూతి మెదడు నిండిన్ని ఒక మధురభావంలో రాగం పాడింది. శరీరపు అణువణువూ ఏకమై చేరాయి.

ఎదురుగా మల్లెపువ్వులాంటి వస్త్రంతో అనులా. కాంతులు చిమ్ముతున్న ఆమె శరీరం, చీరలోనుండి తొంగిచూస్తున్న ప్రతి అంగ సౌందర్యం. శరీరంలో ఒదిగివున్న లావణ్యప్రవాహం ఆహ్వానం పలుకుతూ కవ్విస్తూ గుండెలను ఉయ్యాలలూగిస్తున్న ఉరోజ వక్షోజాలు తల దిమ్మెక్కిస్తున్న నిశ్చలదృష్టి. ఒంపు కాని అధరాలు ఎర్రని పెదవులు. ముద్దుపెట్టుకొంటున్న మన్మధ మొగ్గలు.

పిచ్చిమూర్తి ఉన్మాదుడయ్యాడు. మూర్తి శరీరం ఉడికింది. వేడెక్కింది రక్తం ప్రకోపించింది. శరీరం తీవ్రమైన కాంక్షకు నరాలు పరవశం పొందాయి. కళ్ళు చీకటి తెరలు క్రమ్మాయి. చేతులు ఏదో కొత్త నమ్మకాన్నిచ్చింది. అతను గబుక్కున అనుల ఆకారాన్ని కౌగిలించుకొన్నాడు. ఆమె హృదయం ఘటిల్లగా గుండెకు హత్తుకున్నాడు. అనుల ఆకారం మూర్తి గాఢ పరిష్వంగంలో కరిగిపోయినట్లనిపించింది. కాని క్షణంలో అనుల ఆకారం మూర్తి కౌగిలిలో లేదు. ఏదో మెత్తని అసహ్యమైన పదార్థం కనబడింది. దానిని దూరంగా విసిరాడు. గోడమీదకు వెళ్తూ ఆకారం ఎగిరి ప్రత్యక్షమైంది. ఆమె కళ్ళు నవ్వుతున్నాయి.

మూర్తి తలవంచుకొన్నాడు. శరీరానికి చెమట పట్టింది. అతను ఆకారంవైపు బాధాపూరిత నయనాలతో చూశాడు. ఆమె తియ్యగా నవ్వింది.

'మూర్తీ! నిజంగా నువ్వెందుకు పిచ్చివాడిలాగా అయ్యావు?'

'నీకోసం అనులా నీకోసమే... యిలా గయ్యా'

'ఛీపో! 'నీ' కాదు 'మా' కాదన్నమాట. అనవసరమైన వస్తువు ఎగురుతూ ఉన్నప్పుడు ఆలోచించకుండా తిన్న తిండి అది కడుపులో లేకపోతే అందాల చెందుతున్నప్పుడు కలిగే స్వర్గం నీకెక్కడిది కాదుకదా! అది నరకానికి మన ప్రథమ పరిచయం ఎలా అయింది? నాకు జ్ఞాపకంలేదు అంటావని అనుకున్నా ఏమిటో తెలుసుకోవాలని వుంది యిప్పుడు' మూర్తి కళ్ళలోకి చూస్తూ అడిగింది.

'ఓ నాకు జ్ఞాపకం వుంది. ఆ రోజు మంత్రం చెప్పేవాడి దగ్గర ఏవో నాలుగు మాటలు నేను, సుదర్శనం వచ్చాం చీకటి పడేవేళ కోటలో రాత్రి పోయింది. ఆ రాత్రి అక్కడే వుండదానికి నిశ్చయించుకొన్నాం. అప్పుడే నువ్వు, సునీతా వున్న మా మునలమ్మ వద్ద ఆ సంధ్యాసమయంలో చంద్రకాంతిపుంజం చీకటిలో వున్న నిన్ను చూశాను, నువ్వు కూడా చూశావు. మన కళ్లు కలిసిందన్నాము. ఆ

రాత్రి అక్కడ జాగరణచేశాం. తెల్లవారింది. ఉదయ భానుని లేలేతకిరణాలు చూస్తున్నాం. ఆ గోల ఎంతో అందంగా వుంది. అప్పుడే మా మనసులన్నీ దగ్గరయింది. నీకేమీ గతిలేనట్టు దీనంగా యేడ్చావు దిక్కుమొక్కు లేదని వాపోయావు నేను నీకు అభయమిచ్చాను. కన్నీళ్లతో నాతో వచ్చేశావు. అదేగా మన మొదటి పరిచయం' తొలినాటి సంఘటనలు స్మృతిలో మెదిలాయి.

'అప్పుడు విచిత్రంగా అదే గోల. అప్పుడూ. మరి తొలినాడు దాన్లో నా పాదాలదగ్గర్ని చూచి ఏమనుకోలేదా?'

'ఏముంది నీకనుపన్నుల్లో నేను మెరుగులని అనుకొన్నాను. నేనూ. ధనంలేని అందంతో తల్లిదండ్రి యిచ్చారు అప్పుడే. జీవితం అనే పదానికి అర్థం అవసరమైంది. నా రౌడీ జీవితంలో అమృతం పట్టించావు. అగమ్యమైన జీవితానికి ఒక గురి లక్ష్యం కల్పించింది నేను మాత్రం ఈ ఉపోద్ఘాతం దేనికి గాని నా జీవితం మారిపోయింది అని అనుకునేవాడిని' ఒక ప్రక్కకు చూసి అన్నాడు.

'నిజం నేనూ కొంతకాలం అయింది తర్వాత అనుకొన్నా నా జీవితం మారిపోయిందని' ఒక చిర హాసంలాంటిది వెలుగిందింది ముఖంలో మాయమైంది.

'ఇంతకీ నన్నెరగా. ప్రేమించావంటావా?'

'ఏం అనుమానమా?' ఆమె వగరగా నవ్వి అన్నాడు.

అమల ఆకారం అనిలిక్ దూరంగా నడుస్తున్నది. కాదు; నడుస్తున్నట్లుంది. ఆకారం పాదాలు నేల మీద ఆనడం లేదు. ఆమె గాలిలో నడుస్తుంది మూర్తి మూర్ఛపడుతున్నాడు.

'అహా! లేదు ఇక అన్నట్టు.. మంద స్వరం ఏటి ఎలావుందో?' మూర్తిని ప్రక్క చూపులు చూస్తూ అడిగింది.

మూర్తి తలో పిసుకుతుంది. కళ్ళల్లో కోరం రేగింది నిర్వ్యాజంతో నేచెకలిచింది హృదయంలో విషం తీరింది.

'నీకు నవరాగం' తీక్ష్ణంగా చూస్తూ, పాపంగా అన్నాడు.

'నానీ మా వివాహంలో' ఆకారం ముఖంలో నవ్వు తొణికిసలాడింది.

'అదే. నీకు నవరాగం' ప్రతిపదాన్ని నొక్కుతూ అన్నాడు.

'నా మిత్రుడవేగా?!' ఆశ్చర్యంలాంటి ఆర్ద్రతతో అంది.

'ఏం.. ?... నీకు. మాత్రం కాదా?' మూర్ఖంగా వూగాలు ఎక్కడికి తిరిగొంటున్నావు కళ్ళు పులకించాయి.

'నాకు మిత్రుడేంకర్త ' అమల ఆకారం భయాలు నవ్వింది. ఏరులు ఏరులుగా నవ్వింది కవ్వించి నట్లు నవ్వింది. హృదయంలో చురుక్కుపెట్టే కేకలు నవ్వింది.

మూర్తి రక్తం సముద్రప్రవాహంలా పొంగింది కళ్ళు మూసుకుపోతున్నాయి. గొంతు విప్పారింది పెదాలు స్పందించాయి.

'అ మ.. లా. ' గొంతు మరోకరంతో ధ్వనించింది. మూర్తి ప్రకృతి గాఢంచింది. సృష్టి ప్రపంచంలోని ప్రాణులు తల్లిక్రింద లేచాయి. రోదనతో ఘోషించాయి. భయానకమైన విశ్వప్రకృతి నిర్వ్యాజంగా పెనుగాలి విడిచింది అలలు రాలుతున్న శిలం ఏటికెరటాల్లో అలలు కదిలినట్లు ఎండుటాకులు ఫెళ ఫెళమన్న చప్పుడు.

'అయితే. నిజమేనన్నమాట. వాడు చెప్పిన మాటలు నిజ్జాలన్నమాట. ఆహా! ధైర్యంగా చేసిన ఘనకార్యాన్ని వెల్లడిస్తున్నావా నందిని! ఆడజాతికి కళంకం తెచ్చావు '

'ఎట్లా కళంకం!' నవ్వుతూ అంది.

'ఇంకోడితో నా ధనం ఏమవుతుంది?' కసిగా అన్నాడు.

'కాముకీ. పరిభాష అవుతుంది కాకపోతే నువ్వు అలిసేవ్. ఎందుకో అదే అవుతుంది అంతేగా' ముసిముసి నవ్వులు నవ్వింది. నవ్వుతుంటే ఆమె రొమ్ములు రేస్తున్నాయి.

అగ్నిపర్వతం ప్రజ్వరిల్లింది. సముద్రం అవధి అతిక్రమించింది. కళ్ళలో రక్తం కారింది. ఆకాశం చిరిగింది. భూమి బ్రద్దలైంది.

'మగవాణ్ణి విలాసంగా చేసే కాని. నిన్ను.. నిన్ను ముక్కలు చేయడంగురించి ఆలోచిస్తున్నా. నీ రూపాన్ని కళ్ళముందుంచుకు విస్తుపోతున్నా అన్నా! ఇంకెం చేయాలి?' మూర్తి చలించి పోయాడు అమల ఆకారాన్ని పట్టుకోబోయాడు. ఎలా సాధ్యం! ఆకారం నవ్వుమాత్రం ఎగతాళిగా ధ్వనించింది.

'వాడు లేడూ! సుదర్శనంగారు. నాదిరక్తం ప్రోగాల్చి నన్నెన్నో కుతూహలం చేశాడు. వాడి

కుంకెడు రంధ్రాలు చేసి, నీరుపుంచెక్కి, అవయవాలు చిత్రవధ చేసి, మృత్యుకుహరంలో పెట్టి 'స్నేహానికి ప్రేమకి ప్రతిబింబాలు' అని ప్రాణిష్టం దాల్చింది ధరేసుంటేది. ప్రచండంగా వుంటేది అట్టహాసో అట్టహాసో ' అంతులేని నవ్వు, అర్థంకాని నవ్వు, అతిక్రూరలాంటి నవ్వు వక్షణంలో రూపాంతరమైంది.

మనిక చుక్కలు మబ్బుముసుగుల్లో దాక్కున్నాయి చీకటిపలోకున్న వృక్షం మసలించు కొంది. మాతృగర్భంలోనుంచి లోకంలోకి రానున్న శిశువు మాణించిన ఆలోచనా తంతువు తెగింది మెరుపృతిగ జరిగింది కన్నీళ్ళకు ఆనకట్ట కట్టబడింది హృదయాం తరాంతరంగం ఘరించింది

నూరి నవ్వుతున్నాడు అది పిచ్చినవ్వు అనుకొంటే నూరి గుండెగాడు మంచివాడు అను కొంటే పిచ్చినవ్వు నూరి తూర్పుదిక్కు నడుస్తున్నాడు రాతిపిల్లగులాంటి చీకటిలో మరో మొగ్గలాంటి అమల అతన్ని వెంబడిస్తూ వుంది. రాతిగోపృగ్లోని చుక్క పిచ్చిగా నవ్వింది ప్రకృతి మానందార్చింది మళ్ళీ చెట్టు దాటారు కొంతదూరం వెళ్ళాక —

'నీకోమాట చెప్పాలని వుంది!' అంది అమల గొంతుక

సమాధానంగా అతని మైన నవ్వు అర్థంకాని నవ్వు పిచ్చినవ్వు

'నువ్వు నన్ను ప్రేమించావనకున్నావు. మొట్ట మొదటిరోజుల్లో అంతేననుకొన్నాను కర్మాకి కామిం చావు ఆగిలేలింది అంతే కొన్ని రంగురంగుల పువ్వుల ప్రియాసెలవిచూడా తెలిసింది. నేను మోహం మొత్తాను. నీలో మార్పు గమనించాను నేను ప్రకృతికి అతీతురా ల్నేం కాదు, నా రక్తానికి సమాధానం చెప్పకోడం నా చేతకాలేదు నా తృష్ణను అర్పుకోలేక పోయాను నాయకనున్నను బంధించలేకపోయాను కాబట్టే సుదర్శ నాన్ని వరించాను, కోరాను, కాంక్షించాను ఇదంతా నువ్వు లేనప్పుడే జరిగింది కాని. ఏం జరిగిందో తెలుసా? లోకం అనుకొన్నదానికి వ్యతి రేకంగా జరిగింది. ఊహించనంత విపరీతంగా జరి గింది సుదర్శనం నీ నిజమైన స్నేహితుడు హృద యంలో ఆలోచించే మగాడు నన్ను నిరాకరించాడు ఆశ్చర్యపడుతున్నావా? నిజంగా నిరాకరించాడు కాని. ప్రేమించాను పోదరిగా ప్రేమించాడు సోదరిగా ప్రేమించాడు చందమామలాంటి మన స్తత్వం మరింపలేక, నిజానిజాలు తెలుసుకోలేక, మనస్సులో కుళ్ళు గ్రహించలేని లోకం గోడుని, అమానుషంగా, మూర్ఖంగా, దారుణంగా సుమ్మళ్ళి చంపావు రత్నాన్ని జారవిడుచుకొన్నావు' కంఠం ఆగిపోయింది.

రెల్లుగడ్డి ముట్టుల్ని పట్టుకొని నీటి నిశ్శబ్దమును, కప్పల అరపులను పరిశీలిస్తూ పెనుభూతం చూస్తున్న నూరి చివరిమాటల్ని వినగానే స్తంభించిపోయాడు. దిగ్భ్రాంతుడయ్యాడు మంచు పర్వతంలాంటి కఠిన హృదయానికి అమల మాటల వేడికిగిలి కరిగిపోయింది. మనస్సుకు అర్థంకాని కాని సమాధానం స్ఫురించింది. ఆకాశం ప్రశాంతమైంది ఒంటరి నక్షత్రాల్లోని చుక్క పేలవగా చూసింది

నూరి చేతిలోని రెల్లుగడ్డి పట్టు తప్పిపోయింది. తల క్రిందుగా జారిపోయాడు ధన్ మని మోతతో నామ కొమ్మ విరిగింది గట్టు ప్రవాహాన్నుండి ఏటిగర్భం లోనికి నుంచితంగా తప్పిపోయాడు. వలయాకారంగా నీటి తరంగాలు వ్యాపించి అలసి నిద్రపోయాయి.

దిక్కించిన వృక్షం రాలిపోయింది ఆలోచనా తంతువు అతుక్కుంది మొరపృతిగ కలిగింది ఏకో ప్రాణి గోల చేసింది హృదయం కకచందించి జల స్నానం చేసింది

తీతువుపిట్ట వికృతంగా కూసింది.

చుక్క రాలింది

ఎక్కడో సుదూరంగా కోడికూసింది.

ఒక్కసారి ప్రకృతి ఆహ్లాదంగా కోలాహలం చేసింది.

రాత్రి కొంత కన్ను మలుగుకొంటూనే ప్రయా ణం చేస్తోంది

తూర్పు సూర్యన్ని ప్రసవించబోతుంది.

రామాయణ కల్పవృక్షము : విరాధవధ

శ్రీ కేశవరపు వేంకటరామకోటిశాస్త్రి

శ్రీమద్రామాయణమున ప్రసక్తములైన చిన్న కథలలో విరాధుని దొకటి. రాముడు వీనిని చంపినాడు చంపలేదు చచ్చునట్లుగా చేసినాడు ఆ చేయుటయు విరాధునిమాట చొప్పున ఇది చిత్రముగానున్నది అనగా విరాధుడు తనను చంపరాని విధి చుని రామునితో చెప్పినాడన్నమాట. ఇట్టిమాటలవలన విరాధుడు రాముని కోరి దానికై నిరీక్షించుచున్నాడన్నమాట ఈవిరాధుని శీలలక్షణమే చదువరులకు గమ్యముగా నున్నది వాల్మీకి వ్రాసినాడు "స్వర్గం విరాధేన హి మృత్యు రాత్మనః ప్రసహ్యరామేణ యథార్థమీప్సితః నివేదితః కాననచారిణా స్వయం న మే వధశ్శస్త్రకృతో భవేదితి" రామాయణమును తెనుగున చాలమంది వ్రాసిరి ఊరక కథ వ్రాయుట కేమి? ఎవరైనను వ్రాయవచ్చును. కథాగత శీలలక్షణములను గుర్తించి వ్రాయుట నిశిత పరిశీలనాదక్షము, ధీనిశితముగలవాడు చేయగలిగినది. విరాధవధ విన్యాసమున శీలమొక్క విరాధుని శీలలక్షణము ప్రస్ఫుటమైన తీర్పన్ని చేకము పూర్ణాకృతినంది వల్ల గాదు రాముడు, లక్ష్మణుడు, సీత వీరు ముగ్గురును విరాధోపాఖ్యానముతో సంబంధముకలవారు వారివారి శీలలక్షణములును అచట సముచితముగా చూపబడవలయును భాస్కర రామాయణమున ఈ ఘట్టము ఇరువది నాలుగు గద్యపద్యములలో ముగిసినది. భాస్కరునకు కథాగతములైనట్టి పాత్రముల శీలలక్షణములను స్పష్టముగా దర్శించుశక్తి లేదు వాల్మీకి రాముడు విరాధుని గంపినట్లుగా వ్రాసినాడు గనుక భాస్కరుడును వ్రాసెను అసలు రామాయణము వాల్మీకియు స్వయము దర్శించి అది ఫలానా అన్న నిష్కర్షతో వ్రాసినవాడు కాదు భాస్కరుడు

వాల్మీకి రామాయణమునకు భాష్యముగా వచ్చిన శ్రీమద్రామాయణ కల్పవృక్షమున పూర్వరామాయణములలో లేని వైశిష్ట్యమొకడు ఎడతెగక స్ఫుటముగా నున్నది. ఈ విరాధవధ ఈ కల్పవృక్షమున యాభై ఆరు గద్యపద్యములలో నిర్వహింపబడినది దీనికి ముందు ఎనిమిది గద్య పద్యములతో పూర్వ రంగము నిర్మింపబడినది. ఈ పూర్వ రంగ కల్పన కేవలము విశ్వనాథోపజ్ఞము ఏ తద్రంగముగా నటుడు హేతువు రాముని శీలలక్షణములోని వైచిత్రి రాముని శీలలక్షణము స్వరూపమేమి? ఏతత్స్వరూపము సర్వమును ఇట సమీక్షింపక ప్రధానాంశములను చెప్పెదను అందు హాస్యశీలత మొదటిది బుషులన్న మెత్తని తలపు రెండవది అన్నింటికిని మూలమైనది గర్వాతిశయ వివేకముతోడి ఆత్మజ్ఞత్వము ఈ యీ గుణములు రాముని యందు దీకల్పవృక్షమున తత్తత్ర నిక్షిప్తములు బాలకాండమున శ్రీరాము సోదరుల విద్యాభ్యాసంగముతో పూర్తియగు అవతార ఖండాంతమునకు రాముడు హాస్యాదృష్టి శీలి యని కవి తోనాగా నిష్కర్షచేసెను అయోధ్యాకాండ ప్రసాద ఖండమున యమునానదిని దాటిన తరువాత శ్రీరాముని నిగూఢమైన నవ్వేటను చూచి సీతాలక్ష్మణులు "ప్రకృతితో నొకడై పసివానివోలె కన్పడు, ఘనమౌ మనుష్యకృతి నాగరబంధము లూడ్చినట్లుగ" అని అనుకొనినటుగా చెప్పి రాముని హాస్యశీల ఆరణ్యమునకు వచ్చినతరువాత మరియు నధికమైనట్లుగా చూపించినాడు కల్పవృక్షకర్త తరువాతి ఆరణ్యకాండమున మారీచునిచే రామునిలోనున్న లోపము హాస్యశీలతయే అనిపించును—ఈ రాముని హాస్యశీలము విశ్వనాథ ఇంతగా అద్భుతముగా స్పష్టము చేసినాడని చెప్పుట యేలయనగా రాముని శీలలక్షణ సంబంధి హాస్యమే ఈ విరాధవధకు పూర్వరంగమును సముచితముగా నిర్మించినదని చెప్పుటకు అనగా విశ్వనాథ రాముని ఆ శీలలక్షణము నచట పైకి తెచ్చినాడన్న మాట.

అసలు విరాధవధకు మొదటిది వాడు సీతను పట్టుకొనుట. అడవిలో సాధారణముగా లక్ష్మణుడు ముందు నడచును. వెనుకగా రాముడు. సీత మధ్యలోనుండి నడచును ముగ్గురును దాదాపు వెంటవెంటగా నడతురు. రామలక్ష్మణు లంత దగరగా నున్నపుడు విరాధుడు సీతను పట్టుకొనుటకు వీలులేదు వీలులేనిదగా వీలు

లేదనికాదు గాని, వాడు సీతమీదికి దమ్ముకొప్పుకు వాలకముచేయుచుండెనను ప్రశ్న వచ్చును. రంగనాథుడు వ్రాసినాడు. గరుడుడు కాలనాగమును బలిమి పొడిచి మింటి కెగసిపోవునట్లుగా విరాధుడు సీత నెత్తికొని మింటి కెగసినాడని—అతి వేగ వివశము భక్కున డీ మ్రొత్తు టూహాయును చేయలేదు "గదిసి జానకిఁబట్టి క్రిధముగ నంకఁదాల్చి" నా డనినాడు. ఈ కల్పనము చ సీతను విరాధుడు ఎట్టకొను పము గ ముఖకు ర ఘ ంతుల్యులు లిరావుగాడు సీతకు కొంత దూరముగా పోయిరి. ఊరక సీతను దూరముగా వదలి వాగు పోదు అ ఆ రి పోవుట చమత్కారముగా కల్పింపబడినది. రాముని జీవ లక్షణ గాధారముగా కల్పింపబడినది. దండకారణ్యమున వాగు ముగులను పోవుచున్నారు. దూరముగా సమీపమున చెలం వేదో ఉన్నట్లు తోచినది. సీత నమునకేక కొంతిసేపు పేద తీర్చుకొనవలయును. నను కొన్నది. అనుకొన్న తిరువాతి—

"చెలువు కోసుక విశ్రమించవను కాద
యనిన జానకి రాముడు ఆయోధ్య
వదలి విశ్రాంతికొరకయి వచ్చినాడ
అనిన జానకి యటుగలదా యటంచు"

"అవున అయోధ్యలోఁ దెలుపి
యుంటని యుంటని చెప్పకా ! ధరా
ధవుడు సన్నసైక తీనిదకు
దైవతలోకము బిట్టరైన రా
ఘవుని వనంబుపోక కథకటి
విరంతిము గ్రుక్కుతిలి అ
న్న వదలినటి చెప్పులయినన్
బిఱతమ్ముడు కొల్వ డప్పరిన్"

ఇది సీతారాముల సంభాషణము. 'చెలువు కోసుక విశ్రమించవము కాదా' యనిన జానకి మాటలోని మర్మ మదట కొంచెముసేపు పేద తీర్చుకొనవలయును. నే వలసిపోయినాను అని. ఆయోధ్య వదలి విశ్రాంతికొరకయి వచ్చినాని యని రాముడనుట చమత్కార గర్భము, చిన్నదెప్పిపొడుపు అది పుట్టెదని ఎప్పుడు తెలియుటవగా అయోధ్యాకాండమున రాముడు సీతను నీ తరగాన్యము రావద్దనుట—అప్పు వచ్చెదననుటగా జాగిన అటటి సంభాషణము స్మృతిలో నున్నపుడు. "నైదేహియున్ నీ వెంటం బడిరాక నీకు బహువారల వనంబులకు నేన్ నీ వెంటనె వచ్చెదన్" అన్నది సీత

"ఏ నరులేగు మార్గమున నీ పదులాను (నాకు) దాగ తప్పదు" అనినాడు రాముడు. "వినా వినాడి దమ నాకు నెత్వగయని కలిగినంగడు. పొనయుఁ గణుగు నీవు" అన్నది సీత. అప్పుడా అనుట నిజమే. నీతో నున్నచో నాకు బాధేమి. అదే సుఖము అని అప్పుడన్న సీతమాటలోని పరమార్థము నేడు తీరా అడవిలో నడచుట ప్రారంభమైనాగా సీతకు కొంచెము క్రమ్ముమునిపించినది. అందు కన్నది చెలువుకోద్దున విశ్రమించవము కాద అని హాస్యముతో రాముడు దానిని పొగడి చమత్కరించినాడు. ఆ చమత్కారమును సీత మరొక వైపుగా త్రిప్పినది "అవును అయోధ్యలో తెలిపియుంటని యుంటని చెప్పకా అన్న వదలినటి చెప్పులయినన్ పిన్నతమ్ముడు కొల్వ డప్పరిన్" సీత ఇట్లుగా త్రిప్పుట నిజమునకు భరతుని పై తినకట్టి యభిప్రాయమునకో కాదు. ఊరక రాముడు మాటకు మాటగా ఏదో మాటాడవలయునని మాత్రమే. సీత అంతర్యము రామునకు తెలియదా! బాగుగా తెలియును. కాని తదంతర్యమును గుర్తించినానని పై యప్పుమునకు కోపము వచ్చిన దాడుచలె నరోష్టము. అందువలన రాముడు మాటాడలేక నడచుచుండెను. సీతకు రాముడు మాట్లాడుట కోరవలయును. రామునకు కోపము వచ్చినట్లుగానున్నది. తానే కల్పించుకొని మాటాడవలయును

"మనము మగలం తీగము త్రో
క్కు న జడగఁ గాని పిచుఁ గేపల మిది త్రో
వన విలుకేదు చేయునను
కొనినది కన్పించ దదాకోఁ రయోకోన్"

"ఆ రామునకు నెంతయున్ మగులం
కొన్నంగాదటే ఘోరకాం
తారంబుగా పతితోడ నమ్ము
టనినన్ బ్రాతీజ గర్యంబులు
ద్వార రానైనది ధన్తపి మగలం శేయన్నకా
రఘురాత్తింపకుం
బారంభింమ శిరః ప్రకంపముగ
ముందై యుగ మారించునన్"

ఎంత నేపటికి చెలువ్రం దరికి మనము మార్గము తప్పలేదుగదా! ఈయడవిలో నెంతసేపని యిట్లు నడచుటకి—ఇది సీత తాత్పర్యము. దానికిదో రాముడు సమాధానము చెప్పవలయును. చెప్పనిదో—చెప్పక

లభయుండనీయక సీత అల్లినది. రాముడు బదులు మాటాడ
లేదు ఆ మాటాడుటలో నున్నది చమత్కారము.
సీత మహారాణిగా నన్నది మనకు నుగుణ
శీలను ప్రత్యక్షముగా కనిపించుచున్నది.
సౌహార్ద్రప్రవృత్తిలో రాముడు ఆ సీతయన్నదాని
లోని మగలు శబ్దమును విడిగా గ్రహించి తదరమును
పైకెలిగి దానిని జానకిమీదికి విసరినాడు ఆమె
అంతకుముందు అయోధ్యలో మాత్రమే విశ్రాంతి
యున్నదా అన్నటుగా ధర్మాంపు బుద్ధ్యా రాసైనది.
ధర్మపై మగటిలేదన్నది ఆమె ఈ మాటను చమ
త్కారగర్భముగా గడుసరిమాటగా అన్నది. రాముడా
చమత్కారమును గ్రహించినవాడు కనుక తోమునుండి
విస్ఫుట కోపాభిమాన వ్యాపారము పెల్లగా, ఆరంభించు
శిరః ప్రకంపముగా సీతను విముకగా చేసి ముందుగా
నడచినాడు త్రిభువన కించిద్భుభాభిరామ వ్యాపారా
జానకి వెనుకనై సాగినడచినది— వారు తటాకము తీరము
చేరుకొన్నాగా లక్ష్మణుడు కంటకొగ్యముకైన తొలిట
ముందు సౌగాగ్యదవాస్థానము చేసినాడు. కాని
రాముడు ఇంకకొంచెము దూరముగా పోయి నిలబడి
నాడు సీత అక్కడే వెనుకగా నిలబడినది. లక్ష్మణుడ
కమీయము తోడుక తను తటాకమునోనికి దిగినాడు
రాముడు దూరముగా సీతవైపు చూడుచు నిలబడ
లేదు. విముఖుడై నిలబడెను. వెనుదిరిగి తనను పీడు
చేపోవని సీత అక్కడే నిలబడినది. విముఖుడైన
రాముడు శిష్యగా అడుగులు ముంగుకు
వేయుచుండెను ఈ సమయమున విరాధుడు సీతను
పట్టుకొనెను రాముడు సీతవైపు మ మటలేదని
ముంగుకడుగులు వేయుచున్నాడని, ఎట్లు తెలియ
వచ్చినదనగా — వర ధుని వికటాట్ట హాసమునకు "విము
ఖుండైన స్వామి జానకీదవన్ వీక్షించె" నన్న ఎన్నయ్య
వలన — వర ధుడు సీతను పట్టుకొనుటకు భార్య
రంగమున రాముని సౌహార్ద్రశీలము ఆధారము చేసి సీత
నుండి రాముని దూరము చేయుటలో ఈ వ్యాసము న
విందట వేగబడిన ప్రశ్నకు సమాధానము తా
పోవుటలో రాముడు చురోక రవాస్థ మున్నది రాముడు
వెంటి లేనపుడే సీతకు కష్టము వచ్చునుగాని దగరగా
నున్నపుడురాదు రావణుడు సీత నపహరించినది
ం ముడు లేనిపిదపమే దూరముగా పోయిన తరువాత
కాక నుడుడు సీతను వేధించినదియు రాముడు
సమీపమున నున్నను నిద్రించుచున్నపుడు జాగృతుడు
దూరమున నున్నను నిద్రితుడు ప్రత్యక్షమున్నను భర్త
లేనట్టిదే మరియును ఈ మాసింటి యందు కొక
విశేష మున్నది. లేడివెంటబడి రాముడు దూరముగా
పోవుటకు సీతయే హేతువు కాకముదే వంతగా సీతను
అనుటకు 'కావట్టులు మాగినా బతికి విద్రాధంగమా'
నని కొన్నుకొన్న సీతయే హేతువు ఇపుడు విరాధుడు
పట్టుకొనుటకు పిలుగా రాముడు దూరము పోవుటకు
మాటకు మాటగా చమత్కరించిన సీతయే హేతువు—
కృత్రిమముల విరాగానికైన పూర్వరంగ మింతగా
భాగసంభోగము దక్కిన నుత్యంతము సహజముగా
దాంపత్య అతి అల్పంగా చిరస్థాయిగా ఉండుట గాని శీల
లక్షణసంబంధి సౌహార్ద్రశీలత—సీతారామ చారమన్నయ—
పరస్పర మూర్తి స్తాపాదకములుగా పూర్వరంగము నిర్వ
హింపబడినది. కృష్ణంగ్ర సగ్వస్వ భారతియైన మహాకవి
కోగ్యవిరాజ్య శిల్ప మటువండును

ఇదుం వింకొక విశేషము చెప్పవలయును
రాముడు దగరగా నున్నపుడు విరాధుడు సీతను పట్టు
కొన్నతో రాముడూరకుండునా అన్న ప్రశ్న వచ్చునని
రాముడుదూరముగా నున్నటు కల్పించబడినట్లు చెప్పవా
గదా!—వెనుదిరిగి సీతను పట్టుకొన్న విరాధునిమీది
చూచి రాముడు వెంటనే విషాదపరాత లక్ష్మణునితో
ఏమేమి అనుచూ భావ్యపత్యాకు లేకున్నాడైనట్లు ప్ర
యట నాడన్నదా! అను సంశేహము కొంచెరకు రావ
చ్చును. "తిరణీకులులు విడిచి మాచుచుండి విన్వరహాం
దిరి సీత పొంగుచున్న చేటునరప" అని ప్రాయబడినది
అనగా దానిమాగి వాగరణ్యము ప్రవేశించిన తరు
వాత కలిపించిన మొదటి గ ముడు విరాధుడు వాని
చూక గము వాని వేషమూ— వ విహారం కొరము రామ
లక్ష్మణులను భితాము గొల్పవట్లగా నున్నవి కొట
కొగులను చిన్నతనమున చూచలేదా! సంహరింప
లేదా! అని మనమున్నను ఇప్పుడు సీత చేయి పొందు
చున్నది అయినా కెండా పసిగా రక్షించుటకు
వెంటదూగటచూ, ఒక్కొన కాలు నిలుకద్రొక్కు కొన
లేక గాపుకోలు వ్చేంచు ఏకస్పటయము రెండును లోక
మున మున్నవి పైగా విరాధుని సీతపట్టుకొనుట కూడా
త్వంభరము దానిలలు నిక్ష్పత వెంట నీ విరాధుని
మీద పడితలయున్న ఊహాగనీయ నిశ్చిత ఇంకను
విరాధు పెదుపుడుండిగాక ఎహెచ్చు పట్టుకొని వారితో
గూక లకు దిగినాడు. ఆ మాటలలో వాడు కొంచెము
సరికొన్నభావుడుగా మన్నాడు. రాముడువిరాధ కాని

నుండి సీతను విడిపించుకొనుట ఒక తోవ. ఆ కవ వధ యందులో రాముడు తన యీ రెండు పోకడలైన శైశవ ప్రకృతి వదల్చుటయు, తాను వదల్చవలసిన మాట విని సీత అరణ్యమునకు రాకుండినచో రాలేందని దన్న భావము వదల్చుటయు అవసరములైనవి కొన్ని.

ఇక విరాధుడు, వాని యొుదంతము చిత్రమైనది ప్రతిక్రియాంశగ శస్త్రాని పెటబడిగాని వాడు మరణిం పడు, అదియును రాముని చేత ఇదంతయు వానిని శపించిన కుబేరుడు తనకు ప్రసన్నుడై ప్రసాదించిన శాపావసాన విధానము. దీని యొక్క విరాధుడున్నది ఉన్న యీటు తెలియును వాల్మీకి రామాయణము చదివిన తెలియును "తపసా పుత్రుడ వ్యాఘ్రము! ర క్షహోఽహం జవేక్షతే, శక్త్రిగ యూధి విరేతం రాక్షసం విఖ్యాతహో" అని రాము డడగాను "జహాఁహిద్యే పుత్రుడ వ్యాఘ్రము! శ(ర్మ)గల్గ బలేనవై మయా తు పూర్వం త్వం మహాన్ జ్ఞాతః

త్వం "దిత్ మహా ప్రదగోందు మహాభాగా లక్ష్మణ గాత్ర మహా బాహో: అపి శాపాదహం ఘోరం ప్రవిష్ట రాక్షసీం తనుమ్, తుంబురు ర్నామ గంధర్వ శ్శప్తో వై(శ)వణేన హ ప్రసాద్యమానశ్చ మయా సోఽబ్రవీ న్మాం మహాయశాః, యదా దాశరథీ రామస్త్వాం వధిష్యతి సంయుగే తదా ప్రకృతి మాపన్నో భవాం స్స్వర్గం గమిష్యతి" ఇతి స్థిరమా తనపూర్వజన్మవృత్తాం తమును విరాధుడు చెప్పెనాడు విరాధుని ఆరయోకటి వాల్మీకి రామాయణమును విశేషముగా పరిశీలించినచో తెలియును. ఆ యొుకటి విరాధునకుండినచో గమ దీక్షితుడు చాలుడు గాని కాయ త్రివృత్తము దొల్లింత మన గాని వానంత తెలివిగా మాట్లాడినట్లు గా వాల్మీకి వ్రాయుట చూసుగా అంతకుపూర్వము వానితో పోరాడిన వా రెవ్వరును గోయ్యి త్రవ్వి పాతిపెట్టి నూనా చేయలేరు. ఆ యొుహా రామునకు వచ్చినది. విరాధు నకు శాపావసానము ఎన్ని మెుదలగా యని ప్రాణములు తేచిన గ్రన్థిని. విరాధుని జీవసంస్కృతిలోని ఆ వనిశ్చ యము లిఖ్యా బాధ పలుకొనెను ఆ స్ఫూర్తితో విరాధుని పాత్రను కల్పవృక్షమున చిత్రించెను. శాపావసాన విధము మొగకలోగలవాడు, దానికై నిరీక్షించువాడు, ఏన వాని ప్రవృత్తి యొుండును! దానిని ఊహించు టకు మహాప్రతిభ కావలయును ఆ యొుహా చేసినప్పుడు వాని పైశాచిక గేయాన్వర్యముల కది భిన్నముగా నుండె రగు ఉన్నచో ఆత్మ పటుతని దేహమును వదలి పట్టుకను. అనగా విరాధునికి (వ్రాయువానికి) వాని ఆత్మౌన్వర్యము, దేహాన్వర్యము రెండును ముఖ్యము కొనన్న

మాట. విరాధుని దివ్య(ప్రవృ)త్తియు రాక్షస తెజముగా ఒనిపించును గంధర్వత్వ భావము స్వప్రతిపత్తముండి వారికోలేదన్నటు గా మందెగలయును. అట్లు గా నిర్వహింపబడినప్పుడే కొన్ని పద్యములు రచింపబడుచున్నవి.

> "మీ జేజేలకును! మీరలున్ ద్విజులె
> కా! మీ నాదుధేయంబు లె
> క్లిగివించుము! శూద్రవర్ణమును
> దానెన్ నేను మీ గిటేరం
> చా దింకెవ్వ జేయుంగరానిపను
> ఏ అన్నంబు నేమూ? తూ
> ర్వ్యాగుల్ శూద్రజనుల్ భుజింపు
> రటంచే ఎర్గ్యంత పొద్దెననన్"

విరాధుడు ఆ తులక్షణములతో తన బలపరాక్రమములు చెప్పి వారిని తెగించి గిరికన్నకూటా లర్చ కొ అనుట చాల చిత్రముగా నున్నది. వాడు శూద్ర మాంసమును వాడడు. శూద్రజనుడు కాడు కాడు. రాక్షసాకృతి నున్నవాడెన్నడుగా నూటాదు? హోవ్య పోషకమై వాని వికటత్వమును స్థాపించుచున్నది మరియు నది వానిగంధర్వత్వ భావమునకు సమున్నమగా గూడనున్నది—శాపావసాన మెుగకలో నున్నవాడు దానికొరకై వేచియుండును అంగుకలవ వాడెవరి మీదను పోయినను వారిగాను పూర్వని ముందుగా విచారించును. తన శాపమోక్షమును ప్రసాదించు రాము డెప్పుడైనను రావచ్చును రాముడు క్షత్రియుడు అనగా ద్విజుడు ఆ కులమువాడై ఆ వేగతో నున్నవాడు తనకు శాపమోక్షము ననుగ్రహించువాడు కావచ్చును అందుకై విరాధుడు ముందుగా విచారించును శూద్రమాంసమును తాను ముట్టకపోవుటను చెప్పుట ఎగురయిన తన్కు ఫలారా అని తెలియుటకు గాదు విగంతరము ద్విజ మాంసము తినుచుండును. ఈ జేల కారాగు! కావచ్చును ముందెట్లు గా విచారించి తనకు శాపమోక్ష ప్రసాదాయి కానివానిని తినుచుండవచ్చును. రాముడు విరాధుని ప్రశ్నలకు సమాధానముగా తన యొుదంతము చెప్పిన తరువాత "నాకెను కదలి మీ దారిని మీరు పొందు తిన్నదిమాబడి యుడుగ వచ్చితినని చెప్పుచున్నావు మియ్యు దంపితినుట యొుంగులకు!" అనినాడు విరాధుడు. విరాధుడు శాపావసాన మెరిగి దనికై వేచి యున్నవాడు కనుక ఆ మాట యనినాడు. రాము లక్ష్మణులను దంచి తినవలయునని వానికి లేదు. తాను వారిచేత చంపబడవలయునని యున్నది ఇది ఆత్మ నర్త్యము. పైకి వికటముగా ఆ తుచ్ఛునకు కొరుకుడు దైన పడుగలె "ఆకెంను కదలి మీదారి పొందు— మియ్య దంపితినను" అని వా కేకూలికగు పనివాడు.

విరాధుడనబడిన గంధర్వత్వ భావము కలిగి పైశాచిక దేహముతోడి ప్రవృత్తి చెరపుట విశ్వనాథ బహుచమత్కారముగా నిరూపించినారు. లక్ష్మణుడు క్రుద్ధుడయి రాముడు స్వపరిచయము చెప్పక మునుపు విరాధుని నీ వెవ్వడవురా! అని గదించినపుడు "విరాధుడు అంతి వికటాట్టముగా నగి మీరెవ్వ రెంగుటకును పోవుచుంటిరని తొల్తను తెలుపుడు, మీరు చెప్పిన పిదపనేను, నన్నెరుగ జెప్పెద" అనుటకూడ విరాధుడు తన శాపావసాన మెరిగి విచారించుచుండుటను చూపించుచున్నది. రామలక్ష్మణుల మని రాముడు చెప్పినప్పటినుండియు వాడు సంతోషించుచునే యున్నాడాత్మలో. సీతను వదలి మీదారిని మీరు పొండనుటలో విరాధుని అంతర్యమదియే. వారిర్వురును సీతను వదలిపోగా సీతకొరకై తనను దంపుదురు తనకు కావలసినదదే అది. అందువల్లనే రాముడు క్రోధములో "బలవంతా సీతవదలి నీవలయు పొమ్ము" అనినపుడు—రాముని క్రోధము విరాధుని ఆత్మలో సంతోషము కలిగించుచున్నది. ఆ యాత్మలోని సంతోషము దేహధర్మమును మార్గమున వికటముగా వ్యక్తీకరింపబడుచున్నది. "అనిన విరాధుడు నవ్వి మీరు నన్ను జంపెదరంటిరి గదా! సీత వదలిన యేటికి జంపెదరు?" ఇది విరాధుని మాటలు సీతను వదలినచో నిజమునకు వారు విరాధుని దంపరు. కాని చంపుట వానికి కావలయును. అది అతని వచనములో నియాంతర్యము. కావలసిన దానిని కావలసినట్లుగా స్పష్టముగా చెప్పుటకు రాక్షస దేహాభిమానము అడ్డు వచ్చును. వచ్చినది. అందువలననే ఆ విరాధుని వాక్యము మూర్ఖపుమాటగా నున్నది. ఆ ముదనివాడు "మాస్థలంబు మీ వృక్షదుర్గారణ్యం"బని పాత్రోచిత లక్షణమును పట్టుకొనినపుడే అట్లుగా వ్రాయుట సంభవించును. పూర్వజన్మ సహజమైన గంధర్వత్వమును స్మృతిలో నుంచుకొని, తాత్కాలికమైన పైశాచిక దేహముతోడి మనుగడతో, తద్దేహమును వదలించుకొను యత్నమున వ్యగ్రుడైన జీవి విరాధుడైన పురుషుడు తల్లక్షణము సూచింపబడి తగు స్థితిప్రతిపాదకముగా సర్వ రచనయు చేయబడిన దీ కల్పవృక్షమున. ఆ సకల శ్రీమద్రామాయణమునందలి సర్వవిషయముల లక్షణము భాష్యము చేయబడి శ్రీమద్రామాయణ కల్పవృక్షమైనది.

విరాధుని లక్షణ మిదియని రామాయణ కల్పవృక్షమున చెప్పబడలేదు. లేదనగా లేదని గాదు. చమత్కారముగా నున్నది. ధ్వన్యర్థవ్యంగ్యముగ నున్నది. ఏతద్రచనలో నున్నది. విరాధునకు శస్త్రాస్త్రములతో చావదని తెలియును. తాను క్రిందయుండగానే పూడ్చిపెట్టబడవలయును విధానము రాముడని తెలిసికొనగనే విరాధుడు తనయొక్క విషయము చెప్పవచ్చును గదా! చెప్పలేదేమి? శ్రీరాముడు "ఇదిగో చావడు గోతి త్రవ్వు" మని లక్ష్మణునితో ననిన తరువాత "శ్రీరామా! మంచియుపాయము చేసితివయ్యా" అని వానిదేమి! ఆత్మజ్ఞత్వమునకును దేహభావ కలితపు మలిన సనలకును భేదముండుటచే యున్నది. విరాధునకు తెలిసి రాముడీమాట అన్న తరువాత కలిగినదా? లేక రామలక్ష్మణులగుటచే అనుకొన చెప్పగనే కలిగినదా? అప్పుడే కలిగినదిగా ని రాముని ఆ మాటలో అది పైకి వచ్చినది. అనగా వాని స్థితి వచ్చినది. దేహధర్మమును ప్రతిని ఆత్మధర్మము వానిస్థితి వచ్చుట యంతయెటువంటిదన్నమాట. విరాధుని పూడ్చి పోవుచు దారిలో రాముడనినాడు

"తన పూర్వంబగు జన్మలో గలుగు
వృత్తాంతంబు తా నేరుగుం
గను, గుప్తాదరణంబు చేపగిడి
గైకొన్నాడు సహించినం
తన పూర్వ స్మృతిగల్గెనా వెదకు
చుండావచ్చె సన్నాడుగా
ఘనుడే పైశాచిక దేహమున్! బహుసెం
గంధర్వత్వ భావాప్తుడై!"

రాముడన్నట్టుగా వ్రాయబడిన ఈ పద్యమువలన సాధింపబడిన ప్రయోజనములు రెండున్నవి. విరాధుని జీవసంపుటిలోని వైలక్షణ్యమును తర్కించి నిష్కర్షించుట ఒకటి. ఈ మునియొక్క జీవసంబంధి విచారశీలమును నిరూపించుట రెండవది. తాటకనాటి నుండి రాముని ఈ విచారశీలము తుదిదాక సముచితముగా నిరూపింపబడినది రామాయణకల్పవృక్షమున.

విరాధుని పైశాచిక దేహమునకు తగిన యుద్ధతి యనిపించు మాత్రము—తదితరమైన వాని గంధర్వత్వ భావస్మృతితోడి లక్షణము—వాడు సీతను పట్టుకొనుట కనుకూలముగా కల్పింపబడిన పూర్వరంగ నిర్వహణము, వానితో దర్శనీయమై తగు సముచితముగా ఈ రామాయణకల్పవృక్షమున నున్నవి. అనంతకోటి కావ్యశిల్పములు బహుసహస్ర ప్రముఖముల ప్రదర్శింపబడిన మహాకావ్యరత్నాకరములోని ఒక చిన్న విషయమును స్థూలముగా వ్రాసినాను.

దృష్టి

శ్రీ కొలకలూరి ఇనాక్

*పాత్రలు: రమేష్‌బాబు, హేమలత, గంగాధరం, నరసమ్మ, డాక్టరు
ప్రభాతసమయం, మురళీగానము

గంగాధరం అమ్మా!

హేమలత ఏం నాన్నా!

గంగా కాఫీ ఏలావుంది?

హేమ చాలా బాగుంది నాన్నా! కన్నతల్లి లాంటిది మన దాది

గంగా మీ అమ్మే వుంటే నీ కిన్ని కష్టాలుండక పోయేవి

హేమ: అదేమిటి నాన్నా! నా కిప్పుడేం?

గంగా ఏమనమ్మా! అదొకటే వుంటే (బాధపడి లేచి కొని) విధి వ్రాత ఎవరు తప్పిస్తారు! నీ కళ్ళే పోతాయా! భగవంతుని కరుణ ఎలా వుందో?

హేమ (బాగా) డాక్టరు చెప్పారుగా నా కళ్ళు వస్తాయని రాత్రి నువ్వు చెప్పావు—నా కళ్ళు వస్తాయని డాక్టరు చెప్పారని నువ్వెప్పుడు బాధ పడ్డమెందుకు నాన్నా!

నరసమ్మ అది మీ నాన్న గారి అనుమానం గాని తప్పకుండా నీ కళ్ళొస్తాయి తల్లీ!

హేమ నిజంగానా? మా అమ్మలాగా నన్ను కళ్లలో దీపాలు పెట్టుకొని రాత్రీ పగలూ అనకుండా చూస్తున్నావు. నీ ఋణం తీర్చుకోవడం కష్టం.

నర పిచ్చితల్లీ! పడుకో! ఎక్కువగా మాట్లాడకు

హేమ ఇవాళ డాక్టరుగారు నా కళ్లు విప్పుతానన్నారుగా, నీతో ఏమైనా చెప్పారా?

నర చెప్పారమ్మా నీ కళ్లు తప్పకుండా వస్తాయనీ, ఇవాళ కట్లు విప్పుతారు.

హేమ వారిని నేను చూడలేదుగాని, వారి హృదయం మాత్రం నా దగ్గరుంచుకున్నాను. చాల కరుణామయులు నెల రోజుల్నుంచి పైనుండి వచ్చి శ్రద్ధ తీసుకొని మరీ, నన్ను చూస్తున్నారు

గంగా మంచివాడు మొన్న మొన్ననే ప్రాక్టీసు పెట్టారు ఎంతో మంచి డాక్టరని అప్పుడే పలువురూ అనుకొంటున్నారు

నర : వారున్న దాన్ని ఉన్నట్టు చెప్తారమ్మా! సూటిగా మెలిగే పద్ధతి వారిది వారవునంటే అవుతుంది లేదంటే లేదు అంతే!

హేమ అయితే నాకు చూపు తప్పకుండా వస్తుం దన్నమాట

నర చూపు తప్పకుండా వస్తుంది ఎందుకమ్మా అంత భయం

హేమ నాన్నా! ఇవాళ చాలా ఆనందంగా వుంది.

గంగా నెలరోజుల తరవాత అదృష్టవంతురాలమ్మా!

నర కన్నకూతురు మరి కళ్లకు వచ్చింది

గంగా నరసమ్మా! కాఫీ కప్పులు పట్టుకెళ్ళు

నర సరేనండి (కప్పులు కడిగితే వచ్చేస్తానని వెళ్లిపోయింది)

హేమ: నాన్నా! మనదాది మంచిది.

గంగా: అవును గానీ

హేమ ఏం నాన్నా!

గంగా రమేష్ వస్తున్నాడు.

హేమ బావ

గంగా: అవునమ్మా! నిన్న ఉదయం మద్రాసు వచ్చాడు.

---

* భారతీయ భాషలలో విశ్వ విద్యాలయాల విద్యార్థులకు ఆలిండియా రేడియో (ఢిల్లీ) వారు ప్రత్యేక నాటికల పోటీలు జరిపారు (57-58). "దృష్టి" ద్వితీయ బహుమతి పొందింది.

హేమ : బావదగ్గర డబ్బుందో? లేదో??
గంగా : మీ బావకు నేను ఎన్ని దేశాల డబ్బులిచ్చినా అంతలో లోపం కలుగకపోదా? ఎక్కడ నే పంపా!
హేమ : ఇక్కడికి బావ ఎప్పుడొస్తాడు నాన్నా!
గంగా : నిన్న మధ్యాహ్నం టెలిగ్రాం ఇచ్చాడు బయలుదేరుతున్నట్టు. నిన్న జనతా లో బయలుదేరితే తొమ్మిదిన్నరకల్లా వస్తాడమ్మా!
హేమ : తొమ్మిదింటికి వస్తాడా నాన్నా!
గంగా : అవునమ్మా!
హేమ : అయితే కారు స్టేషనుకు పంపుతాన్నా
గంగా : అలాగే చేద్దామమ్మా!
హేమ : నాన్నా! ఫారిన్ వెళుతున్నప్పుడు చూశాను బావను మళ్లీ ఇదేమాదిరిలోగా ఈ కళ్లతో ఎలా వున్నాడో? డాక్టర్ని పిలవ్వా?
గంగా : సరేనమ్మా!
హేమ : నాన్నా! నాన్నా! జనతా కరెక్టుటైముకే వస్తుందా కనుక్కో!
గంగా : సరేనమ్మా! డాక్టరూ వస్తాడు. ఏమేమో వస్తాడు డాక్టరే ముందుగ వచ్చేటట్టు చూద్దాం లే— అమ్మా, ఏమిటి నీరసంగా వున్నావ్ జ్వరంగా వుందా?
హేమ : నీరసమూ, జ్వరమూ—ఏమిటి నాన్నా నువ్వు అనేది?
గంగా : ఏమిటోనమ్మా, నీముఖం పేలవంగా జీవకళ లేకుండా వుంది
హేమ : అదేమిటి నాన్నా! నాకేదో కొన్నాళ్లుగా ఆనందంగా ఎప్పుడూ లేదు కాని—ఒకటే అనుమానంగా వుంది—
గంగా : అనుమానమేమిటి?
హేమ : నాకు కళ్లొస్తాయా, రావా?
గంగా : తప్పకుండా వస్తాయి. భయపడకు. ధైర్యంగా వుండాలి తల్లి
హేమ : బావ వచ్చేవేళ
గంగా : బావ వచ్చేవేళ ఏమిటమ్మా?
హేమ : కళ్ళురాకపోతే పెళ్ళిచేసుకోడేమో!
గంగా : అమ్మా! అదా నీ భయం అందుకా ముఖం అలా పెట్టుకున్నావ్ అతనికి హృదయమున్న సంగతి నాకంటే నీకే బాగా తెలుసు. అతను కృతఘ్నుడు కాడు అయినా నీకు చూపు తప్పకుండా వస్తుంది. భయపడ నక్కర లేదు.

హేమ : నిజంగా నాన్నా! నిజంగానా!
వర : (ప్రవేశించి) పిచ్చితల్లి ముఖంలో ఇప్పుడు వెలుగు రేఖలు చూస్తున్నాను.
హేమ : ఏమిటి వరసమ్మా!
వర : నిజమేనమ్మా! ఇప్పుడు కళకళలాడుతున్నారు మీరు
హేమ : నాన్నా! టైమెంత?
వర : రమేష్ ఇంకో గంటా గంటన్నరకల్లా వచ్చేస్తాడు లే అమ్మా!

(టెలిఫోను మోగింది)

హేమ : బావ స్టేషనుకు వచ్చి ఫోను చేస్తున్నాడేమో చూడు నాన్నా

(టెలిఫోను మళ్ళీ మోగింది)

గంగా : వరసమ్మా, ఫోను చూడు!
వర : సరేనండి (వెళుతుంది)

(గోడ గడియారం ఎనిమిది కొట్టింది)

గంగా : అప్పుడే వస్తుందమ్మా ట్రెయిను. తప్పకుండా తొమ్మిదింటికల్లా వస్తాడమ్మా!
హేమ : నాన్నా!
గంగా : ఏమమ్మా! తప్పకుండా తొమ్మిదింటికి వస్తాడు
వర : (వచ్చి) తప్పక వస్తారట గాని తొమ్మిదింటికి కాదట. తొమ్మిదిన్నర తరువాత పేషెంటు బాగా వున్నారట, ఒక కేసు సీరియస్ గా వుందట
గంగా : అతను మరి. డాక్టరు! అర్జెంటు కేసు లుంటాయి అయినా సరేనమ్మా! మళ్ళీ ఫోను చేయి. అమ్మాయి ఎదురుచూస్తోందని చెప్పు. వీలైనంత త్వరగా రమ్మను.
హేమ : బావ వస్తాడు. చూడాలి. కట్టు విప్పాలి. తొమ్మిదిలోగా, వెంటనే రమ్మని చెప్పు!
వర : సరేనమ్మా!
హేమ : డాక్టరు వేగమే రావాలి. కట్టు విప్పాలి. బావ వస్తాడు. నాకు కళ్ళు వస్తాయి. బావ వస్తాడు. నాకు కళ్ళు వస్తాయి.
గంగా : అవునమ్మా!
హేమ : నాన్నా! బావ! అమెరికా వెళ్ళేటప్పుడు కన్నీటితో చూసిన నా కళ్ళు.. ఇలాగ
గంగా : (బాధగా) అవునమ్మా!
హేమ : నాన్నా!

దృష్టి

గంగా ఏమిటమ్మా!

హేమ : బాబుకు నా కళ్ళవిషయం తెలియదూ!

గంగా రమేష్ ఆఖరి మాటల్లో అసలే తీరిక వుండ దని ప్రాణాలుగా అంగుళని వస్తేయుంటే ఆఖరి క్షణంలోనే నీ కళ్ళవిషయం రాశాడు. ఆ ఉత్తరం అందినవెంటనే బయలుదేరాడు— నరసయ్యా ఫోను చేశాడా? ఏమన్నారూ.

శర డాక్టరు వెంటనే బయలుదేరుతున్నానని చెప్పా రమ్మా!

గంగా : అయితే ఇవ్వాళుండా వస్తాడు. ఇకేగాని జనతా కరకు రెడీమా చూడు

హేమ అఁ! అవును! జనతా కర్రెప్పు పెట్టేమా కదూ.

శర : సరేనమ్మా!

హేమ : బాబు ఎలా వున్నాడో?

గంగా ఏమో కొరతలేకుండావుంది నమ్మ చీకూ చింతా లేకుండ చేశాడుగా అన్నివిధాలా అభివృద్ధి చెందుతాడు. అసలు మురళీమేవ్ చాలా అదృష్టవంతుడు. నీ అనుగ్రహం లభించింది. నా ఆశ్రయం దొరికింది.

హేమ ఏమిటి నాన్నా!

గంగా! అవునమ్మా! అందుకే అంపరికి అంగుళాటులో వుండరి అమెరికొదనువు ఏళాడో యూఎస్ యూఎస్. యాల్ సీ వరకుకు వాళ్ళ చదువు పూర్తిచేసి వ్వన అతడు ఆగ్రా కేక్ లో చదువుకుకే అతడు ఒక ఫారిన్ డాక్టరేట్ తెచ్చుకుంటున్నాడు. అదృష్టవంతుడు పంటావా? కాదా? అతనికి పరిస్థితులు అనుకూలించాయి.

హేమ (కొంచెం కోపంగా) నాన్నా! ఏమిటి మర్యాదిది?

గంగా అదికాదమ్మా (నవ్వుతూ) ఒకఫొటో పంపాడు. అందులో చాలా అందంగావున్నాడు. ఎంతో ఆరోగ్యంగా వున్నాడు. ముఖంలో తేజస్సు తొణికిసలాడుతోంది

శర జనతా కర్రెప్పు పెట్టేమంటాండి!

గంగా: అమ్మా!

హేమ ఏం నాన్నా!

గంగా: నీవలా బయటికిపోయివస్తా!

హేమ సరే నాన్నా! నరసమ్మా!

శర : ఏమిటమ్మా!

హేమ: నన్ను కిటికీ దాకా నడిపించు.

శర : ఎందుకమ్మా!

హేమ: ఊపిరి తీసుకోలేకపోతున్నా! నడుచుకోలేకపోతున్నా నవనాలనిడిపిస్తోంది. గుండె తేలిగావుంది. నడిపించు!

శర : అసలే ఓపిక లేదమ్మా!

హేమ ఓపికెక్కడం? ఉత్సాహంగావుంది. నడిపించుదూ నాన్నా!

శర : సరే! లే అమ్మా. అఁ. చేయి భుజం ఇటు ఇటు అఁ అఁ నిలబడమ్మ ఇంక నడుద్దు మెల్లగా మెల్లగానమ్మ.. ఏమిటమ్మా అంతతొందరగా వున్నావ్ ఇటు ఇటమ్మ ఇక్కడ అఁ అఁ. నిలబడు ఇదిగో. ఇది వస్తుంది అఁ!

హేమ చల్లగా గాలి వీస్తోంది.

శర : మన యింటిముందు పూలమొక్కల మీదుగా వచ్చినగాలి పరిమళంతో వస్తుందమ్మా!

హేమ మల్లెతీగ ఎలావుందో చూడు!

శర : పందిరమీదకి ప్రాకింది. పూలు పూస్తోంది.

హేమ క్రోటను మొక్కలు ఎలావున్నాయి.

శర : వాటికేం తల్లీ! పనిమనిషి రోజూ నీళ్ళు పోస్తున్నాడుగా అవి నిగనిగలాడుతున్నాయి. నన్నుజాజితీగకూడా పందిరిమీదకు ప్రాకుతోంది. పక్కనే ముద్దబంతి మొక్కలు బాగానే వున్నాయి.

హేమ నాటిప్రక్కనే గులాబీతీగ ఉండాలికదూ.

శర : ఉన్నాయి, బాగాపూచి.

హేమ: అవి పెట్టినుంచే ఎంతో అందంగా వున్నట్లు ఆనందించేదాన్ని.

శర 'హేమ అసలే దీపకళి' పైగా గులాబీపువ్వులు పెట్టుకొని మరీ పూచిన రంగేదులావుంది' యూ ఆ శేవారమ్మ మీ బాబు.

హేమ: బాబు నన్ను మెచ్చిందదానికి.

శర : కాదమ్మా! ఆ ప్పాడు నిన్ను చూచిన ఏ మగాడైన తన్మయుడౌతాడు. సాధారణంగా ఏ ఆడది చూచినా ముఖం చిట్లించి కుళ్ళుకుంటుంది.

హేమ అలా చూడు! పోక చెట్లు పెరుగుతుంగా గన్నేరు చెట్లుండాలి.

శర : ఉన్నాయమ్మా! వర్షం పూవుల్తో.

హేమ: ఆ చెట్టుక్రింద పద్మిని గరికపూద కెంపీ వుండి కదూ!

నర: అవునమ్మా! కిలకొల్చి నవ్వించి వాదుకోకుండా వుండి.

హేమ: బాబ ప్రయాణాని కొకరోజు ముందు ఆ కెంపీ మీద తన కౌగిల్లో నన్ను చేర్చుకొని, 'హేమా' 'నువ్వు లేకుండా నీ కాలమంతా ఎలా గడప గలను.'

నర: అంతలో కేసువచ్చి ఫోనుకాని కమ్మగా చే వచ్చారుగదూ!

హేమ: అవును. బాబ వెళ్ళిపోయేరోజు, దగ్గరా ఇక కటిక, నాకళ్ళల్లోకి మాత్రమే చూస్తూ చెప్పాడు నేను, 'బాబా ఈ కాలమంతా ఎలా గడిపేది? ఇంతవరకూ కలిసిమెలిసివుండి చదువుకున్నాం. ఇంక ఎలాగ.'

నర: అంతలో నాన్నగారొచ్చి 'రమేష్ ట్రెయిన్ టైం అయింది త్వరగా కేమలండి' అన్నారు గదూ!

హేమ: అవును అప్పుడు వెంటనే చీలిపోయాం. ఇవాళ బాబ వస్తున్నాడు నాకళ్ళొస్తాయా! రావా!! ఏమంటాడో? ఏమో??

నర: భయపడకమ్మా! రమేష్ నిన్ను ఏ పరిస్థితుల్లోనూ కాదనడు. నీ కళ్ళు తప్పకుండా వస్తాయి.

(కారు హారను)

హేమ: అదుగో బాబ వచ్చాడు

నర: ఇంతత్వరగా బాబ వస్తాననుకోలేదమ్మా! మరి ఓపిక లేక పోతే ఎలా— డాక్టరొచ్చారు!

హేమ: (సంతోషంతో) డాక్టర్! డాక్టర్!!

డాక్టరు: హల్లో.. ఏమిటి కిటికీదగ్గరచేరావా—సంతోషంగా వున్నట్టున్నారు గుడ్ అలావుండాలి— చలిగాలి పీల్చుకుంటున్నారా—దట్ ఈజ్ వెల్. యూవ్, నువ్వెప్పుడూ ఆరోగ్యంగానే వుండాలి దూ—ఇంతవరకు జ్వరం రాలేదుగా— అవును రాదు. రానివ్వటానికి వీలేదు. యూవ్ పదింటికి విప్పుతాను. కళ్ళొస్తాయి. రమ్మన్నారట. ఏమిటి విశేషం పేరియాప్ కి పోకుండా అయినా తప్పకుండా రమ్మన్నారని వచ్చాను ప్రత్యేకంగా విశేషంవుంటే చెప్పండి. హుషారుగా వున్నారు. గుడ్ అలావుండాలి.

నర. బాబూ!

డాక్టరు: పదింటికివస్తాను. అర్జెంటుగా వెళ్ళాలి. పిపిపి కొంచెం గాలిలో తిప్పి వస్తాను నర్స్.

హేమ: ఏముంది!

డాక్టరు: ఏమిటన్నావా! ఏమిటది?

హేమ: కొంచెం ముందుగా కట్లు విప్పాలి అవసరం.

డాక్టరు: కొంచెం ముందుగానా? నో నో - డెఫ్ ఈజ్ డెర్ - పదింటికి ఇంకా కట్టు విప్ప కూడదు మీకోసం ముందుగా చేయకున్నా. ఓ కె. వస్తాను

హేమ: ఏముంది!

డాక్టరు: ఏమిటంటారో చెప్పండి అటు తీసుకువ కేస్ వుంది వెళ్ళాలి. ఏదో చెప్పబోయారు చెప్పండి! మిస్టర్స్!

హేమ: నాకన్ను .

డాక్టరు: డెఫ్ కిట్టి తప్పకుండా రాగలవు. పదింటికి వస్తానని యూవ్ ఓ కె బై బై. (వెళ్ళిపోతాడు)

హేమ: ఏమిటి వారికంత తొందర మాట కూడా వినకుండా వెళ్ళాడేం?

నర: వారిమాటే అంతే ఆలోచనముగా కేంది అందుకే ఆ మాటల్లో అర్థం. అయిన హస్తరాసి ..

హేమ: అంత త్వరగా వెళ్ళిపోయాడేం?

నర: అక్కడెవరో పేషంట్ కేసట. కాని మీకు ఫోను చేసి రమేష్ వచ్చి అన్ని విషయాలూ అలా వుంచి ఇక్కడికి రావాలి.

గంగా: (వచ్చి) బాబొచ్చిందమ్మా!

హేమ: అవునా నాన్నా!

గంగా: అవును. టైం అయింది. రమేష్ వస్తూవుండాలి.

హేమ: నాన్నా! కాగ సంపాదించి డెల్లీకెళ్ళి బాబ వస్తున్నాడా? మర్చిపోయావేమో. ఆ మాట అడిగావా?

(గోడ గడియారం తొమ్మిది గంటలు కొట్టటం మొదలు పెట్టింది. నరసమ్మ, హేమ లతల సంభాషణలు జరుగుతున్నాయి.)

హేమ: (సంతోషంగా) ఏదమ్మా!

నర: అమ్మా!

హేమ: బాబ ..

నర: వస్తున్నాడు.

హేమ. బాబు...

నర : ఆనందంగా వుంది.

హేమ : అవును.

నర : అలా గేనన్నా మరి

(గడియారం తొమ్మిదిగంటలు కొట్టటం నరసమ్మ హేమలకిల సంతోషాన్ని ఆగిపోవటం జరిగింది. అంతలో కారు హారను)

హేమ : బావ వచ్చాడు.

నర అవును వస్తున్నారమ్మా!

హేమ : (పెద్దగా) బావా!

రమేష్ : (దూరంగా) హేమా!

నర : రమేష్ బాబుగారు ఇక్కడికే వస్తున్నారు. నువ్వు కూర్చోవమ్మా! కూర్చో!

రమే హేమా!

హేమ : బావా!

రమేష్ ఏలాగైపోయావు హేమా.

హేమ (క్లిష్టంగా) అం!—ఎన్నాళ్ళకొచ్చావు బావా!

రమే : మరి అమెరికా..,

హేమ : రెండేళ్ళయింది ఉత్తరంకూడా వ్రాయలేదే!

రమే మూడ్రోజులయింది ఫ్లైట్ టికెట్ల హడావిడిలో వుండటంవల్ల తీరుబడిలేక పొరపాటుజరిగింది

హేమ పొరపాటేంటిలే బావా!

రమే బాగా చిక్కిపోయావు!

హేమ : నేనలా కనిపిస్తున్నానా! బావా! నిన్ను చూసే భాగ్యం లేకపోయింది. డాక్టరుగారు ఇవాళే కట్టు విప్పుతానన్నారు

రమే : హేమా! అసలు నీ కళ్ళకేమయ్యింది.

హేమ (బాధగా) ఏంచెప్పేది బావ! కొన్నాళ్ళ క్రితం అదేదో జ్వరం వచ్చింది నాలుగురోజులు తీవ్రంగావుంది నాలుగోరోజు రాత్రినుంచి ప్రారంభం, కళ్ళు మసక మసగ్గా కనిపించాయి నీ ఫోటోదగ్గరకుపోయిచూశా బావా! ఫోటో కనిపించింది కాని సరిగ్గా తెలియటంలేదు.

రమే : (ఆశ్చర్యంగా) ఆఁ!

హేమ . ఏంటి కొంతకాలం నిద్రపోయాను తెల్లవారి లేచాను. మసక మసగ్గావుంది. రాత్రికంటే కొంచెం [illegible] వచ్చి, కళ్ళలో [illegible] కళ్ళునులుముకొన్నాను [illegible] నీళ్ళు కారటం మొదలుపెట్టింది. నాన్న ఇంటి పక్కలేదు బావా! నరసమ్మను కేకేసి చెప్పాను. అదివిని వైద్యుడ్ని [illegible] నన్ను ఓర్పులో కూర్చోపెట్టి వెళ్ళింది. కళ్ళు మూసుకున్నాను కొంచెం సేపటికి నాన్నవచ్చాడు నన్ను పిలిచాడు లేచాను. కళ్ళు తెరిచాను నాన్నమాట వినిపించింది కాని, నాన్న కనిపించలేదు ఏమిటమ్మా వెర్రిచూపు అన్నాడు నాన్న

రమే (ఆశ్చర్యంగా) వెర్రిచూపా!

హేమ : నేను భయపడ్డాను (అప్పటికే హేమకంఠం వణికిపోయింది)

రమే : ఎంతపని జరిగింది!

హేమ [illegible] డాక్టరు ప్రశ్నలేసుకుంటున్నారు కళ్ళు వస్తువుని పదేపదే పరీక్షించి చూసుకున్నారు. ఇంకో గంటకల్లావచ్చి, డాక్టరు కట్టువిప్పుతారు

రమే : డాక్టరు జాగ్రత్తగా చూస్తున్నారా! (గంగాధరం బైటికి వెళిపోయాడు.)

హేమ : చూస్తున్నారు.

రమే నరసమ్మ నిన్ను కంటికి రెప్పలాగా కాపాడుతోంది కదూ!

హేమ : అవును బావ!

రమే : పెళ్ళిదాకా జాగ్రత్తగా చూడకపోతే ఇది చాలా ప్రమాదకరమైన కేసు. కళ్ళురాని ఇబ్బందులు కూడా వున్నాయి.

హేమ (భయంగా) బావా!

రమే భయపడకు హేమా! కళ్ళు బాగవుతాయని డాక్టరు చెప్పారన్నావుగా. విచారించకు శాంతంగావుండు అప్పటి ముగ్ధత్వం నీలో ఏమైంది హేమా! ఇంత నీరసంగా వున్నావ్!

హేమ అదేమిటి?

రమే [illegible] మెయిల్ [illegible] ఒంటరిగా వున్నావు

[తెర]

*   *   *   *

(—రెండువారాలు—రెండు రోజులు [illegible] సన్నివేశ క్రమంగా మారుతుంది)

రమే : [illegible]

హేమ [illegible]

రమే కళ్ళు తిరుగుతున్నాయి.
హేమ : ఏమిటిబావా! ఇంతేనా? తిరిక్కడికి ఇవ్వాళేం చేసేవు?
రమే ఇలారా హేమా!
హేమ : ఎందుకుబావా! (లేచింది)
రమే ఇక్కడ కూర్చో! అఁ నాకే బాధావుండదు, హాయిగా వుంటుంది
హేమ ఏమిఁటిబావా!
రమే అలా కూర్చో! గంటసేపు-
హేమ : ఇదా ఎక్కువ?
రమే : కొంచెం మరి నీకళ్ళు.
హేమ : నాకళ్ళా!
రమే అవును నీకళ్ళు
హేమ ఏం?
రమే (భయంగా) నాకు భయంగావుంది.
హేమ : ఎందుకూ? ఏమయ్యింది? ఏమిటిబావా!
రమే నీ కళ్ళు
హేమ : నాకళ్ళు ఏమిటి?
రమే నాకు భయంగావుంది. నన్ను మింగేస్తున్నాయి. నేనిక్కడ కూర్చోలేను
హేమ : ఏమిటి—పిచ్చిబావా! పాపం అక్కడ పడుకో పో!
రమే హేమా!
హేమ అఁ!
రమే : భగవంతుడు నీ కళ్ళంత అందంగా ఎందుకు తయారుచేశాడో (రైలుపోతున్న చప్పుడు— కూత వినిపించి ఆగిపోతుంది)

*　　*　　*　　*

[ఫేడౌట్]

హేమ (విచారంగా) ఆ కళ్ళప్పుడు
రమే హేమా! విచారించకు! ఎంతో సంతోషంగావుంది ఎంత 'ప్రముఖ ఫిజిషన్ సర్జన్' చేశారనుకున్నావ్ రాగానే నిన్ను చూడాలి అత్రంతో మరిచిపోదామనుకున్నా! నువ్విలావుంటే ఎలా హేమా!
హేమ : ఫీసీస్ బాగా ప్రాకావుగా?
రమే : భయంలేదు. త్వరలో నే డాక్టరట్ వస్తుంది.
హేమ : ఇంత కాలంనుంచి మువ్వలేదు. ఇక్కడ నాకు ఇన్నాళ్ళు నిన్ను ప్రాగానే గడిచాయి. మువ్వు వస్తానుకు చేసిన ఇదొకటి.

రమే : విచారించకు హేమా! త్వరలో నే నయమవుతాయి
హేమ కాని బావా! అసలే కొంచెం రాగానే మన పెళ్లి అన్నావు
రమే : ఇప్పుడేం?
హేమ : ఏదాఁ!
రమే : అవు నిప్పుడేం?
హేమ ఒకవేళ నాకు దృష్టి రకపోతే నన్ను. . .
రమే రాశిం చేస్తుంది. ఇవాళే కట్టు విప్పుతారటగా!
హేమ ఒకవేళ రాకపోతే, నేను నీకు
రమే డాక్టరు దృష్టి వస్తుందని చెప్పారన్నావుగా
హేమ నిన్న మొన్నటినుంచి మాత్రమే వస్తుంది తప్ప వస్తుంది, అంటున్నాడు కాని, అంతకు ముందు చెప్పలేం, ప్రయత్నిస్తానన్నాడు, అది తల్చుకుంటే గుండె ఆగినంత పనవుతోంది. అయినా నాకళ్ళల్లో చూస్తావా నమ్మకంలేదు
రమే: తప్పకుండా చూపు వస్తుంది. భయపడకు హేమా!
హేమ ఒకవేళ రాకపోతే నా జీవితం .
రమే : ఆలోచించవలసిన విషయమే!
హేమ (ఆశ్చర్యంగా) అఁ! ఏమిటి! (కోపంగా) బావా!
రమే (మాటాడడు)
హేమ ఏమిటిబావా మౌనవ్రతం
రమే: అఁ! ఏముంది! ఏమీలేదు! ఊరికే అన్నాను.
హేమ ఏమనీ! ఆలోచించవలసినవిషయమని కదూ!
రమే పిచ్చిహేమా! నేను నిన్ను తప్ప మరొకర్ని పెళ్ళి చేసుకోగలనా?
హేమ: నిజమాఁ బావా!
రమే: అనుమానం కూడానా!—అది భాగ్యం సరే గాని నేనిక్కడ ప్రాక్టీసు పెట్టుకోవాలి పది దాటేంతరవాత దొరకదు నాతో మాట్లాడితే కట్టు డాక్టరట్ రాగానే పెంట్రటాలు అపాయింటుమెంటు జరుగుతుంది అదీ మన బావకే కదా! పోయి మాట్లాడిరా!
హేమ: డాక్టరు వచ్చే వేళయింది కట్లు విప్పేం తరవాత పోకూడదూ!
రమే: భయంలేదు హేమా! పదింటికి డాక్టరువచ్చి కట్లు విప్పుతారు. కొన్నాళ్ళు. పదింటికి నేను ప్రాక్టీ

నాతో మాట్లాడుతూనా అంటుంది.
వెంటనే వస్తాను. వస్తామరి.

హేమ: బావా! మళ్ళీ హృదయపూర్వకంగా నాకు కళ్ళు రావాలని కోరుకున్నావా?

రమే: అదేంమాట హేమా!

హేమ: ఏముంది? నాకు కళ్ళు రావాలని కోరతావు గాని దానికోసం పెళ్ళి చేసుకోవుగదూ.

రమే: ఏమిటది?

హేమ: ఏముంది నా పదానికి నా ప్రాణం.

రమే: పోయిరావాలి వస్తా మరి

హేమ: సరే!

గంగా: (వచ్చి) ఎక్కడికి రమేష్.

రమే: ఇప్పుడేవస్తా మామయ్యా!

గంగా: డాక్టరు వస్తే వేళయింది. కట్లు విప్పింతర వాత పోకూడదూ!

రమే: అప్పటికి వస్తా మామయ్యా! (స్వరం క్రమంగా దూరమౌతుంది)

గంగా: అమ్మా! రమేషూ—

హేమ: వస్తాడు! నాన్నా! నాకు కళ్ళొస్తాయా!

గంగా: తప్పకుండా—.

హేమ: బావ నన్ను పెళ్ళి చేసుకుంటాడని నీకు నమ్మకం వుందా?

గంగా: అదేం మాటమ్మా! అపనమ్మకమా నీ బావ విషయంలో

హేమ: కాదు నాన్నా! అసలు జీవితమే ఓ పరీక్ష. అందులో మళ్ళీ

గంగా: అవాంతర పరీక్ష అంటావా?

హేమ: అవసరమైతే అది తప్పదు నాన్నా!

గంగా: ఏమిటమ్మా నువ్వనేది?

హేమ: ఏది లేదులే నాన్నా!
(— కారు హారను —) డాక్టరొచ్చినట్టుంటాడు నాన్నా!

గంగా: అవునమ్మా! డాక్టర్! (నవ్వుతూ) రమేషూ కూడా.

హేమ: బావ రాడులే నాన్నా!

వర: (వచ్చి) డాక్టరొచ్చారయ్యా!

(గోడగడియారం పదిగంటలు కొట్టింది)

హేమ: (మొదటి (మోత) నాన్నా! (రెండో (మోత) వరదయ్యా! (మూడో (మోత) డాక్టర్ (నాలుగో (మోత) వచ్చారా. (ఐదో (మోత) కళ్ళు (ఆరో (మోత) రాకపోతేయ (ఏడో (మోత) నాన్నా (ఎనిమిదో (మోత) నాన్నా! (తొమ్మిదో (మోత) నా (పదో (మోత) ఓ! డాక్టర్ కాల్లో!

[విరామం].

* * *

(గోడగడియారం మూడుగంటలు కొడుతుంది)

గంగా: రమేష్ ఇంకా రాలేదు! ఎలా నిలబడగలుగుతాడో!

వర: విశ్వంపని అర్జెంటు కుంది!

హేమ: అవును కావద్దూ మరి. వస్తూవుంటాడులే జీవితాం

[కారు హారను]

గంగా: రమేష్ వచ్చినట్లుంది!

రమే: (ప్రవేశిస్తూ దూరంగా) హేమా!

హేమ: (సమాధానం లేదు)

రమే: మాట్లాడవేం హేమా? మామయ్యా! ఏమిటి మీ ముఖంలో అదోలాదిగులుగా వుంది లేనివన్నీ తెచ్చుకోడానికా? ఉన్నవన్నీ పోగొట్టుకోడానికా? ఏమిటీ ప్రయత్నం.

గంగా: (సమాధానం లేదు)

రమే: వరదయ్యా! ఏమిటిదంతా?

వర: అమ్మాయి నే అడుగుబాబు!

రమే: హేమ పలకటంలేదు—హేమా!

హేమ: (గద్గదస్వరంతో) ఏం బావా!

రమే: కళ్ళొచ్చాయా?

హేమ: (దుఃఖంతో) అంతభాగ్యమా?

రమే: రాలేదా?

హేమ: లేదు బావా!

రమే: కళ్ళు రాలేదా!

హేమ: (ధైర్యం తెచ్చుకొని, దుఃఖం ఆపుకుంటూ) నిర్ణయించిందిగా అనుమానం లేదిక బావా. విధి నన్ను చిన్నచూపు చూశాడు. ఇంతకూ నా అదృష్టం ఇలా వుంది

గంగా: (దుఃఖం దిగమింగుకొని) నేనలా వెళ్ళివస్తా నమ్మా!

రమే: అదృష్టం దురదృష్టం ఏమిటి? డాక్టరు సరిగా ట్రీట్ చేయలేదేమో.

కళ : నీ నిశ్చితార్థం కట్టమనానా! (వరదయ్య గంగా
ధరం వెళ్లిపోతాడు.)

హేమ: అదేమిటి బావా!

రమే: ఏముంది హేమా! మనిద్దరం ప్రేమించుకున్నాం గా!

హేమ: ఊఁ!

రమే: పెళ్ళిచేసుకుందామనుకున్నాం గా!

హేమ: అవును.

రమే: నిన్నటిదాకా నువ్వు పెళ్ళికి తగినదానవు.
ఇవాళమాత్రం కాదు.

హేమ: ఆఁ (ఆశ్చర్యంగా)

రమే: అంగుళీ అద్దంమీద నాకు నమ్మకంలేదు

హేమ: బావా ఏమిటా మాటలు? నన్ను చెలి . . .

రమే: నీకు కళ్ళులేవుగా!

హేమ: నీకున్నాయా? 'శాకుంతలం' మన తెలుగువాళ్ళకి
వరకూ బావా నాకిప్పు మగోకట్టలో రాసుర్చు
అని చాలాగా చెప్పాను. ఈ మాటకట్టలో కళ్ళు
తిప్పక వస్తాయి నన్ను కోరుకు బావా! కళ్ళు
రాకపోతున్నా!

రమే: కిలోగ్రాము ప్రయత్నం చేస్తే రాని నీకళ్ళు
ఇంకో కట్టతో రాకపోతుంటే తెలివైన
వాడెవడు నమ్మడు. నీకు కళ్ళురావు.

హేమ: బావా!

రమే: హేమా! నీకు కళ్ళురావటం కష్టం

హేమ: బావా!

రమే: అంతే హేమా! నాకు ఎంతోకష్టంగా
కల్పించుకుంటావు.

హేమ: నాకళ్లు అందంగా వుంటాయని

రమే: నీ కొవ్వుకుంటాను. కాని కళ్లులేని నీ
ముఖంలో ఏకరా కాంతులు వుండవని నీకు
తెలుసు.

హేమ: నాకు కళ్ళురావన్న మాటేనా బావా!

రమే: నాకిష్టం అలాగే అంటాను.

హేమ: మా నాన్న బావా ఏమంటారు.

రమే: కానివ్వు!

హేమ: బాగా లేదుండు.

రమే: తెలివి ఎవరూ అనరు.

హేమ: మారదు పిచ్చివాళ్ళు మా. ఇక్కడికి వాళ్ళ
వారి సంతోషం. నీకు తెలుసుగా బావా!

రమే: మా నాన్న తెలుసుకుంటే లేదంటాడి. నీకు
మాటిక వెళ్ళి కళ్ళు చేయించగలను.

హేమ: (ఆనందంతో) బావా!

రమే: అంతే కాదు. ఒక ముందని పోషించగలను.
అయితే దాని వెనక ధనకారణమైన స్వార్థం
పైగా ప్రత్యాన్యకులోదం మళ్లి వుండ
కూడదు.

హేమ: నిన్ను కూడా . . .

రమే: (బాధగా) అవును హేమా! పోషించాడు.
పెద్దవాణ్ణి చేశాడు. అమాట తప్పకుండా ఒప్పు
కుంటాను. (కోపంగా) కాని నిజంచెల్లి నిజం
కక్కుతూ, తాగుబోతు వాడని స్వార్థపరుడి
పేరు కేవలం నాన్న

హేమ: ఏమిటి నువ్వు అనేది?

రమే: నువ్వు నన్ను ప్రేమించకపోతే, కళ్ళులేని
తన మేనకోడలు ఒక కూడటా కేసాయేమో.
అలాంటి మంచి ఆశయం కోరికందంటే
మాయింటికి వచ్చినవాడు అల్లుడు కాబోతున్నా
డని, చెల్లెలు కొడుకని చేరదీసి పెద్దచేశాడని
లోకం అనుకుంటుందని మా నాన్న స్వార్థం.
కారణం నీ అన్యాయం

హేమ: కాగా మా నాన్న నిన్ను చెల్లెలు కొడుకని
ప్రేమతో చేరదీశాడు

రమే: అనాటి నేను ఒప్పుకోను మా నాన్న పోయిం
తరవాత ఒక్క గజానికైనా సంపాదనమైన నన్ను
చూసుకుంటూ చేయాలని
అమ్మ మీ నాన్న దగ్గరకు వచ్చి డబ్బు అడిగితే,
అడుగని అడిగిన మాటలూ, తిట్టింతిట్టూ డబ్బు
ఇంతదిస్తూ నువ్వు ప్రాణం పుచ్చుకుంటావా? ఆ
తరువాత. (గొంతుకు గద్గదమౌతుంది) మా
అమ్మ ఇంటికి కూడా తిరిగి రాలేదన్న సంగతి
కూడా నీకు తెలుసుగా! (బాధతో) నాకు
హృదయం లేదుగాని వుంటే ఏనాడో పగిలి
పోయింది.

హేమ: నీకు హృదయం లేదన్న సంగతి నాకే చెప్ప
క్కర్లేదు.

రమే: హేమా!

హేమ: నీకు ఆత్రం మెచ్చిందా మా నాన్న!

రమే: మా కుటుంబం చితికిపోతూంది కొరతూ ఆనాటే!

హేమ: నేను నీకేమి అపకారం చేశాను బావా!

రమే: నువ్వు నాకేమీ అపకారం చేయలేదు. నేను నిన్ను ప్రేమించింది కూడా, మీ నాన్న ఆ సిరాస్తులు చూసి కాదు. ఆ తరవాత ఆ ఆస్తి ఉపయోగ పడుతుందేమో అనుకున్నాను. కానీ కాదు కూడా అనలేదు. నేను నీ అందాన్ని చూసి.

హేమ: మరి?

రమే: నా పోతున్నాను నీకు అన్యాయం చేస్తున్న న్ను ఇప్పటికీ లేదు నిన్ను పెళ్లిచేసు కొన్నానో అది నాకు నీలో లేదు నిన్ను నేను కోరుకున్నది కారణం నువ్వు సంసారం చూసుకు నడపటం కాదు.

హేమ: నన్ను ఇకే పరిస్థితులలో నూ వదిలి పెట్టవన్నట్టుగా బావా!

రమే: అలాగు హేమా! కానీ నేనిప్పుడు ఒక గజిబిడ్ చక్రాన్ని కోల్పోయాను నా కొరత మార్గ దల విమర్శం ఆలోచించు ఒక గజిబిడ్ అల వాటు ఒక నక్షత్రానితో కాపురం చేస్తూ వాంఛ కొరకం ఎవరిది?

హేమ: బావా! నీకు నేకేదైనా చూడా ఆశం లేకుండా వుంటూంది ప్రశాంతిస్తూ నీ పాదసేవ చేస్తూ ఆరాధిస్తా. భర్తల్లో కొందరి ప్రాణంగా ఉంటూ నన్ను పెళ్ళి చేసుకో మా నాన్న కొరకంగా నన్ను బలిచేయకండు.

రమే: హేమా! నీవు నన్ను హృదయపూర్వకంగా ప్రేమిస్తున్నావా?

హేమ: ఏమిటి బావా? కొత్తగా ..

రమే: అది కాదు హేమా! నీ హృదయ సౌర్యలాన్ని, పవిత్రతని, గాంభీర్యాన్ని అర్థం చేసుకోలేక కాదు సమాధానం కావలసి

హేమ: నీకు తెలుసుగా.

రమే: నేను స్నేహంగా, సంతోషంగా వుండటం నీ కిష్టమే కదూ?

హేమ: నేనింకేమి స్నేహం కోరగలను?

రమే: అయితే దయతలచి మన పెళ్ళి ప్రస్తావన తేవద్దు

హేమ: బావా!

రమే: ఆ పిలుపుకింక అర్థమున్నా హేమా!

హేమ: బావా!

రమే: ఆ పేరుతో నన్ను పిలవకుండా వుండకూడదూ!

హేమ: (కోపంగా) మిస్టర్ రమేష్! తప్పకుండా అన్నట్టే ఇంక నిన్ను ఆ పేరుతో పిలవను.

రమే: హేమా!

హేమ: ఇంక అధికంగా పిలవకు మిస్టర్ రమేష్!

రమే: హేమా!

హేమ: డోంట్ టాక్ నాకు ఇష్టంలేదు!

రమే: హేమా!

హేమ: నోరు మూసుకో! నీకు హృదయం లేదు.

రమే: హేమా!

హేమ: మిస్టర్ రమేష్! నోరు మూసుకుంటే మంచిది.

రమే: మీ నాన్న డబ్బు చూసి కాకుండా నీ అందం చూసి నిన్ను ప్రేమించాను మీ నాన్న చెప్పినట్లుగా కాంగా నిన్ను వివాహమాడలేను. నీ దృష్టి లోపం నన్ను కలవర పెడుతోంది. నిన్ను పెళ్ళి చేసుకోలేను.

హేమ: రమేష్! మిస్టర్ రమేష్!! రమేష్!!!

రమే: పుట్టినాడితో నేను పొందిన కొరత మిగులుతుంది. ఎంతకాలం సుఖంగా జీవించగలను ఆలోచించు హేమా! నేను సుఖంగా జీవించాలని, ఏదో ఉన్నతిని పొందాలని ఏదో మధురానుభూతి పొందాలని ఆరాటంలో తపిస్తుంది. ఆలోచించు నేను నిన్ను ప్రేమించిన దాని వనుకోకుండా దాక్కొన్న భాగాన్ని పోగొట్టుకొని ఒక గుడ్డిపిల్లను పెళ్లి చేసుకొంటున్నానేమో! ఆలోచించు!

హేమ: నీకు తెలియని ఏదో ప్రపంచాన్ని బద్దలు చేస్తూ పోయిగా కూర్చో.

రమే: నన్నర్థం చేసుకోవటం లేదు.

హేమ: లేదు. అర్థం చేసుకున్నాను. నేను పెళ్లి కాక, పెళ్లి చేసుకునే మగాడులేక, కన్నులేక, కన్ను లేని లోకంలో అంధులలో నీలాంటి వాళ్ళున్నారు జీవితమంతా, దర్పణంలో మసలిదాన్నయే దారి అవకాశాల పాలవుతూ నాశనమై పోతాను

రమే: నా ఉద్దేశం అది కాదు.

హేమ: మరేమిటి?

రమే: నీకు కళ్ళులేకపోవటం ..

హేమ: నువ్వు ప్రేమించింది కళ్ళా? నాకళ్ళనా?

రమే: కళ్ళు కానీ ..

హేమ: కళ్ళుండి హృదయంలేని స్త్రీ కావాలా! కళ్ళు లేకపోయినా హృదయమున్న నేను కావాలా?

రమే: నా గౌరవ మర్యాదల విషయం ఆలోచించటం లేదు నువ్వు!

హేమ: నా జీవితాన్ని గురించి నువ్వేమాత్రం ఆలోచిస్తున్నావా?

రమే: ఏం ఆలోచించను?

హేమ: కళ్ళు లేనంతమాత్రాన నా జీవితం నాశనం కావలసిందేనా?

రమే: కళ్ళులేని నిన్ను కట్టుకొని నా గౌరవ మర్యాదల్ని నాశనం చేసుకోవాల్సిందేనా?

హేమ: నీ గౌరవంకోసం నా జీవితం నాశనం కావాలంటావ్?

రమే: నీ జీవితంకోసం నా గౌరవం నాశనం కావాలని నువ్వంటున్నావ్?

హేమ: గౌరవం, జీవితం ఒకటేనంటావ్! రమేష్! నీవంటి మహామేధావి డాక్టరేట్‌తో ఫారిన్ రిటర్న్ ఓ అంధురాల్ని పెళ్ళాడితే అబ్బ! ఎంత త్యాగపురుషుడో అని లోకం ఎంత గౌరవిస్తుందో గమనించు. నన్ను పెళ్ళాడటంవల్ల నీ గౌరవం ఎక్కువవుతుందిగాని ఏంతమాత్రం తగ్గిపోదు. అలానువ్వు పెళ్ళాడకపోతే, బుద్ధిహీనం కారణంగా కాక ప్రేమకారణంగా నా జీవితం నాశనమవుతుంది. నిజంగా నేను నిండుకన్నులతో వున్నా నన్ను నువ్వు పెళ్ళాడేవా, కారణం నా కళ్ళా నా అందచందాలా కాదు. మన ప్రేమ అది మరచిపోకు రమేష్.

రమే: మన ప్రేమ నిజమే హేమా! ఇప్పటికీ మనస్ఫూర్తిగా నీమీద నాకు ప్రేమవుంది. కాని ఒక అంధురాల్ని భార్యగా స్వీకరించి ఆజన్మాంతం అవస్థపడలేను

హేమ: అంతేనా రమేష్?

రమే: అంతే హేమా!

హేమ: అంతే కదూ?

రమే: అంతే!

హేమ: సరే! రమేష్! నిజంగా నీకు నామీద ప్రేమ లేదు. నా కళ్ళ అందచందాలకంటే నా డబ్బు మీద నీ దృష్టి. నీ చదువుకీ, నీ గొప్పకీ. మన విద్యావన్నదే నా దృష్టి. అయితేం నా పెళ్ళితో నీ అవసరం తీరిపోయింది. ఫాల్స్ ప్రిస్టేజ్ కోసం కుంటిసాకుగా తప్పించుకోవాలని ప్రయత్నిస్తున్నావ్

రమే: నీ డబ్బుకోసం నిన్ను ప్రేమించానంటావు పైగా నా స్థితిని ఫాల్స్ ప్రిస్టేజ్ అంటున్నావ్ ఇంకా ఏమైనా అనగలవు ఏదన్నా నేను అంధురాలి భర్తను కావటం అసంభవం

హేమ: అంధురాలి భర్త! రమేష్! బాహ్యదృష్టిలేని అంధురాలా? అంతర దృష్టిలేని అంధురాలా!

రమే: అంతర దృష్టేమిటి అర్థంలేనిమాట

హేమ: అంటే నీకు అవసరమైన అంతర్దృష్టి లేదన్నమాట. నిజంగా నువ్వే గుడ్డివాడివి అంతరాత్మ లేని అంధుడివి మూర్ఖుడివి

రమే: (తీక్షణంగా) హేమా!

హేమ: రమేష్: నీకు అంతరదృష్టివుంటే ఆ పేరుతో పిలవ్వు నువ్వు మూర్ఖుడివే కాదు బుద్ధిలేనివాడివి.

రమే: ఆట్టే వాగకు హేమా!

హేమ: అవును వాగటమే అనిపిస్తుంది బుద్ధివుంటేగా! సెల్ఫిష్ ఫూల్! అన్‌గ్రేట్‌ఫుల్ రెచ్!

రమే: షటప్! (కొంటపెట్టు)

హేమ: అబ్బా!

పర: బాబూ! (అంటూ వస్తుంది)

గంగా. కొట్టుకూడా చేసుకున్నావా రమేష్! (పశ్చాత్తాపం).

హేమ: ఇదెట్వంటి మరేమైనా చేసుకుంటావు. కళ్ళుండి కనిపించనివాడు మిస్టర్ రమేష్ నీకు కావలసిన బాహ్యదృష్టి నాకు సరిగా లేకపోవచ్చు. కొంచెం!

రమే: ఆ!

హేమ: మిస్టర్ రమేష్! నిజంగానే నాకు కళ్ళు వచ్చాయి.

రమే: ఆ!

హేమ: కళ్ళులేక చూడలేనివాణ్ణి కాదు. కళ్ళుండి...

శర : అభినందనలు బాబూ! కళ్లు విప్పగానే ఉదయించుకొచ్చాయి.

గంగా : డాక్టరుగారు మంచి ట్రీట్‌మెంటు చేశారు. ఆయనకెంతో ఋణపడివున్నాము. అమ్మాయి నీతో అబద్ధమాడింది. నిన్ను ఆనందపెట్టాలనే నీకు పిచ్చితలి ప్రయత్నం చేస్తున్నా నిందికాదు.

రమే : నిజంగానా!

హేమ : అబద్ధం సరే!

శర : నిజం బాబు!

గంగా : హేమకు దృష్టి వచ్చింది రమేష్.

హేమ : రమేష్! దృష్టిరాలేదు నాన్నా! మామూలు కళ్ళు మాత్రం వున్నాయి. మనుష్యుల హృదయాలు చూసే కళ్ళు లేవు. ఏం రమేష్! నాకు మామూలు కళ్ళు వచ్చాయంటే నువ్వు నమ్మలేక పోతున్నావ్?

రమే : నమ్మలేకుండా వున్నా!

హేమ : నువ్వు నమ్మలేవు నమ్మే అర్హత నీకు లేదు. నమ్మకానికి ప్రమాణం అంటే లేదు. రమేష్! నీకొచ్చిందల్లా బాహ్యదృష్టి కూడా కాదు బాహ్యాడంబరం. ఇప్పుడు నువ్వు ఇది నటిస్తుంటే నీవు ఎదుట ముందడుగు వేశావ్. అది నీ ఫారిన్ టూరిక ఫలితం.

రమే : ఇదంతా ఏమిటి?

హేమ : ఏముంది? నీ కళ్ళకు కృత్రిమమైన కళ్ళజోడు చేరింది.

రమే : హేమా!

హేమ : ఆనాటి పార్లు చెప్పావు అలా పిలవద్దని ఆఖరిసారిగా మరోసారి చెబుతున్నా బుద్ధివుంటే నన్నింకలా పిలవకు.

రమే : హేమా!

హేమ : కళ్ళొచ్చాయి కదా పెళ్ళిచేసుకుందామనా —మాటాడవేం?

గంగా : అమ్మాయ్!

హేమ : నాన్నా! ఇది నా స్వంతనిర్ణయం. నీకు మేనల్లుడిమీద మమకారం వున్నా, నా తల్లి హృదయం గల రమేష్‌మీద నాకు ఎంతమాత్రం అభిమానం లేదు. ఉండదు.

శర : అమ్మా!

హేమ : రమేష్! నీగారం నికి లోకంలోని వివాహం చేసుకో, ఇక వెళ్ళు.

రమే : హేమా!

హేమ : డోంటాక్!

గంగా } (ఒకసారి) { అమ్మాయ్!
శర } { అమ్మా!

హేమ : ఇది నా స్థిరనిశ్చయం. గుడ్డిదాన్ని పెళ్ళాడితే గౌరవానికి లోపం వచ్చే గజిబిజి అభిప్రాయం గలవారికి నేను తగనిదాన్ని. అర్థగా న్నట! ఎవరుగుడ్డో! ఎవరికి సరైన దృష్టి లేదో!

రమే : క్షమించు హేమా!

హేమ : అనవసరం. నాకు దృష్టిపోయింది. మళ్ళీ వచ్చింది. అసలు నీకు దృష్టి అన్నదే లేదు. అమాయకంగా దాని అని ప్రేమించిన నాలో స్వార్థం వుందన్నావ్! ఆ స్వార్థం నీలోనే కరుడు గట్టింది. నిజానికి నీకు దృష్టి లేదు. ఏ దృష్టి నాకు లేదని గౌరవభంగం అనుకున్నావో ఆ దృష్టే కాని, అంతకంటె ఉన్నతమైన అంతర దృష్టి, మానవుడికి అత్యవసరమైన అంతరదృష్టి అసలు నీకు లేదు. అలాంటి నిన్ను క్షమించటం అనవసరం.

రమే : హేమా!

హేమ : మిస్టర్ రమేష్!

రమే : ప్లీజ్!

హేమ : గెటౌట్!

రమే : (దగ్గరగా) హే . (దూరంగా) మా....

ఆలిండియా రేడియో హైదరాబాదు,
విజయవాడ వారి సౌజన్యంతో

కౌ ము దీ వి హా ర ము

శ్రీ ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి

కవితా సుందరి రమ్ము చేఁగలిపి ప్రక్కన్ నిల్చి నాయందమం
దివతాళించు భవద్భుజమ్ము నిడి రమ్మా కౌముదీ వేళ, నీ
పువుటంగమ్ములు సోఁక క్రొంబులకరింపుల్ పూవ నెమ్మేను త్రి
దివ మాధుర్యము చూరలాడి భువి కందిత్తున్ సుధాగీతముల్.

రావే బర్హిశిఖాచకచ్చకితనేత్రా! సాంధ్యవల్లీ స్ఫుర
ల్లావణ్యైక నిధాన మంజహాసితా! లక్షింతు నీ కోసమై
తావై శాఖ సితాభ్రఖండ రథమం దేతెంచి గోదావరీ
శైవాలి న్యవకంఠ కుంజములపజ్జన్ సుంత కాలూనుమా!

వేయి సువర్ణకాంత లోకపెట్టిన పవ్వివ హాస రాసులే
మో, యమరాసురోన్మథిత మోహనఫేనిల దుగ్ధసింధువే
మో, యనిపించు నేటిదరి పున్నమి వెన్నెల క్రొత్త సొంగులో
హో! యిటుచూడు! కోటి మధురోహాలు గొంతులు విప్పజూచెడున్.

నీకడగంటి గబ్బు దయనీయని నాయొక దీనవీణ, నీ
రాకలు లేని రాక యపురా! నునుకేకలు లేని పూవు, ఇం
కేకద! ఏది సుంత విదళింపుము నీ కరకంకణ ధ్వనుల్
శోకము శ్లోకమై పొరలు సూనృత మంగళగీత మాధురిన్.

నీరవ దూరదూరముల నిండిన వెన్నెల స్వీయ రమ్యతా
భారము మోయలేక విదుపన్ పిడిగిళ్ల కొలంది కుబ్బ కో
భారమణీయతల్ చెదరిపడ్డవి చల్లని మల్లెలాచు ని
తీరములందు, కివి నరుదేరుము పూవుల త్రోవలో వెత!

అవనియె పక్క తెల్లగలువై యిటు దేలెను చూడు చంద్రికా
ప్రవిమల పంకజాకర వరమ్మున, తుమ్మెద జంటవోలె నీ
పువు బారలగ విహారములు పోదము, జుమ్మని కంఠమెత్తి ఘూ
ర్ణవముల మారు మ్రోగ నరి క్రొత్తవి గీతము లాలపింతమే!

కౌముదీవిహారము

ఒకడ భరింపలేడు గద యుగ్మలి! ఈ నవచంద్ర చంద్రికా
ప్రకటిత విశ్వరూప బహుభారమనోజ్ఞత, రమ్ము సుంత చెం
తకు కేల్ హంసిపోలె సికతాస్థలిపై నడ లందగింప, నా
వకు తెరచాప లెత్తుదము గౌతమి యూయల లూవ హొంగుచున్.

*　　*　　*　　*　　*

[1]ఈ పల్లె యగ్రహారము
మాపట నిద్రించు నిట నమాయికముగ మా
జ్ఞాపకములు వెల్గించుచు
లోపల నేదేదొ స్వప్నలోకము విరియన్.

ఓహో! జ్ఞప్తికి వచ్చె నీనుహి చళుక్యోర్వీశు నాదార్య సు
శ్రీ హ్యాద్యాంబయి వెలసాచినది, ధాత్రి దేవతా పుణ్య రే
ఖా హాసుండకు చీదమార్యుని యమోఘాశీస్సు లాంధ్రేశు గ్రీ
వా హీరాంచిత హారశోభలయి వహ్వా! వెల్గుచే నేటికిన్.

వెన్నెల వెండిమెట్ల నరవింగొని మెల్లగ డిగ్గివచ్చు న
ర్యోన్నత రూపశాలి యెవరో!—అవునౌను చళుక్య మన్మథుం
డున్నటివారు నన్నయకవీంద్రులు! [2]నందమపూడి భాగ్య సం
పన్నుని కేలు కేలగొని వచ్చె నవాంధ్రము జూచువేడుకన్.

తొలి తెల్గుబాల ముద్దుల మాట గారవించి జాణ గీర్వాణితో జతలు కలిపి
వేంగి భూవిభు యశోవిమల కర్పూరముల్ రాకానిశీథియందు రంగరించి
వేదనోదిత మహా విపులార్థములు తెన్గు పల్కుపొందిక లోన పదునుపరచి
నారాయణుని తోడునన్ తెల్గు గాండీవ మెత్తి పూజల్లుల నెగురజిమ్మి
వ్యాసు గంభీరముద్ర, పంపన్న హాయలు కరుగబోసి త్రైలింగో క్రొమెఱుగులిడిన
ఆంధ్ర కవితాదిమార్గ మహాపథికుడు అతడుగో! మరల గౌతమీతీరమందు దోచె.

గౌతమి యొడ్డులన్ ముదురగాచిన వెన్నెలపాలపొంగులన్
ప్రీతి విడల్పలేక తెలిరేల విహారము సల్ప వచ్చిరే
మో, తెలుగుం బాలకుమారకు భూవిభుడుం గవిమిత్ర యుగ్మమున్—
మాగ్ర ధరిత్రిపై మమత మాయని తీయనగాదె! యేరికిన్

1. కొరుమిల్లి యగ్రహారము చంద్రగ్రహణ సమయమున చీదమార్యకు బ్రాహ్మణునకు దానమీయబడినది.
2. నారాయణభట్టు.

భారతం

వ్యాసు [1]సరస్వతిన్ అమృతభాండమువంటి కిరత్నమాగమం
బా సకలాంధ్ర సవ్యరుచిరమై తనియింప కవీంద్రమండలో
పాసిత రాజహంస గరుదంచిత భారతవాణి గౌరవ
శ్రీ పరిదంచలమ్ములకు జేర్చిన పుణ్యులకున్ నమస్కృతుల్.

కోరి కిరన్ని కారుచులకున్ నవజీవముపోసి కంఠముల్
దారకహారకమ్ముల దళత్తళలీన నలంకరించి క
ల్హారసుగంధముల్ తనువు లంటగ, గన్నపురంగు పన్న క్రొం
జీరలుగట్టి మాకు దయచేసిన సత్కవికిన్ కృతజ్ఞతల్.

నోరెరుగని ముని భారత
శారదరాత్రులకు ప్రౌఢ చంద్రముఖ శ్రీం
గారమయు చాతురీ సువి
హారములం గరపినట్టి ఆద్యాంధ్రకవీ!

ఒక సైకత స్థలి నొదిగి యచ్చర కన్నె లారవైచిన పట్టుచీర లనగ
ఒక శుభ్రపులినవేదిక నొల్కి జాల్వారు గోక్షీర సుమధుర కుల్యలనగ
ఒక కాశకుంజవీధిక చంద్రభాండమ్ము ప్రిదిలి చిందిన సుధాబిందు లనగ
ఒక నదీసలవేదిక తీర్చికై సేయు బొందు మల్లియ పూలచెండు లనగ
రాజరాజమహేంద్రు హర్మ్యమున నిలిచి, ఎన్ని శారదశోభ లీక్షించినావొ
కూడుగట్టిన సౌందర్య గుంఫనములు, తెల్గుభారతమందు ముద్రించినావు!

నీవు పెట్టినభిక్ష వెన్నెలలు మాకు
నీవుంకట్టిన రక్ష యాంధ్రికి మరమగే, *
ప్రతిరజతరాత్రి నీదు సంస్మృతులతోడ
అమృతకవితాలతాంగి ప్రత్యక్షమగుత!

1 వ్యాసుని సారస్వతము సరస్వతీ నదీప్రాంతమున [illegible] సత్యరుచులు కల్పించి [illegible] తెలుగులోకి గావించెనట.

* ఆంధ్రశబ్ద చింతామణి.

అంతర్వాహిని

హితశ్రీ

* గతసంచిక తరువాయి *

15

వసంత కిటికీలోంచి చూస్తోంది. అల్లంతదూరంలో కనిపించాడు పోస్ట్‌మన్ 'అమ్మయ్య!' అనుకొని ఆమె అతనివైపే ఆతృతగా చూస్తూ నిలబడ్డది. అతను వాకిలివైపే వస్తున్నాడు ఇవాళ తప్పక తనకి ఉత్తరం వస్తుంది ఆమె ముఖంలో ఆశ చిగురించింది

పోస్ట్‌మన్ వసంత ఇంటిమీదుగా పైకి వెళ్ళిపోయాడు. వసంతముఖం మబ్బుపట్టిన చంద్రబింబంలా అయింది. సరిగా చూశాడో లేదా! ఇవాళకూడా రోజూలానే గడిచిపోతుందా! ఆమె నిట్టూర్పు విడిచింది

ప్రతిరోజూ ఆమె ఎదురుచూస్తూ కూర్చుంది–విశ్వం కోసం, కేవలం విశ్వం ఉత్తరంకోసం ఆ రోజున అతను వెళ్ళిపోయిన రాత్రినుంచీ ఆమె మనసులో అదే దృశ్యం మెదుల్తోంది. గంభీర నిర్భర ప్రకృతిలో దూర దూరంగా వెళ్ళిపోతున్న విశ్వం, గాలివానలో తూగి పోతూ తడిసిపోతూ ఆ చిమ్మచీకటిలో మెరుపుల వెలుతురుతో ముందుకి సాగిపోతున్న విశ్వం ఎలా వెళ్ళివచ్చింది తను! తను చెయ్యదలచుకున్నది చెయ్య గలిగే దైర్యబలంతో అణచుకున్న కోరికతో నిష్క్రమిం చిన విశ్వం రూపమే ఆమె కళ్ళలో మెదుల్తోంది తను ఒక్కమాట అని వుంటే విశ్వం తనకింత దూరమై పోయేవాడుకాడు. ఆ సమయంలో తను దిగ్భ్రమ చెందినమాట నిజమే కాని సరైన సమయంలో తనకి ధైర్యం లేకపోవటం దురదృష్టం అదే పరిస్థితిలో విశ్వంకాక మరోవ్యక్తి అయివున్నట్లయితే తనపరిస్థితి ఎలావుండేది! అయినా విశాలహృదయుడు మహోన్నతిక కీర్తింపవచ్చాడు. క్షణికంగా ఉద్రేకానికి లోనైనా పగ్గాలు పట్టుకుని నిలదొక్కుకోగల ధీరుడు. మనసిచ్చి మాట్లాడాలనిపించే ఆత్మీయతకల సహృదయుడు.

ఆ మర్నాటినించి వసంత, విశ్వం మళ్ళీ వస్తాడని ఎదురుచూస్తూ కూర్చుంది. రోజులు గడిచిపోతున్నా ఆమె నిరాశ చెందలేదు కాని ఆమెలో పూర్వపు ఉత్సాహం లోపించింది మళ్ళీ నాటక సంఘంవారి నాటకంలో పాత్ర స్వీకరించిందిగాని రిహార్సల్స్‌లో పూర్వపు ఆసక్తి, ఉత్సాహమూ లేవు.

రంగారావు ఒక్కడే నాటకసంఘ సభ్యుల్లో తనకి స్నేహితుడైన విశ్వం చెప్పింది ఆమెకి గుర్తుంది అతన్ని అడిగింది విశ్వం విషయం తనకి అతని విషయమేమీ తెలియదన్నాడు రంగారావు. ఆమె కోరికమీద విశ్వం తండ్రిని కనుక్కున్నాడు కాని ఆయనకూడా విశ్వం అడ్రసు చెప్పలేకపోయాడు. ఏదో ఉద్యోగం దొరికిందని విశ్వం రాసిన ఉత్తరం తరవాత అతని దగ్గర్నించి మళ్ళీ ఇంకొక ఉత్తరమేమీ అతనికి రాలేదు అన్నమాటే చెప్పాడు తనకి విశ్వం విషయం జాగ్రత్తగానే ఉంచనీ, ఒకవేళ ముందో ఉత్తో ప్రయత్నాలేమైనా చేస్తున్నా తెలిపానని అన్నాడు

రంగారావుకి వసంత పరిస్థితి కొంత అర్థమైంది. ఆమెతో విశ్వానికి ఉన్న పరిచయంకూడా అతనికి తెలుసు. అందువల్ల ఆమెపట్ల సానుభూతి పూర్వకంగా ప్రవర్తించసాగాడు వసంత నాటకసంఘం వారి నాటకంలో పాత్ర స్వీకరించటానికికూడా రంగారావే కారణం అతను ఒకరోజున వచ్చి వసంతని ప్రాధేయపూర్వకంగా అడిగాడు. ఎంతైనా అతను విశ్వం స్నేహితుడు అ గౌరవంవల్లనే ఆమె ఒప్పుకుంది.

వసంతపట్ల ఎంతో గౌరవంగా మాట్లాడితే అతనొక్కడు. విశ్వం వెళ్ళిపోయినప్పటినుంచీ అతను తన వ్యక్తిత్వంతో నాటకసంఘ కార్యకలాపాలు నిర్వహించసాగాడు. వసంతకి విశ్వం విషయాలు ఏమైనా చెప్పేది అతనొక్కడే తీరిక దొరికినప్పుడు ఇద్దరు విశ్వాన్నిగురించి మాట్లాడుకుంటారు. విశ్వం మీద రంగారావుకి అభిమానం ఏర్పడటానికి ముఖ్య

కారణం అతను తన గానాన్ని ఏ విధమైనా లేకుండా మెరుగుపర్చుకోవటం

రోజులు గడుస్తున్నాయి. నటీన్యత్రాలు అన్నీ దస్తూరు పనంతని సందర్భంగా చేస్తున్నారు. ఆమె చేత చివాట్లు తింటూనే ఉన్నాడు. రిహార్సలు అయేసరికి ఒక్కొక్కసారి చీకటిపడితే ఇంటి దాకా దిగబెట్టి వస్తున్నాడు. ఆమె చిరాకు పడుతూనే ఉంటుంది. ఆ సమయాల్లో ఆమెకి విశ్వం జ్ఞాపకం వస్తాడు. మొదటిసారి విశ్వంతో కలిసి ఇంటికి వెళ్ళిన వేళ తన జీవితంలో మరపు రాదు. తెచ్చిపెట్టుకున్న సంస్కారం కాక వ్యక్తిత్వంలోనే ఉన్న ఆ మాట మంచితనం తన హృదయంలో వయ్యిరాలు మెరిగిస్తుంది

“నేను కవిని కాను” అన్న విశ్వం మాటలు జ్ఞాపకం వస్తే నవ్వొస్తుంటుంది. ‘కవిగారూ’ అని పిలిచినా డట. ఆయన కవి కాకపోతే మరెవరు?

“క్లాస్లో చూస్తే చిత్రకళ ఉండట” ఆ విషయం తెలుసుకొస్తే తన నగ్న చిత్రం వైపు చూడకుండా ఉండలేదామె.

ఆమె ఒకసారి రిహార్సల్‌లో ఉండగా ఆ మాటలు జ్ఞాపకం వచ్చాయి. హృదయంలో ఏదో భావం పెల్లుబికింది. ఎంత అణచుకున్నా అణగలేక పోయింది. మరొసారి ఇంటికి వచ్చి తన చిత్రం ముందు కూర్చుంది.

తన చిత్రం అసంపూర్తిగా వొదిలేసి వెళ్ళిపోయాడు విశ్వం. కనీసం ఆ చిత్రం పూర్తి చెయ్యటానికైనా ఆయన తిరిగిరావాలి. వచ్చితీరతాడు. తన బొమ్మ తయారు చేస్తానని మాట ఇచ్చాడు. మాట తప్పే పెద్దమనిషి కాడు విశ్వం.

కన్నీళ్ళు గ్రుక్కుకుంటూ తపంతకి. విశ్వం పెద్దమనిషి, అంతకంటే పెద్దమనిషి ఎవరైనా ఉంటూ లేరా తన దేహానికి మాత్రం అతీతం తన చిత్రం అసంపూర్ణంగా మిగిలిపోతే తన జీవితమూ అంతే. ఏ సుఖం పొందించినా ఆ చిత్రం పూర్తికానిదే తన జీవితం సఫలం కాదు.

తను ఇదాకి ఆ చిత్రానికి మన్న అనిరాభావ సంబంధం ఉంది. అందులో తన దాంపత్యరూప మే కాక అంత సౌందర్యం ఉంది. అది విశ్వానికి తెలియక పోవచ్చు. హృదయం రగరంజితమైన తన గుండెలోని ప్రణయరాగదీప్తులు చిత్రించ టానికి విశ్వం ప్రయత్నిస్తాడు. ఆ రసరేఖల్ని ద్యోంచి నవాడు విశ్వం. ఆ అనురాగానికి అలంబనం అతనే అని విశ్వానికి తెలియకపోవచ్చు. కాని అతని కళా సృష్టిలో, నేత్రద్వయం ఆ సత్యాన్ని వెల్లడిస్తూ చాటుతూనే ఉంటుంది. తన సృష్టిలో తన హృదయం ప్రకటించబడుతుంది. చిత్రంలో విశ్వం హృదయం తను స్పష్టంగా చూసి గ్రహిస్తోంది

ఆ చిత్రం తనది కాదు. రెండు మానవ హృదయాల్లోని రాగోదయ దృశ్యం.

16

అదృష్టవశాత్తూ విశ్వానికి ఒక వారపత్రిక కార్యాలయంలో ఉద్యోగమైంది. జీతం చాలా తక్కువే. ఏదైనా విశ్వానికి ఆ ఉద్యోగం నచ్చింది. ఏ ఆఫీసులోనో గుమాస్తాగా చేరటం కంటే అతను దరిదించి కావో కూడా పనికొచ్చే పత్రిక రచయిత పదవిలో ప్రవేశించటం అతనికి ఉత్సాహాన్నిచ్చింది. శ్రద్ధగా పనిచేయసాగాడు. అతని రచనలవల్ల పత్రికి కూడా కొంచెం ప్రతిష్ఠ లభించసాగింది.

'ఎలక్షను పాకాలంటారే అది నిజమే ఐంటావా రామయ్యా? అసెంబ్లీ పోకాలు అమ్మకాని కన్నా మిన్న అంటేమూనా అతిశయోక్తి ఏమీ వుండదుగాని.

'అసంబద్ధంగా మాత్రం వుంటుంది' అంటూ వంటయింట్లో అప్పల్లలు నవ్వుకుంటున్నారు. కాని అవన్నీ రంగనాథానికి వినిపించడం లేదు

. మగవాళ్ళు చేతిపాకాల కేమిటయ్యా యీ పిచ్చిపుగాకాల్లో భాగవతం? ఆహాం నాకు తెలియ కడుగుతాను అభిమానికి, అసలిడికి ఏ ఏ కూరలో ఎంతెంత చింతపండు వేయాలనో తెలుసా? అంట— రంగనాథం పాకశాస్త్రంలోని ముగ్గు వంటింటిలోని వాటికి చర్చలకు కడుపుబ్బ నవ్వుతూంది నవ్వలేక పడి చస్తున్నారు

ఈ పాకశాస్త్ర విమర్శలకు మొన్నటి మొన్నటి పెదవి పై నవ్వుతో పంతులు బదులిస్తూనే ఉన్నాను. కాని జవాబుల వపిళ్ళించే ప్రశ్నలు గాల్లో. రంగనాథంలో రంగనాథం భోజనకార్యక్రమం గంటలో పూర్తి

చేసుకుని లేచాడు. తాంబూలం వేస్తూ పుణ్యం చేయ్యాక కదులయ్యాడు.

పంతులుగారి శరీరం మృత్యువుతో సంచరిస్తున్న మాట నిజమేగాని మనస్సు ఎక్కడో దిక్కడో సంచరిస్తూవుంది. తొందర తొందరగా యింటిలోని పనిని నిర్వహించి వచ్చి యిచ్చే దీటువీనికోసం బయలుదేరి భోగముదానలా రంగనాథాన్ని విడిచి రామయ్య పంతులు పేట్ తెలియకుండా బయలుదేరాడు మండు టెండలో చెమటగా చిత్తడియౌతున్న కోటు సవరించుకుంటూ పంతులు పేట్ తెలియకుండా వెళ్ళాడు దర్గాగునికి నమస్కరించి ఎగు రాతెంబట ఎండలో మాడిపోతున్న బట్టల వానిపైని తాటిపండు పడుతుందట అప్పుడు. ఆ మాటలు వినబడింది. పంతులువద్ద అక్షరాలా నిజమైనది. పేట్ తో యింటిలో లేదు న్యాయార్థం బయట పోయి వెళ్ళాడు. వారంతో జాల్లో గానిరాదు. చిన్నదు పడిగా రామయ్యపంతులు నిలచి వున్నాడు. ఇప్పుడింకా రాజీనంగావుంది పరిస్థితి మాతాకుదైన పంతులు పూరిలి పుత్తిరంగా నడిచి ఒక చిన్న దారిలో కూడున్నాడు. రెండు ప్రక్కలా ప్రహ్మలుకే మంద్లు కూడా పంతులుగారిని తమవైపు మర్చించుకోలేక పోయాయి. అలా తప్పడి ఏడకోయిన పంతులుకు మొలకెత్త వచ్చేపని తత్తరపాటు కలిగింది. కోటువను ప్రహ్మలోన్న మండుతను దులుపుకుంటూ వడివడిగా యింటికి నడిచాడు

మహామేధావి జాన్ రస్కిన్

శ్రీ రెండుచింతల లక్ష్మీనరసింహశాస్త్రి.

జననము, బాల్యము ·

జాన్ రస్కిన్ క్రీ॥ శ॥ 1819 సంవత్సరమున లండనులో జన్మించెను. ఇతని తలిదండ్రులు విద్యావంతులు నీతిమంతులు నగు స్కాచ్ సంతతులు. వారికి నితఁ డేకపుత్రుడు. ఇతని వ్యక్తిత్వమునకు కారణములైన సకల కళావైభవములు బాల్యమునుండి లభించిన సంస్కారమంతయు బైబిలుకు సంబంధించినదే యగుట చేత నతని వాఙ్మయాంతయు విదుషాగరము వలె జీవితము గడిపెను.

బాల్యమున నతని దెంతయో ఎక్కువ స్వాతంత్ర్య దశ, ఎవరి సహాయమును ఎక్కువ యాచింపక కాలమునంతయు ఒంటరిపాటున గడిపెను. ఇట్లు వృథాగా కాలము వెళ్ళబుచ్చుటకు గారణము మనుష్య విహారములేని పర్వతాంతపురము కావచ్చును. తన తలిదండ్రుల కితఁ డొక్కఁడే సంతానమగుట చేత వినోదము లేకుండెను. అన్నియును సమకూర్చుటయు తన్ముఖ్య సమయముగా నుండెను. ఈ విషయములో రస్కిను యొక్క బాల్యదశకు గోరా యను కవులకు చెందిన మరొక ప్రసక్తి ధారుణ కొన్నెలు బాల్యమునుండి ఫలించుచున్నది. కోర్రెలు బాల్యము బాలస్వప్నవిస్మయములతో గడచెనని మనము వినుచున్నాము. రస్కిను తన బాల్యమునుగూర్చి వ్రాయుచు నిట్లు వచించెను "నా బాల్యమునకు తగిన సాధనయు, నా సహాయమునకు తగిన పరీక్షయు, నా ధైర్యమునకు తగిన నిర్ధారణయు లేకపోయెను" ఇటి యాననుకూలపరిస్థితులలో నున్నను గాఢశిల్పముతో డను ప్రకృతిసౌందర్యమునెడ నతనికి మమత బాల్యముననే కలిగెను. విహారములేని రస్కిన్ కళలో నుంచి యభిరుచి కలవాడయ్యెను. ప్రఖ్యాత ప్రకృతిచిత్రకారుడు టర్నరు అనువాని చిత్రముల తిలకించుచు నతని కీర్తిని 1837లో తన సహపాఠియైన టర్నరును గూర్చి యొక ప్రశంసాత్మకమైన వ్యాసము వ్రాసెను. తరువాత కొన్నియేండ్లకు 'మోడరన్ పెయింటర్స్' అను గ్రంథములో టర్నరు చిత్రములయందలి సూక్ష్మాంశములు వివరించుచు నెక్కుడుగా ప్రశంసించెను.

విద్యార్థిదశ

రస్కిన్ యొక్క ప్రాథమిక విద్యాభ్యాసము తండ్రి యింటివద్దనే జరిగెను. మరుసటిదేండు నతనికి తల్లి పరిశుద్ధ బైబిలు మొదలగు విద్యలు నేర్పు చుండెను. అందులో కవిత్వము శిల్పము, స్వరవిద్యాగరిష్ఠము, భూగర్భశాస్త్రములు మొదలగునవి చేరియుండెను. డాక్టరు ఆండ్రూస్ అను వారితో గ్రీకు భాషలో కొన్ని పాఠములు నేర్చుకొని తెలిసిన మంతయు నతని తెలివి వ్యక్తముగా నిర్వహించుచుండెను. డాక్టరు ఆండ్రూస్ ప్రాచీన పండితుడుగా పేరు గడించినను అతనినుండి రస్కిను నేర్చుకొనిన గ్రీకు అత్యల్పమనియే చెప్పవలెను. తరువాత రెవరెండు డుత్వాయిట్ డేల్ అను విద్యావేత్త పాఠశాలలో రస్కిను రెండేండ్లు చదివి ఆక్స్ఫర్డుకు వచ్చెను. ఆక్స్ఫర్డులో కార్పస్ క్రిస్టి కళాశాలలో చేరి చదువ దొడగెను. అతనికాలములో తన కుమారుని చెంత నుండవలెనని తలిదండ్రులు కాంక్షించిరి.

విద్యార్థిదశలో కూడ చాల కాలము జరిగిన తన ధనో కవిత్వముపై నెక్కుడు కాంక్షించెను. సహపాఠకుడైన వారిని మూడవ దాతృత్వమునకు గ్రహము. కాని కుమారునిగా తీర్చిదిద్దుటకు నీ చర్యపై నాతని కోరిక నెరవేరెను. ఆక్స్ఫర్డులో ఆరోగ్యము చెడిపోవుటవల్ల నతని చదువు కొంతకాలము ఆగెను. నిరంతర కావ్యపఠనము చేయుటలు నిరతముగా సాగెను. ఆంగ్లమున కవిత చెప్పినందుకు న్యూడిగేట్ ప్రైజును సంపాదించెను. ఆ పద్యమునకు కొంత దేశము కాన నక్షత్రపు పశ్చిమ భారతదేశమునకు చెందినది. పద్యము పేరు సాల్ సెట్ అండ్ ఎలిఫెంటా (Salsette and Elephanta) ఈ పద్యము భారత దేశములో వైస్రాయి సంబంధము కలిగిన ఘటనల నిట్టివి కలవు. 1841 లో నతడు బి. ఎ డిగ్రీని పొందెను.

రస్కిను కళను, సాహిత్యమును బాగుగా వర్ణించెను. గ్రీకు లాటినుభాషలలో పండిత్యము పొందినట్టి వారు గడించుచున్న కీర్తి! వీరిలోను, విద్యార్థుల యాత్ర దినములలోను అతడు చాలా విహరించియుండెను అట్టి కీర్తి! తలిదండ్రులతో గలిసి విరివిగా భ్రమించుచు పర్యటించెను. రూమ్, జెనీవా, పిసా వంటి మహానగరముల సందర్శనము అతని మనస్సున గొప్ప ముద్ర తీర్చినది. మిల్టన్, అరిస్టాటిల్ విషయములలోనే ఆక్స్ఫర్డు రస్కిను విద్యాలయములో శిష్టి యాతనానుండు పాండిత్య కాలేదు.

జీవితలక్ష్యములు, ఆశయములు.

1858 సంవత్సరములో ఆక్స్ఫర్డులో బయలుదేరిన కాథలిక్ పునరుద్ధరణోద్యమము నీతనిపై శ్రద్ధయు ప్రభావము చూపలేదు. కార్డినల్ న్యూమన్ కూడా నీతనిపై ఏవిధమైన ప్రభావము చూపలేదు. కార్లైలుతో నిత కలయికలో నిలబడెను ఈ ఇద్దరు మేధావులు ప్రొటెస్టెంటు క్రైస్తవులకి మధ్యయుగము నాటి జీవిత పద్ధతులను, వాటికి గల ఆదరించిరి కాని అధునికమును, జీవితమును ఆదరింపరైరి ఈతడు తన నిర్మాణ విచారముచే మధ్యయుగాచారములను పునఃస్థాపన చేయుటలో గల యంత్రములను భేదించెను బైబిలులో గల ప్రతివాక్యము అక్షరాలా నిజమని యాతనినమ్మ డార్విన్ పరిణామవాదము క్రైస్తవమత సిద్ధాంతములకు విరుద్ధమైనదని నిరూపించి దానిని నిరాకరించెను అయినప్పటికిని క్రైస్తవమతమునందాతని విశ్వాసము గతితరముగానే యుండక తీవ్రముగా జీవ యాత్ర గడుపుటలో పట్టుదలయు పెంచెను.

అతడు తన తండ్రినుండి వారసత్వముగా హక్కు గలిగి పొందిన ధనమంతయు దానధర్మములకు, సంఘ సేవకు వినియోగించెను పుస్తకములకైనచ్చు చాలా యాయముతోడనే యాతడు జీవితాంతమువరకును కొనసాగ కీర్తి డయ్యెను కొన్ని సందర్భములలో వాతడు పుస్తకములను వ్రాసి తానే యచ్చొత్తించి, పాఠకులకు స్వయముగా సమ్మెదివాడనికూడ తెలియు చున్నది. వ్యాపారదృష్టిని, మధ్యలాభము తీయు వారిని నిరుత్సాహపరచవలెనని యాతడు పెద్ద తీడన లపకరించెను. ఈ సిద్ధాంతమును స్వయముగా వాదరణలో పెట్టుటకో యనునట్లుగా పైరీతిని

గ్రంథవిక్రయము పెంచెను. ఇట్లు ప్రచురించిన గ్రంథములలో 'ఫోర్స్ కావిజెరా, ది ప్రాక్టికల్' అనునవి ముఖ్యములు. వీని వ్రాతయు స్వహస్తముతో చిత్రపటములు తయారుగా చేసినవికూడ తెలియుచున్నది.

రచయితృదశ

ఇతని సాహిత్యసరణిలో దశాకాలము రెండు దశలుగా విభాగింపబడియున్నది వీనిలో మొదటిది 1860 తో సంతరించుచున్నది. రెండవది 1860 నుండి 1888 వరకు విస్తరించియున్నది ఈ రెండుదశలలోను ఇతడు వ్రాసిన గ్రంథములు ముప్పదివరకు మన్నవి. మొదటిదశలోని గ్రంథములకును, రెండవ దశలోని గ్రంథములకు గల భేదము స్పష్టముగా నీ రెండుదశలలో వెలువడిన గ్రంథములోని దారాపవురుములలో నిచ్చిన యుపన్యాసములే కుటుట. వీని వాతను కొలదియగుట్ల లతో గ్రంథస్థము కావించెను.

మరొక భేద మేమన క్రీ శ 1860 వరకు నీతడు తనరచన లన్నిటిని కళాపరముగా కొనసాగించెను. 'ది సెవన్ లాంప్స్ ఆఫ్ ఆర్కిటెక్చర్' అను గ్రంథము నీవాళకు చెందినది 1861 నుండి యాతడు భిన్నదృక్పథము కలవాడయ్యెను. కార్లైలువలెనే యాతడుకూడ సాంఘిక పారిశ్రామికరంగములో చెడో తీరనిలోటు కలదని భావింపదొడగెను. కళారంగమునుండి వైదొలగి యాతడు క్రమముగా ఆర్థిక, సాంఘిక సమస్యలను చర్చించుటకు కలమును, కాలమును వినియోగింప దొడగెను. ఈమార్పు కలిగిన కాలములో రచింపబడినదే "అన్టు దిస్ లాస్ట్" అను గ్రంథము. ఈ గ్రంథమును వ్రాయుటతో తనజీవితాశయము, జీవితగమ్యము సిద్ధించినటుగా రస్కిను భావించెను. మన జాతిపితయగు గాంధిమహాత్ముని మనస్సుపై నీ గ్రంథము చెరగనిముద్ర వేసినదనియు, భారతజాతి మహోదయమునకు దరణా ఉద్యమము రస్కిన్ యొక్క మహోపదేశ ఫలితమేయని చెప్పినచో అంతయూ నీ గ్రంథప్రాశస్త్యము తెలియజేయుచున్నది దీని తరువాత వ్రాయబడిన రెండు గ్రంథములు మునేరా పల్వరీస్, ది క్రౌన్ ఆఫ్ వైల్డ్ ఆలివ్ అనునవి. వీనిలో కడపటిది ఆర్థిక పారిశ్రామిక సమస్యలను చర్చించుచున్నది, 'యుద్ధము' అనువిషయముపై వాదడిచ్చిన యాత

మహామేధావి జాన్‌రస్కిన్

శాస్త్రము అతని యనన్యసామాన్యమేధాశక్తియు, తర్క శాస్త్రపటిమయు, విశాల పాండిత్యగరిమయు చాటు చున్నవి.

ఇతని తొలిదశకు చెందిన ది సెవెన్ లేంప్స్ ఆఫ్ ఆర్కిటెక్చర్ అను గ్రంథము గురించి యిందుకు ప్రస్తావించెదను. ఇది యొక విమర్శక గ్రంథము. కళకు నీతికి అన్యోన్యసంబంధము కలదని యీ గ్రంథమున నితడు ప్రకటించెను. ఇందలి భావములు విశాలదృష్టితో నేర్పరించబడినవి. ఇతని మతము ప్రకారము శిల్పానికి గల యేడు దీపికలు వరుస 1. త్యాగదీపిక 2 సత్యదీపిక 3 అధికారదీపిక 4 సౌందర్య దీపిక 5. జీవనదీపిక 6. స్మృతిదీపిక 7 వినయదీపిక. రస్కిన్ పరిశీలనలో నీతి తప్పిన యే శిల్పమైనను ఈ యేడు దీపికలలో నేదో యొకదానిని కించపరచక తప్పదు. అధికారదీపికవలన నొక మహోత్కృష్ట మేన్యము కలదనియు, తనకేదైతే దానవుడు పరిపాలించుచున్నాడనియు నీతడు వ్యక్తపరిచెను, రస్కిన్ మతము ననుసరించి మహోన్నతములన్నియు దానవుని పరిపాలన దక్షతను, సహాయకారియగు శక్తిని తెలియజేయుచుండగా నున్నవని తెలియుచున్నది. సౌందర్యదీపికవలన ఆనంద మూర్త్యవ్యక్తమగుచున్నదనియు, దీనిచేతనే మానవుడు సహాయకారియగు శక్తికలవాడై యున్నాడనియు నీత దుద్ఘాటించెను.

పరిపాలనచతురత భవనములయొక్క ఉనికి, విశాలతలోను, సంకలనవిధానము పరిష్కృతియు యందును నిండియున్నదని యాతని వాదము. ఇట్టి తిక్కన దీపికలనుకూడ నీత దుద్ఘాటించెను. ఈ దీపికల ను గూర్చి విమర్శించుచు ఆఫ్ మోర్ దిస్ గేట్ అను వాతని ఇట్లు వ్రాసెను "పటుదల, కల్పన అను రెండు గుణములు మాత్రమే భవననిర్మాణశిల్పమున కావశ్యకములు. అధికారదీపికలో మాత్రము తిక్కన యున్న దీపికల గుణములు సమీకృతమైయున్నవి" ది సెవెన్ లేంప్స్ ఆఫ్ ఆర్కిటెక్చర్ వలన రస్కిను గ్రీకుదేశపు తత్వవేత్త ప్లేటో రచనలచే ప్రభావితుడై యుండెనని విదితము. ఎట్లనగా ప్లేటో ననుసరించి సౌందర్యమునకు, పావిత్ర్యమునకు, సత్యసమానత్వము కలదు. రస్కిన్ కూడ నీ సిద్ధాంతమునే ప్రతిపాదించెను. రస్కిన్ వాదము ప్రకారము ఒక కట్టడమువల్ల దాని యొక్క ఆకారము లేక ఉద్దేశ్యము తెల్లమగుననియు, అంతేకాక భవననిర్మాతయొక్క ఆత్మశక్తులకు కూడ అందు ప్రతిఫలించుననియు తెలియుచున్నది. ఒక దేశముయొక్క వ్యక్తిత్వము, శీలము ఆదేశమునందలి గోపుర ప్రాకారాదుల నిర్మాణమువల్లనే వ్యక్తమగునని రస్కిను తెలిపియుండెను. ఈ విధముగా నితని గ్రంథములయందలి విషయము లనంతవ్యాఖ్యానములుగా నున్నవి.

ఉద్యోగిదశ

1854 లో నతని తండ్రియు 1874 లో తల్లియు స్వర్గస్థులైరి. 1870 నుండి 1878 వరకు నాతడు ఆక్స్‌ఫర్డులో లలితకళలకు స్లేడ్ ప్రొఫెసరుగా నియమింపబడెను. ఆ పదవిలో నుండగా కళను గూర్చి యాతడిచ్చిన యుపన్యాసములన్నియు నొక సంపుటిగా వెలువడెను. కాని యాతని ఉద్యోగపదవిలో చేసిన సంఘసేవకంటె నితరవిషయముగా అనగా విద్యార్థి సహాయకేంద్రములలోను, కార్మికుల సభలలోను, ఇంకా ఇతరత్ర యుపన్యాసములద్వారా చేసిన సంఘసేవయే గణ్యతరము. ఈ కాలములోనే యాతడు కొన్ని గ్రంథములను, కరపత్రములనుకూడ ప్రచురించెను. 1883 లో మూడవసారి యాతడు స్లేడ్ ప్రొఫెసరుగా నియమింపబడెను. కాని అతని యారోగ్యము భగ్నమయ్యెను. విరమింపవలెనని యాతడు సమయముకై అనగా 1884 వ సంవత్సరాంతమువరకు ఆక్స్‌ఫర్డు విశ్వవిద్యాలయములో నొక శాంతప్రయోగశాలను తెరచు సందర్భమున గావించబడిన జంతువధకు అభిప్రాయము తెలుపుచు నాతడు పదవికి రాజీనామా నిచ్చెను.

చరమదశ :

క్రీ. శ. 1871 సంవత్సరమువరకు నాతడు లండనులో తన తండ్రిగారి గృహమున నివసించుచుండెను. ఆ సంవత్సరమునందే అతని తల్లి చనిపోవుటతో నాతడు లంకాషైరులో బ్రాంట్‌వుడ్డు అనుచోట గల ఎరుష్ను తీరమున నొక భవనము కొనెను. అచటనే యాతడొక కుటీరపరిశ్రమను పలురకముల పూలమొక్కలను పెంచెను. ఆ ప్రశాంత వాతావరణములో నాతడిరువది సంవత్సరములు గడిపెను. ఈ కాలములోనే యాతడు 'ప్రెటరిటా' అను పేరుతో తన జీవితచరిత్రసంగ్రహమును ప్రకటించెను. ఇందులో ఇరువై భాగములు కాగ మూలు వ్రాయవలెనని తలంచెను. 1886 వరకు సంపూర్తించిన

యూతని చింతనీలేపములున్నయు నీ సంపుటములలో విభజించబడెను. కాని యాటుతీగనాటి దైహికముగా జాతి దళిసుడైపోయిన కారణమున కాలమునందెను పతనమందినములోను, ఈ నవమందిరములో నూ మూర్తియే గనిపుదుండెను. క్రీ. శ. 1900 సంవత్సరము జనవరి 18 వ తేదీన నతడు ఇన్ఫ్లూయెంజా జ్వరమునకు గురియై అటుపైన రెండువారాల కిహలోకయాత్ర చాలించెను.

ఈ విధముగా విక్టోరియను కాలమునకు చెందిన యొక మహామేధావి జీవితకథ ముగియుచున్నది. అయితే యీ విశ్వసాహితీ చరిత్రలో నీతనిస్థానమెందు కొన్ని ప్రావణ్యత్వము, అజరామరము దాని నిందుక విశదీకరించి యీ ప్రసంగమును ముగింతును.

రస్కినుయొక్క సాంఘిక దృక్పథము, ఆర్థిక రాజకీయ సిద్ధాంతములు

ఇతడు తన రెండవ సాహిత్యదశలో నడుగుండి, ఆర్థిక సాంఘిక సమస్యలవైపు దృష్టి మరలించెనని ముందటి తెలిపియున్నాను. ఇంగ్లండు కారణములు బహువిధములుగా నున్నవి. ఇతని సమకాలికులును, విక్టోరియను కాలమునకు చెందిన మరో ప్రసిద్ధ రచయితయును కార్లైలు తోడి సన్నిహిత సాంగత్యమే యొక కారణము.

ఇంకొక కారణ మానాటి సాంఘిక పరిస్థితులు ఇతని చాల భయాందోళనలను కలిగించుచుండినగా నుండుటచే రస్కిను అధికారికముగా జెప్పనడిచిన గతి శోధించి ఈ యూరోపీయ రాజకీయ సమస్యలను చర్చించుచు పుస్తకములు వ్రాసెను. కార్మికుని మితిమీరిన శ్రమయు దానికి తగ్గ ద్రవ్య ప్రతిఫలమును పొందని కలవర పరచెను. అంతియు కాక పెరిగిపోవుచున్న పెట్టుబడి తత్త్వము ఆరితటకేసెనవియు నీతడు తలంచెను. ఈ యూరోపియదేశముల ఫలితమే ప్రాన్సు అను నవ జాతీయము సంపద దినదినాభివృద్ధి చెందుచుండెను. కాని కొద్దిమంది భాగ్యవంతుల చేతిలో సదిగిపోయినందున పెక్కుమంది కార్మికులెల్లరు దురవస్థ యనుభవించుచుండిరి. ఎనిమిదాండ్రు యుజమానుల దయాదాక్షిణ్యము లపై నాధారపడియుండిరి.

1890 నాటు బ్రిటిషు పార్లమెంటు కార్మిక పక్షు మేర్పాటయెను. మధ్యతరగతివారులు వాణిజ్యము ఉత్పత్తి, యాంత్రికశక్తిద్వారా వృద్ధిచెందుటను గాము మధ్యయుగాలే రమ్మని ఘోషించదొడగెను. ఇదర్శనము వృద్ధిచెందుచున్న రాజకీయమునకు లోకమునకు నడుమ స్పర్థ పెంపొందిన యంత్రములను గాకుండ పోవునగియు వారు ఘోషించదొడగిరి వాణిజ్యము, విద్య వృద్ధిచెందినతో దారిద్ర్యము యూపుమాసిపోవునియు, శేషములూగూడ అంతరించియు వారు తలంచుచుండిరి. ఇంగ్లండు యొక్క అభ్యుదయము ప్రపంచాభ్యుదయమే యని వారభిప్రాయపడిరి.

ఈ అభిప్రాయములు రస్కిను కేంతమాత్రము సమ్మతములు కావు. పేదవారియున్న సంపన్నుల అత్యధికమగుటయు, పేదవారియొక్క దారిద్ర్యము వల్లనే యూ అత్యధిక సంపద నిర్ధనులు యీయటట పెంపొందునని యీతడు నమ్మెను. శాంతినిర్మాణ రాజతంత్రజ్ఞ లెంత గంభీరముగా ప్రసంగించినను, యుద్ధములు రాక మానుటలేదనియు, బహుశా ఆ పెరిగి కొండెమునకే యుద్ధక్షేత్రములుగా మారునయు, ఇంగ్లాండు ఆజ్ఞాసైనిక పతనమునకు తెరతీయుటయు చూచి శాంతియే వీరి లక్ష్యమని యెంతగా తలపోసెను నమ్మలేకపోయెను రస్కిను మనస్సు వగచెను. ఓ వైపున సాయుధీకరణములో పెద్ద రాజ్యము లవిగాయముగా పోటీపడుచు, వింకొకవైపున 'శాంతి! శాంతి!' యని నినాదములు చేసిన శిక్షణము విస్మయాలరవి యూరోపు దృష్టాంతము రస్కిను జీవితాంతరము గూడ నీ పోటీ సాగుచునే యున్నది. ఇప్పుడిది రష్యాను మాచిలిట్లు గా కొన్ని ఐరోపా ఖండములకే కాక యూరోప్ పరిధివరకు విస్తరిల్లినది.

ఈ సమస్యలను చర్చించుచు స్వపితోవనే రస్కిను పని, వాణిజ్యము, యుద్ధము అను విషయములపై నుప న్యాసములు గావించెను. కార్మికుని సంతోషము లేని పని, విద్యాయు కర్తవ్యము, ధనాంకరము కేం 'పని'—ఉద్యోగులకు లాభము చేకూర్చు నవము తెచ్చి పెట్టు వాణిజ్యము, కృతిచే పెనుకుడైనవారి వడుగు పెట్టి క్రోధావేశములు తెరచు, సైన్య బలిదానముచేత రాజనీతిజ్ఞుల యమకాసముచే పెంపొందిన యుద్ధము— అను నీ మూడువిధములపై వారిడిచ్చిన యుపన్యాస ములు అన్ని కాలములకు, అన్ని జాతులవారికి నీతిబోధక ములుగ వాక్యములుగా నుండగలవు. ఈ యుపన్యాస ములలో రస్కిను ఓ గాఢమైన నిజమైన, ఒక ప్రవక్త వలెను నిలబడెను. అనేకులను పరిశీలించిన కొన్ని

మహామేధావి జాన్‌రస్కిన్

లోకమును ప్రేరేపించి మార్పులు ప్రవర్తకులై స్థిరముగా దశాబ్దములు నిర్వహించుచు రస్కిను ఈ రెండు శాఖలలోను పేరొందిన విలువను అతని జీవితకాలములో ఈ అభిప్రాయములన్నియు మహోన్నతములుగా ప్రోత్సహింపబడెను అతని జీవితానంతరము కాలములో వికసించి ఆచరణ సాఫల్యము లభ్యమైనది.

రస్కిను ఇచ్చిన సందేశము.

అన్‌టు దిస్ లాస్ట్ అను గ్రంథములో రస్కిను ఆచరణసాధ్యము కాని మహాదర్శములను ప్రతిపాదించెనని చాలమంది నాడు ఆక్షేపించిరి. కాని అది నిజము కాదని కాలమే నిరూపించినది. కార్మికపక్షమునందే యొక ప్రధాన రాజకీయపక్షము ఏర్పడి దేశము పాలించిన విధానము పలు సాంఘిక మార్పులను సాంప్రదాయము మార్చి యావద్దేశ అభిప్రాయము మారిపోవుచే ఆరు యుద్ధకాలములను దాటగలిగి శాంతియుతముగా ప్రభుత్వము నిర్వహించుట కవసరమైన దిశగా అంగీకరింపబడుచున్నది నాటి ఇల్లు మార్పులలో మానవత్వము తగ్గిపోవుచున్నదనియు, ఆ కారణముచే మానవులను యంత్రములవలె చూచుటకుగాక వివేకవంతులుగా చేయు విధానమును కనుగొనవలెననియు ప్రజలు అంగీకరించుచున్నారు. రస్కిను ఇచ్చిన సందేశములో విధియొక భాగము

ఇంకను అతని మానవ వ్యాసములలో నున్న ప్రకృతితో పాటు రాతి, అలాగే బొంగుల చూచు ప్రకృతియందు కలదని తెలిపెను. సహజత్వమునకు మించినవాడు కృత్రిమత్వము కంటె విలువములు విశ్వాసముతో అంతరంగముల ఆధారపడి యున్నవని తెలియజేసెను. ప్రతిమనుజుడును మానవుడై మన జీవిత విధానము ఆధారపడి యుండవలెనియు, కావున సౌందర్యము జీవితము సమష్టిపై ఆధారపడి ప్రపంచములో నుండవలసి యుండెను, అందు పేదవారని, భాగ్యవంతులని, మూర్ఖులని, సోమరులని తారతమ్యము లేకుండ అందరికి సౌభ్రాతృత్వము కల్పించి అంగీకరించి ప్రతివారును తాము లోకము శాంతి పొందగలరు. ఇదియే రస్కిను దివ్యసందేశము.

బహుమానం

శ్రీ పురాణం సూర్యప్రకాశరావు

నేను సాయంత్రం ఆఫీసునుంచి వస్తూ సీమసు ఎదురుగావున్న విశాలమయిన మైదానంలో అలవాటుగా ఆగి గోడకి తగిలించివున్న ప్రకటన చదువుతూ నిలబడిపోయాను. ఆ ప్రకటనలో ఇలా ఉంది:

ది .. ఆదివారం సాయంత్రం అయిదుగంటలకు చిత్రవిచిత్రమయిన వస్తువులు, అందమైన ఫర్నిచరు, అలంకరణ వస్తువులు, గాజుపాత్రలు మొదలుగాగల రకరకాల వస్తువులు వేలం వేయబడును. ఈ సదవకాశాన్ని వదులుకోవద్దని మనవి" అంటూ ఇంకా ఏవేవో వస్తువుల జాబితాతో ఆ ప్రకటన నిండి ఉంది.

సహజంగా ఇలాంటి వేలంపాటల్లో పాల్గొనటం అంటే నాకు చాలాసరదా. తీరుబడిగా ఆ ఆవరణలో జరిగే వేలంపాటల్లో కొన్నా కొనకపోయినా పాల్గొంటూనే ఉంటాను. అప్పుడప్పుడు అంగుళాయిలో పున్న వస్తువులేవైనా ఉంటే కొంటూ ఉంటానుకూడా. నేను నిత్యం వాడుకునే పాంకెన్ పెన్ను, చొక్కా గుండీలు అలా కొన్నవే. ఇలాంటి వేలంపాటలలో కొన్నవస్తువుల నాణ్యత గురించి సంశయించాల్సిన అవసరం ఉన్నా అప్పుడప్పుడు చాలా మంచి మంచి వస్తువులు అతిచవుకగా లభించే అవకాశాలు కూడా లేకపోలేదు. నేను తొందరపడకుండా నిదానంగానే అక్కడ వ్యవహరిస్తానని చెప్పటానికి నేను కొన్న చిన్నచిన్న వస్తువులే నిదర్శనం. కలవాళ్ళు ఖరీదైన వస్తువులే కొనుక్కుని పోతూంటారు. ప్రత్యేక విధానం వంటి వారి గృహాలు ఎప్పుడూ కొత్త వస్తువులను చోటుయిస్తూనే ఉంటాయి. గతిలేని కొంపల్లోంచిగాని, దివాళాతీసిన సంసారాల్లోంచి గాని కొన్ని కొన్ని వస్తువులు అక్కడికి చేరుతూంటాయని నాకు తెలిసినా అప్పుడెంతగా పట్టించుకోలేదు. ఈ విషయం బయటపెట్టటానికి ఇప్పుడు సిగ్గుపడుతున్నాను. పదిసంవత్సరాలనుంచీ ఈ మైదానంలో జరిగే వేలంపాటలతో నాకు పరిచయం ఉన్నా నిన్న జరిగిన సంఘటనతో ఇకమీదట ఇక్కడికి చేరకూడదని నిశ్చయానికి వచ్చేసాను. జీవితానికంతా సరిపోయే ఆ ఒక్క అనుభవం చాలురా!

ఇప్పుడా ప్రకటన అలవాటు కొద్దీ గబగబా చదివినా ఈ ఆకర్షణకు మనసులో నే నిశ్చయించిన మీద చిరుకులు పడకున్నట్లుగా తోచి గోడకు తిరగమునిముందుకు అడుగువేశాను.

అసలు జరిగిందిది:

అప్పుడే కొత్తగా కాపురానికి వచ్చిన రోజులు. అంతేకాదు నేను ఉద్యోగంలో చేరి కొత్త కొమ్ము విదుపుకుని గర్వంగా తిరిగే రోజులుకూడా అవి. అమ్మ వెళ్ళాక్కు వండిపెట్టే అదా కొత్త అలవాటు పడింతర్వాత వెళ్ళిపోయింది. 'పెందరాళే ఇంటికి రండి' అని ఆమె మెల్లగా వీధి గుమ్మంలో నిలబడి అంటే మురిసిపోయినట్లు అనిపించి ఆఫీసుకి కలువుపెట్టేదాకా అనిపించేది. ఇలాంటి రోజుల్లో ఆమెకి ఏదైనా ఒక చక్కని బహుమానం తెచ్చి ఇవ్వాలని ఒకనాడు అనుకోవడం జరిగింది. నా కోరిక ఆమె ముందు ఉంచాను. ఆమె తృప్తిగా నవ్వుతూనే 'ఆ వస్తువు ఇద్దరికీ ఉపయోగించేదిగా ఉండాలి' అని షరతు పెట్టింది.

"ఏదీ ఆవస్తువేదో చెప్పరాదూ!" అన్నాను.

"అలాకాదు మీకు తోచింది తీసుకురండి" అంది ఆమె.

ఆ తర్వాత మనసుకు నచ్చిన బహుమతికోసం వీలుచిక్కినప్పుడల్లా గాలిస్తూనే ఉండేవాణ్ని. ఆ చిన్న ఇల్లాలు కూడా తొందర చేసేదికాదు. మళ్ళీ మళ్ళీ ఆ విషయం జ్ఞాపకం చేస్తున్నట్లుగా నవ్వుతూండేది. ఆ ఉత్సాహం ఆఫీసు పని ఒత్తిడిలో చెరుగుపడుతూ వచ్చింది.

ఒకనాడు పక్క వుత్తరానికి నాకూ జరిగిన సంభాషణలో నాలో నిరాదంలాంటి దాన్ని చెందేల్ని అలాగే మని ఏమైనా సరే మాయాజాలాన్నుంచి తొలిగిపోయాను. చివరాంగా ఒక వస్తువు ఆమెకు నేను బహూకరించక

తిప్పదు. 'అని గట్టిగా అనుకున్నాను' ఏముంది భాయీ కొత్తగా పెళ్ళాం కాపరానికి వస్తే వాళ్ళకు కోరికలు ఉంటుంటాం అయినా నాటినుంచే తగాయిదాలు, కయ్యాలు, అనిష్టత్తంటికి పోతానని బెదిరించటం, మనం మొండితనం చూపించటం, వాళ్ళ వస్తువడుక్కోవటాలు, పిల్లల్ని కనటం, మనదరిద్రం వాళ్ళకి పంచిపెట్టటం ఇదేకదూ భాయీ జీవితం! అన్న పక్క గుమాస్తా మాటల్లోని యథార్థత నన్ను చాలా ఆందోళన పరిచింది అవాళ ఇంటికి వస్తూ వీధిముందు మేడలో వేలంపాట ప్రకటన చూశాను. అందులో చిత్రవిచిత్రమైన వస్తువులున్న ప్రకటనచూసి ఆ మర్నాడు ఆ వేలం పాటలో పాల్గొన్నాను

నేను లోపలికి ప్రవేశించేసరికి జనం కిటకిటలాడుతున్నారు. జనాన్ని ఒత్తిగించుకొని ముందుకు వెళ్ళి నిలబడ్డాను రకరకాల వస్తువులు అనేక కోణాల్లోంచి కళ్ళముందు మెరిసి అమ్ముడు పోతున్నాయి పాటగాని గొంతువరాలు చెమటతో మెరుస్తున్నాయి జనాన్ని ఆకర్షించగలిగే అతనిగొంతు నిర్విరామంగా మోగుతూనే ఉంది చిన్నచిన్న గువ్వల దగ్గర్నుంచి వందల ఖరీదు చేసే వస్తువుల వరకూ అమ్ముడు పోతూనే ఉన్నాయి. నాకు మనసుకు నచ్చిన వస్తువు ఒక్కటీ రాలేదు. కాళ్ళుతీపులు పుడుతున్నాయి ఇక పోదామా అనిపించి కదలబోతుంటే 'ఇదిగిదిగో ఇదిగోనండోయ్' అన్న పాటగాని గొంతువిని ఆగి పోయాను

అది రెండు ఫోటోలు పెట్టుకొంగుకు వీలయిన ఫోటోస్టాండు ముందుకువెళ్ళి 'ఆవస్తువు చూస్తాను. ఇస్తారా' అన్నాను

అతను అందించాడు 'మంచి గంధపుచెక్కతో తయారుచేసింది సార్ దానిశిల్పనైపుణ్యం చూడండి ఇది తప్పకుండా కొనవలసిన వస్తువుసార్. మీలాంటి వారి ఇంట్లో ఉండతగింది' అంటూ చెప్పుకు పోతున్నాడు.

పక్కనున్నాయన నామీదకు ఒరిగి 'చాలా బాగుందండి' అన్నాడు

'నిజంగా ఆవస్తువు చాలా అందమయింది.' అని నాకు అనిపించింది.

'దుమ్ముపట్టి దాని అందం తెలియటంలేదు సార్ గరుకుకాగితంతో ఓమారు రుద్దితే దాని అందం బయట పడుతుంది.'

ఆ వస్తువుమీద నా మోజు అధికమయింది పాట మొదలయింది. రూపాయితో ఆరంభమయి పదిహేను రూపాయలదాకా త్వరత్వరగా పాకింది అక్కడితో చాలామంది తప్పుకొన్నారు నేను వదిలిపెట్టలేను. పట్టుదల పెరిగింది 'పదిహేను' అన్నాను

నా పక్కాయన 'ఇరవై' అన్నాడు నావైపు ఓరగా చూస్తూను

'ఇరవైఅయిదు' అనేశాను తెగించి.

నా పక్కాయిన తగ్గిపోయాడు అయితే కోపంగా నావైపు ఓమారు విసిరి అక్కడ్నుంచి వెళ్ళిపోయాడు పాట నాకు ఖాయం అయిపోయింది నేను పదిరూపాయలు తీసి అతనికిచ్చి మిగతా పదిహేను మర్నాడువచ్చి ఇచ్చి వస్తువు తీసుకు పోవటానికి ఏర్పాటు చేసుకుని ఇంటికి వచ్చేశాను. నాకు పాటలో వస్తువు తెలియలేదుకాని ఇంటికివచ్చి గడియారం చూసుకుంటే తొమ్మిదిన్నరయింది

ఇంటికిచేరి ఇల్లాలి చెవిలో ఈ వార్త వేసేవరకు ఆ ఉత్సాహం నాలో క్షణం క్షణం పెరిగిపోతూనే ఉంది

“ఏదో అన్నానుగాని అంతఖరీదు పెట్టేదేనికి?” అంది అరుణ

“నువ్వలా అంటే నా మనసు కష్టపడుతుంది” అన్నాను

ఆ మాటతోనే ఆమె కంగారుపడిపోయి దగ్గరగావచ్చి చొక్కా గుండీలుపట్టుకుని 'క్షమించండి.' అంది

భోజనంచేస్తూ మంచిగంధపు చెక్కతో నగిషీలు నగిషీలుగా మచ్చుకైన ఆ శిల్పనైపుణ్యం గురించి నేను వర్ణిస్తుంటే ఆమె తన్మయురాలై వింటూ కూర్చుంది.

అందులో అమర్చటంకోసం ప్రత్యేకంగా రెండు ఫోటోలుకూడా ఆ మర్నాడే తీయించు కోవాలని నిశ్చయించుకున్నాం ఆమె ముఖంలో భావాలు కనిపెట్టి 'నాకు తెలుసు దేనికి అనవసరపు ఖర్చు అని నీవు దెప్పేకదూ, కాదు కాదు ఉండాలి ఈ మధురమైన రోజులు ఒక చిహ్నం'” అంటూ

అది అదీ అంటూంటే అడ్డుకుంటూ ఈ మాధుర్యం కలకాలం ఉండేదేగా. ఇకదానికి చిహ్నాలుకావాలికి అ నుటమిటి అంటే కష్టంగాకూడా ఉంటుంది. ఎదుటలేని అనుభవానికి చిహ్నాలుకాని కలకాలం నిలిచే ప్రేమకి చిహ్నాలా?" అంది అగాధ

పక్కకుచూస్తూ అన్నమాటల్లో నాకు పూర్తి విశ్వాసం కలగకపోయినా ఎందుకో ఆ మాటలు మర్చిపోలేకుండా ఉన్నాను

నా మాటకి అగాధ "పోనీలెండి మీకు ఎలా చెయ్యాలని ఉంటే అలాగే చేద్దాం" అంది

ఆ మర్నాడు ఉదయం నేను పైకం తీసుకుని ఫోటోస్టాండు తెచ్చుకుందుకు వెళ్ళాను. నేనువెళ్ళేసరికి మేనేజరు పాలుమున్నీళ్ళని కూర్చుని వస్తువులన్నీ గదిలో అందంగా సర్దుతున్నాడు నాకన్న చేతి వస్తువు చూసి గౌరవ పూర్వకంగా లేచి నిలబడి నమస్కారం చేసి కూర్చుందుకు కుర్చీ చూపించాడు

నేను జేబులోంచి పైకంతీసి అతనికివ్వబోతుంటే అతను కుర్చీదగ్గరికి లాక్కుని కూర్చుంటూ "ఉండండి. ఒక్క పదినిముషాలు ఆగితే ఆ పుస్తకాలు, అవీ చూస్తా తెస్తాడు. అర్జంటుగా వెళ్ళిపోవాలా?" అన్నాడు

అంత తొందరలేదన్నట్టుగా తలఊపాను

నౌకరు వస్తువు భద్రంగా అమరుస్తూ నే ఉన్నారు. మేనేజరు చెమటపట్టిన ముఖాన్ని తుడుచుకుని 'మీరు కొన్నారు మాకారూ ఫోటోస్టాండు అ వారిది' అని గుమ్మం వరకు నిలబడివున్న ఒక స్త్రీని చూపించాడు ఆమె కుచ్చెళ్ళ మధ్యని ఓ చిన్న కుర్రవాడు నిలబడి వున్నాడు ఆమెకు సుమారు ఇరవై మూడు సంవత్సరాలు వుండవచ్చు

మేనేజరు గొంతుక తగించి "డబ్బుకోసం వచ్చింది పాపం ఆమెది ఓ పెదగాథ అయినవాళ్లం దరికీ దూరమై నమ్ముకున్న ప్రియుడుతో ఇంతదూరం వచ్చి కలో గంజో తాగి బ్రతుకుతుంటే జేముడు ఆమెను పసుపుకుంకుమ లేకుండా చేసేశాడు అడ్డ కష్టాలు పడుతూంది" అని అతను ఫోటోస్టాండు తీసుకువచ్చి ఒకచోట పెట్టి చూపిస్తూ 'దవరండి' అన్నాడు.

నేను దుమ్ముదులిపి 'ప్రేమ బహుమానం' అని కిందపేరు పోల్చుకోలేక తడబడుతూంటే 'అతని పేరు లెండి. ఆమెకీ అతనికీ ఉన్న అనుబంధం ఎంత గాఢమయినదో, పవిత్రమయినదో చూశారా. అతను ప్రేమగా సమర్పించిన ఈ బహుమతికూడా అమ్ముకునే స్థితిలో ఉంది పాపం. అయినవాళ్ళు వదిలేశారు. ఎవరాదరించగలరు" అంటూ నిట్టూర్చాడు.

ఆమె తలవంచుకుని కుర్రవాణ్ని దగ్గరగా తీసుకొని అక్కడే నిలబడివుంది

నౌకరు చేసే పెద్ద పెద్ద ధ్వనుల్లో నా మాటలు రెండోవారికి వినిపించే అవకాశం లేదు

"మరి ముందు జీవితం?"

రెండుచేతులూ పైకెత్తి ఆకాశంవైపు చూపిస్తూ 'భగవంతుడి ఇచ్ఛ' అన్నాడు మేనేజరు అర్ధనిమీలిత నేత్రాలతో

సుమారు పుస్తకాలు పట్టుకుని వచ్చి డబ్బు పుచ్చుకుని రసీదు వ్రాసి నాకిచ్చాడు మేనేజరు ఫోటోస్టాండు నా చేతికి ఇస్తూ "సంచీలో పెట్టుకోండి ఆమె చూస్తే బాధపడుతుంది" అని కదలబోతుంటే నేను మరో ఏబదిరూపాయలు అదనముగా ఇస్తూ 'ఇది దానం అన్నదిమటుకు ఆమె చెప్పకండి' అన్నాను

అతను ఆ సొమ్ము ఆమెచేతిలో పెట్టటం — ఆమె లెక్క చూసుకుని డబ్బు ముడివేసుకుని వేలు ముద్దర వేసి పిల్లవాణ్ని చంక నెత్తుకుని బరువుగా వెళ్ళిపోవటం ఈ నాటికీ నా కళ్లముందు మెదులుతూనే ఉంటుంది ఆ కుర్రవాని తప్పటడుగులు నా హృదయంలో కదులుతూనే ఉంటాయి ఆమె దైన్యమైన జీవితం మనసులో చెరగని ముద్రవేసి ఎన్ని సంవత్సరాల నుంచో పరిచయమున్నట్టుగా నిలిచిపోయింది

నేను ఈ గాథంతా అగాధకి చెప్పలేదు ఆమె సున్నితమైన మనస్సు గాయపర్చటం ఇష్టములేక కొన్ని అబద్దాలుకూడా ఆడాను

ఆమె ఆ వస్తువు అందానికి ముగ్ధురాలవుతూ 'ఎంత బాగుందండీ అయితే ఇక్కడ ప్రేమ బహుమానం అని రాసి ఉందేమిటి?' అంది

కంగారు కప్పిపుచ్చుకుంటూ 'అవును ప్రేమ బహుమానం కాదూ? నేనే చెక్కించాను' అన్నాను.

'కింద ఇంకో పేరు ఏదో ఉన్నదే' అని ఆమె దాన్ని పరీక్షించబోతుంటే ఆమె చేతిలోంచి ఆ వస్తువు లాక్కుని 'అదా? అక్కడ కొద్దిగా ముక్క

పోయిందిలే.. అంతే. అంతకు తప్పించి మరేమీ లేదు" అని నవ్వి చెప్పాను.

గరుక్కాగితం తెచ్చి ఆ వస్తువుని శుభ్రం చేశాను మర్నాడు అనుకొన్నట్టుగా విడివిడిగా ఇద్దరం ఫోటోలు తీయించుకున్నాం ఆ రెండు ఫోటోలు ఆ ఫ్రేములో అమర్చాం ఆరోజల్లా దానివైపే చూస్తూ కూర్చున్నాం రకరకాలుగా ఆలోచించాం మా ఆలోచన ఎంతవరకూ పోయిందంటే ఆ ఫ్రేముయొక్క అందం ద్విగుణీకృతం కావటంకోసం పక్కన ఒక ఖరీదైన టేబుల్ కూడా అవసరం అన్నంత వరకూ పోయాయి అరుణ నవ్వేసి బాగుందండి వాడా దొరికిందని స్వర్గం కొనాలనుకున్నట్టుంది ఆను అలాగుంది మీరు చెప్పేది' అంది

నాకు అభిమానం వేసింది 'అయితే ఆపాటి స్తోమతు లేదా నీ అభిప్రాయం' అన్నాను పౌరుషంగా నే

'అది కాదండీ లేదని ఎవరన్నారు? అసలు మన ధోరణి చెబుతున్నాను" అంది అరుణ అనునయించే ధోరణిలో

అరుణకి ఆ వస్తువు ని మరను ఎంత ప్రీతిపాత్రమయిందంటే ఒకసారి అది టేబిల్ మీంచి జారి కిందపడితే ఆమె కన్నీరు ఆపుకోలేకపోయింది 'ఎంత తప్పు చేశాను' అన్నట్టుగా బాధగా నావైపు చూసింది

ఇలా రోజులు వెళ్ళిపోతున్నాయి

అరుణ తొలిపంటగా పంటులాంటి పిల్లవాణ్ని పొత్తిళ్ళలో వేసుకుని గడపతొక్కింది అనుకున్న వ్యవధికంటె ముందే వచ్చేసింది కూడా, అత్తగారు కూడా వచ్చారు

నేను ఎదురుగా వెళ్ళి పిల్లవాణ్ని అందుకోవటానికి సిగ్గుపడ్డాను అరుణ నా కళ్ళల్లోకి చూడటానికే సిగ్గుపడిపోయింది

అత్తగారు గలగలా జలపాతంలా మాట్లాడే మనిషి! ఆవిడ ధోరణి వినటానికి విసుగ్గా కూడా ఉంటుంది. రెండు మాసాలు మాతోటి సహాయంగా ఉండి ఆవిడ వెళ్ళిపోయింది.

అరుణా, నేనూ, పిల్లాడూ ఏగిలాం అరుణకి ఎంతసేపూ వాడితో సరిపోయేది

ఏంకాలం వచ్చిపడిందమ్మా పిల్లాడికి పోతపాలా! ఈ ఆడబిడ్డల బలాలు అలా ఉన్నాయి" అంటూ దవడలు నొక్కుకుంది పనిమనిషి

ఆమె ఆశ్చర్యంలో చేసేది ఏమీ లేదు ప్రతి నెలా పది పన్నెండు రూపాయలు వాశ్రించిన ఖర్చు.

వాడికి కాస్త లేచిపోయేటట్టుం ఏదైనా అసరా ఉంటే కాలుగురుకు విప్పటం వచ్చేసరికి అరుణ అన్నం సయించటం లేదనీ, ఒంట్లో బాగా ఉండటం లేదనీ, వాంతులు వస్తున్నాయనీ బద్ధకంగా అస్వస్థతలు మొదలు పెట్టింది

పనిమనిషి జోస్యం చెప్పింది అయిదురూపాయలు పుచ్చుకున్న డాక్టరూ అదే చెప్పింది. నామటుకు నాకు "మళ్ళీనా?" అనిపించింది

అరుణ ఈమారు ఆడపిల్లని కన్నది. సంవత్సరానికి ఆరుమాసాలు పోట్లాడింది విసుగుతో సగం అయిపోయాను ప్రాణాలు కళ్ళల్లో పెట్టుకుని అరుణకి స్వాగతం చెప్పాను

మూడోమారు అరుణే విసుగుపడింది. "బాగుందండీ, తొలిసారీ మలిసారీ ముద్దుగా ఉంటుందిగాని ఏటా పుట్టింటికిపోవటానికి అభిమానంగా ఉంటుంది. ఇక్కడే హాస్పిటల్లో పోసుకుంటాను అంతగా కావలిస్తే ఆ పది రోజులూ అమ్మవచ్చి చేసి పెడుతుంది" అంది

అరుణ గండం తప్పి బయటపడింది. కడుపులో బిడ్డ చనిపోయింది పెద్దప్రాణం దక్కినదని తృప్తి పడ్డాను అరుణకి పెద్దజబ్బే చేసింది ఖర్చు సంగతి సరేసరి

పదిరోజులుండటానికి వచ్చిన అత్తగారు నెల్లాళ్ళ వరకూ కదిలే అవకాశం లేకపోయింది అరుణ కొంచెం ఓపిక చేసుకొని నా సహాయంతో రోజులు నెట్టుకొస్తూంది నెలలు బరువై పోయాయి వళ్ళని సమర్థించుకోలేక అరుణ నలిగిపోయేది

జీవితం అసిధారావ్రతంలా ఉంది.

అరుణ రక్తమంతా హరించిపోయి తెల్లగా పాలిపోయింది

ఓపిక లేదు ఆఫీసులో పని రద్దీ ఎక్కువగానే ఉంది మనసులో గుబులుగుబులుగా, దిక్కుగా ఉంటుంది

మా ఫోటోస్టాండు సంగతి అప్పుడు మా యిద్దరిలోనూ ఎవరికీ పట్టలేదు పనిమనిషే అప్పుడప్పుడు దాన్ని శుభ్రం చేస్తూ ఉండేది. "అప్పటికీ ఇప్పటికీ అసలు పోలికే లేదు. ఎంత చిక్కిపోయారు" అంటూ ఆశ్చర్యం ప్రకటిస్తూ ఉండేది

"నీపని నువ్వు చూసుకో అనవసరపు ప్రసంగం" అని అరుణ విసుక్కునేది

ఆస్టాండు చేతిలోకి తీసుకొని ఆ నీళ్ళ తదేకధ్యానంగా చూసి మళ్ళీ అక్కడ పెట్టేసి ప్రేమ బహుమానం అని అస్పష్టంగా అనుకొన్నాను మనసులో

ఒకనాడు ఆఫీసునించి ఇంటికి వచ్చేసరికి అరుణ ఉన్నట్టుండి కొంప మునిగిపోయినట్టుగా 'ఇక ఈ ఇంట్లో ఒక్క నిముషం వుండటానికి వీల్లేదండీ మరో ఇలు చూసుకుందాం' అంది

నేను ఆశ్చర్యార్యంగానే ఏమిటి కారణం? అన్నాను

గొంతు తగ్గించి 'ఈ పక్క డాబా ఉంది చూడండి. అందులోకి ఓ పరువులేని ఆవిడ చేరింది ఇలాంటి పొరుగున ఉండకూడదు'

ఆమె ఊహించినంత అసహ్యం నా ముఖంలో ద్యోతకం కాకపోవటంతో అరుణ ముఖమంత చెండుకుని ఏం మొగవారండీ! ఏదో సామాన్యమయిన విషయంలా మాస్తారేం చేతివయితే వీధిలో వాళ్ళంతా కలిసి అడులటుని, ఆ నీతిలేనిదాన్ని అక్కణ్ణించి వెళ్ళగొట్టండి లేదంటారా మనమయినా యిక్కణ్ణించి ఖాళీ చేసిపోదాం' అంది

"ఇంతకీ ఆమెను నేను చూడలేదు ఆమె గురించి నేను వినలేదు నాకంటె ముందు నీకెలా తెలిసింది'

'పనిమనిషి చెప్పిందండి. నేనూ కనిపెట్టాను' అంది అరుణ నెత్తి మొత్తుకుని

నేను ఆమెను రిక్షాలోంచి దిగుతుండగా చూసి ఆశ్చర్యపోయాను. ఆనాడు చిన్నపిల్లవాణ్ణి పక్కన పెట్టుకుని గుమ్మందగ్గర ఒదిగి చెప్పకోసం నిలబడ్డ ఆ మూర్తి కంటిముందు మెదిలితే నిశ్చేష్టుణ్నయి చూస్తూ నిలబడిపోయాను.

అరుణ గుమ్మంలో నిలబడి "ఆమె అందానికి ముగ్ధులయి పోతున్నారా?" అంది.

తెల్పిరిలి ఈ కఠినమయిన ధోరణికి కోపం వచ్చినా తమాయించుకుని 'మాటలు జాగ్రత్తగా ప్రయోగించాలి అరుణా' అన్నాను.

'రెండువీధుల అవతల రెండిళ్ళు ఖాళీగా ఉన్నాయట పోదాం' అంది అరుణ

అలాగే అని నేను నా గదిలోకిపోయి ఆలోచిస్తూ కూర్చుండిపోయాను దిక్కులేని దీనురాలు, తినడానికి దానం పుచ్చుకున్న అభాగ్యురాలు ఇలా మారిపోయిందే అన్న ఆలోచనతో అలిసి నిద్రపోయాను.

నిద్రలో రూపాయలు గలగలలాడుతూ మీద తప్పిస్తున్నట్టుగా కలవచ్చింది.

అరుణ చెప్పింది ఆమెపేరు 'రాగా'ట అంతా 'రాధాభాయి' అని పిలుస్తారట

నేను అనాడు ఒత్తిడి వసిలేక ఇల్లు మార్చేపాడు మంచిపని చేశాను అని నాకు నేను తృప్తి పడ్డాను

అరుణ దేముడుగళ్ళో అమ్మవారికి పూజ చేయించింది

అయినా ఆమె రాధాభాయిని మర్చిపోలేదు. ముఖం వెగటుగా పెట్టుకుని 'ఏం జీవితం! పాడు బ్రతుకులు! ఆ పాడు బ్రతుకులు బతక్కపోతే చావకూడదూ" అంటూ అసహ్యించుకుంటూనే ఉండేది

పనిమనిషి రాధాభాయినిగురించి ఒద్దన్నా ఏదో ఒకటె చెబుతూ ఉంటుందని అరుణ దాన్ని కూడా మానిపించేసి కొత్త పనిమనిషిని కుదుర్చుకొంది.

కొత్తయింట్లో అరుణ ఫోటోస్టాండుని టేబిల్ మీద అమరుస్తూంటే నా మనసులో ఆదోరకంగా అనిపించింది. పడుపు వృత్తిచేసుకునే ఆడదాని వస్తువు సంసారుల ఇళ్ళల్లో వాడుకోటమా అనిపించి చివరకి "ఆస్టాండు తీసెయ్యి అరుణా" అన్నాను.

అరుణ ఆశ్చర్యంగా ఏం? అంది.

"అదేం బాగులేదు. ఇంకోటి మంచిది తెస్తానుగా" అన్నాను. అరుణ అనుమానంగా" ఏదో కారణం ఉంది చెప్పండి" అంటూ రెట్టించసాగింది

"ఏమీలేదు ఊరికే"

బహుమానం

"అయితే భర్త్వాలేదు నాకు చాలా బాగుంది. అది బాగులేదంటే ఎవరికీ నచ్చకూడదు"

"అదికాదులే చెప్పినట్టు చెయ్యి దాన్ని పెట్లో పడెయ్యి" అన్నాను విసుగ్గా

'ఎందుకో చెప్పండి బాగులేకపోవటం ఒక్కటే కారణం అంటే నమ్మలేను' అంది అరుణ దగ్గరగా వచ్చి

నేను వెనక్కి తిరిగి కిటికీ గజాలుపట్టుకుని 'ఆ వస్తువు రాధాబాయిది' అన్నాను

'ఆ!' అన్న ఒక్కమాటక్క తప్పించి ఆమె నోటమాట రాలేదు అరుణ ఎర్రబడిన ముఖంతో 'ఆ రహస్యం ఇన్నాళ్ళుగా ఎందుకు దాచారు' అంది.

'చెప్పకకాదు నువ్వు ఇవ్వాల్టివరకూ దాని సంగతే పట్టించుకోలేదు. ఇవాళ ఆ వస్తువు ప్రత్యేక శ్రద్ధతో ఆ టేబిల్ మీద అమరుస్తుంటే వెంటనే తోచింది' అన్నాను

'ఇప్పటికయినా చెప్పారు నయం' అని అరుణ ఆ ఫ్రేములోంచి రెండుఫోటోలు ఇవతలికి తీసి దాన్ని గదిమూలకు గిరవాటుపెట్టింది అది వెళ్ళి పాత బట్టలమూటమీద పడింది లేకుంటే ముక్క చెక్కలయ్యేది అదికూడా!

నాకు ఓ ఆలోచనతట్టింది. 'ఎలాగూ పనికి రానప్పుడు ఆవస్తువు ఇంట్లో ఉంచటం దేనికి? అమ్మేద్దాం ఎంతొస్తే అంతే' అన్నాను

'అలాగే చెయ్యండి' అంది అరుణ

నేను ఆ వస్తువుని తీసుకొని మెట్లు దిగబోతుంటే అప్రయత్నంగా తప్పు చేస్తున్నానా అనిపించి "పోనీ ఉంటే ఏం?" అన్నాను.

"మీదంతా చేతనం అలాంటి వస్తువుల్ని ఇంట్లో పెట్టుకొంటారా?" అంది అరుణ

"కాదు మన తోలివాటి."

అడ్డుపడుతూ అరుణ "అక్కర్లేదు, మనకేమి చిన్నారి పసిపిల్లలు లేరూ! ఇలాంటి పాపిష్టివస్తువులు మనకి వద్దు" అంది

నేను వేలంపాట మేనేజర్ని కలుసుకుని సంగతి చెప్పాను.

అతను ఆశ్చర్యం ప్రకటిస్తూ, "ఇంత మంచి వస్తువు దేనికిపోతే అమ్ముటం?" అన్నాడు.

"కాదు మేనేజరుగారూ. అమ్మేసెయ్యండి విషయం మీకు తెలుస్తుంది" అన్నాను

ఆయన వస్తువు తీసుకుని 'సరే' అని నిట్టూర్చాడు

నేను లేచి "మళ్ళీ ఎప్పుడు రమ్మంటారు?" అన్నాను

"రేపు ఆదివారంనాడే పాట పెడతాం. సోమవారం రండి వీలుంటే రేపే రావచ్చు,"

నేను ఇవతలికి వచ్చేశాను హృదయం తేలిక పడింది అరుణ మాటలు జ్ఞాపకం వచ్చాయి అరుణ చెప్పింది నిజం!

ఆదివారంనాడే నేనూ వేలంపాటకు వెళ్ళాను. దూరంగా నిలబడ్డాను ఆ పూట వాన బాగా కురిసి ముసురుగా ఉందని కాబోలు జనం అంతగా రాలేదు. పాట మొదలయింది

నా ఫోటో స్టాండుకూడా పాటకి వచ్చింది

నా గుండెలు ఎందుకో దడదడ మన్నాయి.

ఇరిగిపెండో ఇరుగో ఒండోయ్! అన్న కంఠం నా చెవులో మారుమ్రోగింది

ఆ గొడవలో ఎవరు పాడారు, ఎంతకి పాడారు నాకు వినిపించలేదు పాటగాడు మరోవస్తువు అందుకున్నాడు

జనాన్ని తప్పించుకొంటూ నెత్తిన ముసుగు వేసుకున్న ఓ స్త్రీ నా ఫోటోస్టాండుని హృదయానికి దగ్గరగా హత్తుకొని ఇవతలికి రావటం చూశాను. ఆమె వీధిదీపం దగ్గర నిలబడి 'రిక్షా' అంటూ పిలిచింది

ఆమె నెత్తిమీద ఉన్న ముసుగు వెనక్కి జారిపోయింది. దీపం వెలుగులో ఆమెను గుర్తుపట్టాను

ఆమె రాధాబాయి!!

నిన్న జరిగిన సంఘటన ఇది,

రాత్రి అరుణ 'ఏమిటో ఈ జీవితాలు.. ఒక మొగవాడు, ఒక ఆడది ఒకచోట చేరటం—పిల్లలూ.. బాధలూ ఏమిటి బ్రతుకులు! రామరామ మనమీద మనకే అసహ్యం పుడుతోంది' అంది కన్నీటితో. నేను చప్పునవారిస్తూ 'అలా అనకు అరుణా మనజీవితం విలువ మనకి తెలియదు ఆ విలువ తెలిసినవాళ్ళు వేరే ఉన్నారు' అన్నాను.

పాస్టర్ నాక్ ఖండకావ్యాలు

శ్రీ ఏ. సోమసుందర్

బోరిస్ పాస్టర్ నాక్ కవి, కథకుడు అనువాదకుడు, జననం 1890 లో ప్రముఖ రష్యన్ విప్లవకవి మయకోవిస్కీ ప్రారంభించిన భవిష్యత్కవితోద్యమం (Futurist Poetry) లో ఈయన ప్రముఖపాత్ర వహించాడు. భావకవిత్వ పునరుజ్జీవనవాద మార్గాన కవితలో గోచరమవుతున్నదని ప్రముఖాంగ్ల విమర్శకుడు జార్జి రెవి 'సోవియట్ సాహిత్యం' అనే తన విమర్శగ్రంథం (142 పుట) లో తెలిపాడు. ఈ కవి కృతులలో కొన్ని ముఖ్యమైనవానిని సంపుటీకరించి 'లింజ్సే డ్రమ్మన్ లిమిటెడ్, లండన్ ప్రకాశకులు 1946 లో గ్రంథంగా ప్రచురించారు. ఈ కవితలను ఇంగ్లీషులోకి జె. యం. కోహెన్ అనువదించాడు. 1948 లో పిల్గ్రిమ్స్ పబ్లిషింగ్ హౌస్ బొంబాయి వారు ఆ గ్రంథాన్ని బహుళంగా ప్రచారం చేసి విక్రయించారు.

రష్యన్ విప్లవానికి పూర్వస్థితిని దృష్టిలో వుంచుకొని శ్రీ పాస్టర్ నాక్ యిటీవల రచించిన 'డాక్టర్ ఝివాగో' అనే నవల సోవియట్ పాఠకులలోనూ, రచయితలలోనూ తీవ్ర సంచలనానికి గురిఅయింది. విపరీత విమర్శకులకు కారణభూతమైంది. ఈ నవలను ఒక యిటాలియన్ గ్రంథప్రకాశకసంస్థ నిరుటే సంవత్సరం ప్రచురించింది. ఈ యేడాది ఆ నవలకు నోబెల్ బహూమానం కూడా ఇవ్వబడింది.

రష్యన్ సాహిత్యంలో మణిదీపాలనదగిన టాల్‌స్టాయి, గోర్కీ, ఛెకోవ్, డాస్టవిస్కీ షొలొకోవ్, ఇల్యా ఎహ్రెన్‌బర్గ్ మున్నగు ప్రముఖరచయితల ఉత్కృష్ట నవలలకు లభించని ఈ గౌరవం పాస్టర్ నాక్ నవలకే రావడముంటే దానివెనుక ఏదో రాజకీయపు ఎత్తు వున్నదని సోవియట్ సాహిత్యసంస్థలు, ప్రభుత్వము భావించడంలో వైపరీత్యం లేదేమో!

ఏమైనా ఈ కవి 1945 పూర్వం రచించిన ఈ గేయకృతులన్నీ అపూర్వకవితాసౌరభంతో విలసిల్లుతున్నవి. ఈయన రష్యన్ భాషలోనికి షేక్స్పియర్ నాటకాలను, షెలీ, కీట్సు మున్నగు ప్రముఖాంగ్లకవుల కృతులను అనువదించి, ప్రచురించి, విశేషకీర్తి సముపార్జించుకున్నాడు

'హేమంతరోదసి' అనే ఈ క్రిందిరచన లింజ్సే డ్రమండ్ వారి గ్రంథంనుంచి స్వీకరింపబడింది. రష్యన్ మూలంలోని ఛందస్సునుగాని, ఆ భాషా సంప్రదాయాలకు పరిమితమైన సంకేతాలనుగాని ఆంగ్లానువాదకుడు స్వీకరించలేదు. అట్టే తెలుగులో సంప్రదాయానుగుణమైన ఛందస్సు, పదచిత్రాలు అనువాదంలో మలచుకోనివలసి వచ్చింది

హే మ ం త రో ద సి

సరిగానే చెబుతున్నా, ఒక వారంక్రిందటనే
చుక్కల వెనువెలుగు వాక పొగమంచును చీల్చివడలె!
హిమబిందున్నపితమూర్తి ఘులంఘులల మొరసి పడచె,

గాజుతలుపు బ్రద్దలైన సవ్వడివలె యాయుసీధుని గడచెను,
మంచుగడ్డ పలకపైన జారినటుల, వంటసాల
పంటకోసి కుప్పవేసుకొనెను నాడు!

మంచుగడ్డపై నడిచే సాహసయాత్రిక, వినుమా!
సావధానచిత్తుడవై వేయవలయు ముందు కడుగు!
లేకుంటే నీ యడుగులు తడబడిపడిపోదువులే!
మలుపుతిరుగు దోవ, సులువుకాదు, నీవె నీకు బరువు
తెరువెవ్వరి వేడదవో - తరిగే దార్ఢ్యము కడవర!

ఇరుల దొంతరల కొండకు యినుపగొలుసుతో గాలిని
బంధించిన నిశీథ మిది, పగటో విషసర్పకులా
యము లన్నీ తెరచె నదే! శర్వరీరహోగీతుల
శల్యకుల్యముల పరచెను, సావధానచిత్తుడవై
సాగించుము ముందుకు పథికా!

చలికాలపు పెనుగాలుల వేటకుక్కమెడగంటలు
నలుగడలకు పరచె భీతి! నిశిరక్కసి యినుపమడిమ
కలిగించెను నెలవంకకు ఘనీభావవిషరూపము!
ఊపిరినలుపని నాలుక లావా కీలల నమిలెను,
నోళుల లాలాజలములు గడ్డకట్టుకొనిపోయెను,
సావధానచిత్తుడవై సాగించుము జీవయాత్ర!

సుప్తారామం

సుప్తారామము వెదజల్లెను జీర్ణపత్రముల -
కరగి కాలి నుసినైపోయిన యిత్తడి రేకుల,
నాలో, నా సహచారిణి దీపశిఖాపింఛముతో -
సప్తవర్ణదీధితిమయ విశ్వమహోజ్యోతిర్మయి
—ప్రేలుచుండ గల్రిందుగ!

వినిపించని దదో జీవపరమార్థము
రహస్యమై, శ్రవఃపేయనిశ్వనమై, సుహానమై,
వినిపించెను లోలోపల, నిశాశిఖరి తిమిరగర్భ
సోపానము లోకటాక్ష్యటి — తారావళి నూతగగొని
—ఆరోహించెద నొంటిగ !

గిరిమల్లికశాఖలవే, వియద్రాజ్యజయకేతన
ధ్వజముల నెత్తిన రీతిగ - గర్వోన్నతమై నిలచెను,
శుష్కపత్ర సముచయాల, శీర్ణకుసుమసమూహాల -
చాంద్రీబింబావరణము కప్వచుండె మేలిముసుగు -
తెరల మరల సుతారముగ !

అదిగో అదె కాసారం - ఎదవెలువడు రహస్యమై
పదిలముగా గుసగుసలతో బదరీపాదపముతోడ,
పలుకుచుండె, తీవ్రకాంతువోలె నిలచి, పిలుచుచుండె,
వ్రేల్లిత జలధరపంక్తుల నంబర మదె మొగసాలల
నారామస్థగితమై శ్మ సుమవదనము భాసించగ !!

కలగూరగంప

డాక్టర్ ఝివాగో

స్టువార్ట్ హేంప్‌షైర్

డాక్టర్ ఝివాగోకున్న గొప్ప నవల గత ఏభైఏళ్లలోగా వెలువడలేదని మనం నిస్సందేహంగా చెప్పవచ్చును. ఇది ఏ పరిస్థితులలో వ్రాయబడినదో తెలిసినప్పటికీ, మన అభిప్రాయాలపై ఈ పరిస్థితుల ప్రభావ మేమిటో గ్రహించినప్పటికీ, ప్రపంచ యుద్ధానంతరం ఇటువంటి దేదీ వెలువడలేదని ఒప్పుకోవాలి.

మనదేశంలో ఈ నవలను గురించి బయలుదేరిన ఉత్సాహానికి మన మంతా ఆశ్చర్యపడనక్కర లేదు. రాజకీయాలవల్లేకాదో గాని, కమ్యూనిజంతో గాని క్రెంలిన్ తిరిగిన రంగపాటులపై ద్వేషంతో గాని, ఈ ఉత్సాహానికి ఏమీ సంబంధం లేదని నా అభిప్రాయం. ఈ నవల చదివిన వెంటనే పాశ్చాత్యులకు కలిగే అనుభూతి మామూలుగా నిర్ధారించవచ్చు ననుకుంటాను. చిరకాలం గత చరిత్రలోని మహోత్తరమైన అనుభూతులు జ్ఞప్తికి వస్తాయి; టాల్‌స్టాయి రీతిలో ఉదాహరితమైన గత కాల పునర్నిర్మాణము, ఒక సమగ్రదృష్టి, సంపూర్ణమైన సందేశాన్నందించగల సంప్రదాయము, జ్ఞానం వస్తాయి: సాంఘిక పరిణామాల భిన్నత్వం తీవ్రత ఈ సంప్రదాయాన్ని అంతమొందించిందని ఇటీవలి సాహిత్యంగా ఈ అనుభూతి కలుగుతుంది. విభిన్నమైనప్పటికీ, వ్యక్తిగతమైనప్పటికీ ఈ ఉత్కృష్ట సాహిత్యం మనలో స్థిరపడిపోయింది. గడిచిన కాలంలోని సారస్వత కొండలు, సాహిత్య సంస్కృతి ఇంకా ఓ రచయిత ప్రతిభలో సజీవంగా ప్రతిఫలించడమే మనసంతోషం. పాస్టర్ నాక్‌లో ఇన్ని సంపద సంపదల అపూర్వమైన యూదృష్టికి సంతోషం. డా. ఝివాగో చదివినప్పుడు ఒకరకం ప్రకోపం మనస్సులో నవలలోనికూడా మార్గం స్పష్టంగా కనబడుతుంది. అనాంతరాత్మ మనస్సు అయిన ఈ రచయిత ఏకాగ్రతను మామూలుగా పరిగణించిన దేదా. సమకాలికుల ప్రభావం తప్పించుకోవడం

బోరిస్ పాస్టర్ నాక్

ఈ రచయిత కళ మామూలుగా పరిపక్వం చెందినదే. పాశ్చాత్యులలో కలిగిన కలవరం, ఏదో ఒకరకమైన కలిగిన దిన్నదనంలోను ఒకరకమైన ఉద్వేగం, అవిర్భవించిన దశలో సందేహంలేదు. ఒక విశ్వతమైన ప్రత్యేకమైన వైరాగ్యభావం సర్వదా మనలోనే దాగివున్నట్టు మనకు కలుగుతుంది.

ప్రాచ్య ప్రపంచంలో ఒక రచన అయిన డాక్టర్ ఝివాగో ప్రభావమెంత ఉందో

[illegible]

[illegible] (interregnum) [illegible]

[illegible] (naive) [illegible] (naive) [illegible]

[illegible] (Anthony and Cleopatra) [illegible]

[illegible]

[illegible] (Proust) [illegible]

[illegible] (Czar) [illegible]

[illegible] (Hegel) [illegible]

[illegible] (Hegel) [illegible] (Radical intelligentsia) [illegible] (Frigid) [illegible]

[illegible] (Modern Literature) [illegible]

[illegible]

భారతవీరుల పతాకలు

శ్రీ తవికెళ్ల శ్రీరామమూర్తి

[illegible]

మ[illegible]

[illegible]. ఈ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] చూపించే [illegible] [illegible]. ఈ పద్యంలో వర్ణించబడ్డ [illegible] [illegible] పరిశీలిస్తే [illegible] [illegible] అవుతుంది.

[illegible] మహోగ్రశిఖర [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] ఒక్క [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. సాధారణ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. పరశురాముడు [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉంటాడు.

[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. ఇదం [illegible] [illegible] [illegible] అన్నట్లు ఈ [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] దుర్యోధనుడి [illegible] [illegible] అస్త్రపరిజ్ఞానం [illegible] [illegible] [illegible] [illegible] ఈ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] ఉంది.

కృపాచార్యుడు అనుపమ [illegible] [illegible]. అయితే ఇతనిలో [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] ఇతని [illegible] [illegible]— [illegible] [illegible] [illegible] సూచిస్తుంది. [illegible] [illegible] [illegible] [illegible]. అయితే [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible].

ఇక అశ్వత్థామ [illegible] [illegible] బ్రాహ్మణుడైనా [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible], [illegible], [illegible], [illegible], [illegible], [illegible] [illegible]. ఇతని [illegible] [illegible] [illegible]

[illegible] సూచిస్తుంది. '[illegible]' ([illegible] [illegible] [illegible] [illegible] [illegible]) అంతే [illegible] [illegible] [illegible] [illegible] సింహపరాక్రమాన్ని కూడా సూచిస్తుంది.

[illegible] [illegible]. '[illegible] [illegible] [illegible] [illegible]' [illegible] [illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible]. అందుచేత [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

[illegible]. '[illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] అంతే [illegible] [illegible] అది [illegible] [illegible]. [illegible] అస్త్రవిద్యల్లోను [illegible] [illegible]. అయితే [illegible]— [illegible] [illegible]— '[illegible] [illegible]' [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]— [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] '[illegible] [illegible]' [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

ఈ పద్యంలో [illegible] అర్జునుడు అభిమన్యుడు [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible]. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. [illegible] అభిమన్యుడు '[illegible]' [illegible] [illegible] [illegible] [illegible] '[illegible]' [illegible]. ఈ [illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]. ఇదే అభిమన్యుడి [illegible]. [illegible]; [illegible]! [illegible] [illegible] [illegible] అయితే [illegible]? [illegible] [illegible] [illegible] [illegible].

ఇది [illegible] [illegible] [illegible] [illegible].

గ్రంథ విమర్శనము

జయంతి

[సారస్వత మాసపత్రిక]

సంపాదకులు : శ్రీ విశ్వనాథ సత్యనారాయణ, శ్రీ తుమ్మలపల్లి వేంకటేశ్వర్లు ప్రభృతులు. సాలు చందా, ఎనిమిదిరూపాయలు. విడిప్రతి- వెల: 75 నయాపైసలు. చిరునామా. సంపాదకులు: 516 సుల్తాన్ బజార్, హైదరాబాదు.

శ్రీ విశ్వనాథ సంపాదకత్వంలో పూర్వం ఒక వ్యాసు వెలువడిన జయంతి పై జయంతిగానే అధునిక సారస్వతోపాసకుల కెంతో ఆనందాన్ని కలిగించింది. తిరిగి శ్రీ విశ్వనాథ ప్రభృతుల సంపాదకత్వంలో ఆ పత్రిక మాసికంగా వెలువడడం ముదావహం

ఈ జయంతిలోని కథలలో ఉచ్చిగాణు 'కొర్ర పాడుకుల మహోత్సవం' ఎన్నదగిన రచన. శ్రీమతి వి. శ్రీదేవిగారి కథ కూడా తప్పక చదవవలసినదే. 'కోర్ట్' రచన 'విశోదులు'కథలో అనువాదం అంకిత సకిగా సాగలేదు.

శ్రీ తులంపల్లి వీరేశ్వర శర్మగారు ఆముక్తమాల్యపై చేసిన విమర్శ విలువైనది. ఈ వ్యాసం ఇంకా విస్తృతంగా విపులంగా రచించి ఉంటే బాగుండేదని అనిపించింది. శ్రీ సత్యనారాయణ గారు 'అభిజ్ఞాన శాకుంతలము' అనే వ్యాసంలో శాకుంతలంలోని 'గ్రీవాభంగాభిరామం' అనే శ్లోకాన్ని గూర్చి విపులమైన వ్యాఖ్యానం ప్రతిపాదించారు. ఈ విధంగా రూపక సమగ్రమైన కోణంలో కావ్యమును చూడడం ప్రాచీన సాంప్రదాయానికి క్రొత్త కాదు. అయినా కొత్తగా చూడ వలసిన కావ్యం ఉన్నప్పుడు వ్యాఖ్యానాలతో పరిశీలించవచ్చును. కనుక విమర్శకులు విశ్వనాథవారి ప్రతిమర్శ సహృదయులు అందరు తప్పక పరిశీలించవలసినదే. ఇంకా ఈ సంచికలో 'కవిలు' రచించిన 'కావ్య సాహిత్యంలోని చిన్న

కథలు' అన్న వ్యాసములు ఒక కొత్త దృక్కోణంలో విపులంగా సాగిపోతున్నది. 'రామాయణంలోని వేదుల ఎరుక' అన్న రచనలో శ్రీ రఘునాథశర్మగారు వేదులపల్లి వారి యొక్క పై చేసిన విమర్శలో కొంత సహృదయతను చూపించారు.

ఇక ఈ సంచికలో ఉన్న రెండు మూడు ఖండ కావ్యాలలోను శ్రీ మధునాపంతుల సత్యనారాయణ శాస్త్రిగారి "మహాకావ్యాలు" మనోజ్ఞంగా సాగిపోతున్నది.

సంపాదకీయంలో సంపాదకులు స్థూలంగా నేటి కాలపు వాఙ్మయ పరిస్థితులు వింటూ తెలుగులో కొన్ని ముఖ్యంగా తమ అభిప్రాయాలు వెల్లడించారు.

ఈ కాలంలో కేవలం సారస్వతమాస పత్రిక నిర్వహించడం అనుకున్నంత తేలిక కాదు. అయినా ఈ పట్టుదలతో సంచిక సర్వాంగసుందరంగా రూపొందించడానికి చేసిన కృషికి అభినందనలు.

సంపాదకులు లక్ష్యసిద్ధిగా ఆదరణలోనికి రాగలది అధునాతన జయంతి క్రమక్రమంగా ప్రాచీన జయంతి ప్రాముఖ్యం అందుకోగలదని ఆశిస్తున్నాము.

'శాస్త్రి'

పంచకల్యాణి

కాశీనాయుని లక్ష్మీనరసింహారావు. ప్రచురణ ఆంధ్ర రచయితల సంఘం, హైదరాబాదు. వెల రూపాయిన్నర.

ఈ కవి అటు ప్రాచీనాంధ్ర కవితా వాహినిలో పీలుచి, ఇటు అధునాతనాంధ్ర కవిత్వము పోకడలు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

భారతాభ్యుదయము

[పద్యకావ్యము]

[illegible]

[illegible]

[illegible]

[illegible]



[illegible]

తెరమెరుగులు

[illegible]

[illegible]

Printed & Published For Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1. [illegible]

[illegible]

[illegible]

'శాస్త్రి'

తెరమెరుగులు

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

[illegible]

'శాస్త్రి'

[illegible]

1958 [illegible]

Printed & Published for Nageswara Rao Estates (Private) Ltd., by S. Radhakrishna, at The Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras—1. Editor S. Sambhu Prasad